## మంచిమాట

సంపాదించే వ్యక్తి ఎన్నడూ వృథా చేయడు, వృథా చేసే వ్యక్తి ఎప్పటికీ సంపాదించలేడు.

TS-11-0036701

# నేటి చర్చ

జాతీయ తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చన్యూస్ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 01 సంచిక : 23 శనివారం, జనవరి 24, 2026 , పేజీలు - 12 వెల : 2/-

# వ్యవసాయం ఓ విజ్ఞానం

## జై కిసాన్‌కు తోడు..జై విజ్ఞాన్..జై అనుసంధాన్

### గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపు

### సూర్యాపేటలో పలు కార్యక్రమాలకు హాజరు



**సూర్యాపేట,జనవరి 23 :** 'వ్యవసాయం ఒక విజ్ఞానమని' ఇప్పటివరకు ఉన్న జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం ప్రస్తుతం జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ ,జై అనుసంధాన్ గా మారిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. శుక్రవారం ఆయన సూర్యాపేట జిల్లా, మఠంపల్లి మండలం, మట్టపల్లి లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామిని సతీ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు,అధికారులు గవర్నర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేదాశీర్వచనం ఇచ్చి ప్రసాదం అందజేశారు.దేవాలయ ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ని సందర్శించి లబ్దిదారులు, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఆ తర్వాత వేదిక వద్ద హుజూర్‌నగర్ సమీపంలోని ముగ్దుమ్ నగర్ వద్ద 100 ఎకరాలలో 150 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న వ్యవసాయ కళాశాలకు శంకుస్థాపన చేశారు .అంతేగాక కోదాడ సమీపంలో 50 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న జవహర్ నవోదయ విద్యాలయానికి శంకుస్థాపన చేయడమే కాక, మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న యాత్రికా సదన్, నూతన కిచెన్ షెడ్ కు, మరో కోటి రూపాయల వ్యయంతో నిర్మించే డార్మెటరీ బిల్డింగులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో

మిగతా2లో...




## తిరువనంతపురం-చర్లపల్లి మధ్య అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభం

**తిరువనంతపురం:జనవరి 23:**

మూడు అమృత్‌భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లతో పాటు ఓ ప్యాసింజెర్ రైలును ఇవాళ ప్రధాని మోదీ ప్రారంభించారు. తిరువనంతపురంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ఆ రైళ్లను స్టార్ట్ చేశారు. ఈ నేపథ్యంలో తిరువనంతపురం నుంచి చర్లపల్లి వరకు వచ్చే అమృత్ భారత్ రైలును కూడా ప్రారంభించారు. దీనితో పాటు నాగర్‌కోయిల్-మంగుళూరు, తిరువనంతపురం-తాంబరం మధ్య కొత్త అమృత్‌భారత్ రైళ్లు నడవనున్నాయి. త్రిసూరు నుంచి గురువాయూర్ మధ్య నడిచే ప్యాసింజెర్ రైలును కూడా ప్రారంభించారు. ఈ రైళ్ల ద్వారా కేరళ, తమిళనాడు, కర్నాటక, తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు సర్వీసులు అందుబాటులో ఉండనున్నాయి.చర్లపల్లి నుంచి అమృత్‌భారత్ రైలు ప్రతి మంగళవారం ఉదయం 7.15 నిమిషాలకు బయలుదేరుతుంది. ఆ రైలు బుధవారం మధ్యాహ్నం 12.45 నిమిషాలకు తిరువనంతపురం చేరుకుంటుంది. ఇక తిరువనంతపురం నుంచి ప్రతి బుధవారం సాయంత్రం 5.30 నిమిషాలకు రైలు బయలుదేరుతుంది. గురువారం రాత్రి 11.30 నిమిషాలకు ఆ రైలు చర్లపల్లి చేరుకుంటుంది.

# మేడారం జాతరకు కేంద్రం భారీ సహాయం

- రూ.3 కోట్ల 70 లక్షల నిధుల విడుదల
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవతో మంజూరు



**న్యూఢిల్లీ,జనవరి 23 :** ఎట్టకేలకు మేడారం జాతరకు కేంద్రం భారీ సహాయాన్ని అందించింది. కేంద్ర ప్రభుత్వం రూ.3 కోట్ల 70 లక్షల నిధులను విడుదల చేసింది. గిరిజన కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన, ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ అయిన మేడారం జాతరకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చొరవతో ఈ నిధులను విడుదల చేసింది. కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా నిధులు మంజూరు చేశాయి. రెండేళ్లకు ఒకసారి నిర్వహించే మేడారం జాతరకు దేశ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు తరలివస్తుండటంతో.. భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ఈ నిధులను విడుదల చేసినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.కేంద్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో 'గిరిజన సర్క్యూట్' పథకం కింద ఇప్పటికే మేడారం పరిసర

మిగతా2లో...



### టీవీ సీరియల్‌లా సాగుతున్న

# సిట్ విచారణ

- ఫోన్ ట్యాపింగ్ దొంగలను పట్టుకోని ప్రభుత్వం
- కెసిఆర్ కుటుంబం ఎందరి జీవితాలనో నాశనం చేసింది
- కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపణలు

**కరీంనగర్,జనవరి 23 :** ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ సీరియల్‌లా కొనసాగుతోందని కేంద్రమంత్రి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. దొంగే దొంగ అన్నట్లు కేటీఆర్ వ్యవహారం ఉందన్నారు. కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సంజయ్ మాట్లాడారు. సిట్ విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలాడుతోందని విమర్శించారు. కేటీఆర్ సిరిసిల్ల

మిగతా2లో...

# తెలుగు మాట్లాడితేనే ఉద్యోగం నిబంధన రావాలి

## మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు




**గుంటూరు,జనవరి 23 :** తెలుగులో మాట్లాడితేనే ప్రభుత్వ ఉద్యోగం అనే ఉత్తర్వులు తీసుకురావాలని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. అప్పుడే అందరూ మాతృభాషను గౌరవిస్తారని చెప్పారు. ప్రభుత్వం విద్య, వైద్యం ఉచితంగా అందించాలన్నారు. శుక్రవారం మంగళగిరిలో పర్యటించిన ఆయన.. మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్‌తో కలిసి ఎన్నారై ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ల్యాబ్‌ను ప్రారంభించారు.

మిగతా2లో...

# కల్తీ నెయ్యి కేసులో సిట్ ఛార్జ్‌షీట్ దాఖలు

- మొత్తం 36మంది నిందితుల పేర్లు నమోదు
- నిందితుల్లో 12మంది టిటిడి ఉద్యోగులు




### చట్టప్రకారమే

# ట్యాపింగ్ విచారణ

- ఆధారాలు, రికార్డుల ఆధారంగా కెటిఆర్ విచారణ
- సిట్ చీఫ్ సజ్జనార్ వెల్లడి




# ఇంకెన్నాళ్లీ డైవర్షన్ పాలిటిక్స్

- సృజన్ బాగోతంతో సిట్ నోటీసులు
- రెండేళ్లయినా లీకుల వ్యావహారమేనా
- కోల్ స్కామ్‌తో కాంగ్రెస్ పతనం ఖాయం
- మీడియా సమావేశంలో హరీష్ రావు విమర్శలు




### సిట్ అడిగిన ప్రశ్నలకు

# సమాధానం ఇచ్చా...

- లీకులతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు
- లీకులను ఎవ్వరూ నమ్మకండన్న కెటిఆర్



**హైదరాబాద్,జనవరి 23 :** లీకులను ఎవ రూ నమ్మొద్దు..ఇది లీకు వీరుల ప్రభుత్వమని కెటిఆర్ ఎద్దేవా చేశారు.లీకులపై ఆధారపడి ప్రభుత్వం నడిపిస్తున్నారని సెటైర్లు గుప్పించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల

మిగతా2లో...

# వ్యవసాయం ఓ విజ్ఞానం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ వసంత పంచమి రోజున పవిత్ర కృష్ణానది తీరాన ఉన్న మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకోవడం సంతోషమని అన్నారు. అలాగే రైతులకు ఉపయోగపడే వ్యవసాయ కళాశాలకు, విద్యార్థులకు ఉపయోగపడే నవోదయ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. 'వ్యవసాయం ఒక విజ్ఞానమని', ఇంతకు పూర్వం దేశంలో జై జవాన్, జై కిసాన్, నినాదం ఉండేదని, ఆ తర్వాత జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం వచ్చిందని,ప్రస్తుతం ఇది జై జవాన్ ,జై కిసాన్, జై విజ్ఞాన్, జై అనుసంధాన్ గా మారిందని తెలిపారు. గంగ ,యమునా, సరస్వతి లాగే కృష్ణ, గోదావరి, కావేరి నదులు ఉండడం, మట్టపల్లిలో స్వయంభు లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఉండడం ఇక్కడి ప్రజల అదృష్టమని అన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున వ్యవసాయం సాగు చేయడం, ప్రత్యేకించి పామాయిల్ పెంపకం చేపట్టడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ రైతులకు రెండు కోట్ల 47 లక్షల రూపాయల విలువ చేసే వ్యవసాయ యంత్ర పరికరాల ప్రోసీడింగ్స్ ను అందజేశారు. అంతేకాక స్వయం సహాయక మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ కింద 504 కోట్లు, ఆదాయ వనరుల ను పెంపొందించేందుకు మరో 89 కోట్ల రూపాయల చెక్కులను అందజేశారు. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో ఏ రాష్ట్రంలో పండించని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా వరి ధాన్యాన్ని పండిస్తున్నామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా 85శాతం మందికి ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. కృష్ణ ,గోదావరి జిల్లాలో ఒక చుక్క నీటిని కూడా వదులుకోమని, కృష్ణ,గోదావరి జలాల హక్కులు కాపాడుకునేందుకు ఏ పోరాటైనకైనా సిద్ధంగా ఉన్నట్లు ఆయన వెల్లడించారు. హుజూర్నగర్, కోదాడ ప్రజల జీవితాల్లో వెలుగు నింపడమే తన లక్ష్యమన్నారు. రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా 150 కోట్ల రూపాయలతో వ్యవసాయ కళాశాల, 50 కోట్ల రూపాయలతో కోదాడ సమీపంలో జవహర్ నవోదయ విద్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషమని అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఐటీ ,ఏఐ కన్నా వ్యవసాయ రంగమే ముందుంటుందని, సాఫ్ట్ వెర్, ఐటి సెక్టార్ ల నుండి వచ్చి వ్యవసాయ రంగంలో పనిచేసే రోజులు వస్తాయని అన్నారు. తెలంగాణ దేశానికే వరి అందించే ఏకైక రాష్ట్రం గా మారిందని, వ్యవసాయ రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగా వ్యవసాయ కళాశాలలు లేని ఉమ్మడి జిల్లాలలో వ్యవసాయ కళాశాలల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగానే నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాలలో వ్యవసాయ కళాశాలలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రెండు కోట్ల 50 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి తెలంగాణ రైతులు దేశంలోనే ముందున్నారని, అలాగే ఇతర పంటల విషయంలో సైతం రాష్ట్ర రైతులు ముందు నిలుస్తున్నారని, ప్రత్యేకించి ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ ముందు ఉందని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం పామాయిల్ పంటలో దేశంలో ప్రథమ స్థానంలో నిలుస్తుందని, ప్రస్తుతం 10 లక్షల ఎకరాలలో పామాయిల్ తోటలు పండిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అత్యధికంగా సన్నబియ్యాన్ని సాగు చేయడంతో పాటు, పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్న ఘనత తమదేనన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి ,రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్లర్ అల్తాఫ్ జానయ్య, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడారు. మ్మెల్సీ శంకర్ నాయక్ వందన సమర్పణ చేయగా, పార్లమెంట్ సభ్యులు కుందూర్ రఘువీర్ రెడ్డి, శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూర్ జయవేర్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్, జిల్లా ఎస్పీ కే. నరసింహ, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# టీవీ సీరియల్‌లా సాగుతున్న సిట్ విచారణ

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రంగా అక్రమంగా ఫోన్లు ట్యాప్ చేయించారు. ఆయన చేసిన దారుణాలతో కొన్ని కుటుంబాలు మునిగాయి. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎలాంటి అరెస్టులు జరగవు. కేసీఆర్ కుటుంబసభ్యులను అరెస్ట్ చేసే ధైర్యం ఈ ప్రభుత్వానికి లేదని తేలిపోయింద న్నారు. దేశభద్రత కోసం జరిగే ట్యాపింగ్‌కు..తెలంగాణలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధమే లేదు. మావోయిస్టుల పేరుతో హీరోయిన్లు, వ్యాపారులు, రాజకీయ నేతలు, జడ్జీల ఫోన్లు ట్యాప్ చేశారు. సిట్‌లో మంచి అధికారులు ఉన్నారు.. కానీ ప్రభుత్వం వారికి స్వేచ్ఛను ఇవ్వడం లేదన్నారు. ఈ కేసులో ఒక్క రాజకీయ నేతనైనా అరెస్ట్ చేశారా అని ప్రశ్నించారు. మా ప్రభుత్వం అధికారంలో ఉండి ఉంటే కేసీఆర్ కుటుంబ సభ్యులపై చర్యలు చేపట్టేవాళ్లం. తప్పు చేసిన నేతలు, అధికారులను అరెస్ట్ చేయాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో చాలా మంది పారాశ్రామిక వేత్తలను బెదిరించి కోట్లు వసూలు చేశారని ఆరోపించారు. సినిమా హీరోయిన్ల ఫోన్లను ట్యాప్ చేసి లాభపడ్డారని ఆరోపించారు. స్వయంగా తన ఫోన్ ట్యాప్ అయిందని సీఎం,పలువురు మంత్రులే చెప్పారన్నారు.. జడ్జిల ఫోన్లు, ప్రతిపక్ష నేతల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేశారని బండి సంజయ్ చెప్పారు. కేసీఆర్ కుటుంబమే ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడిందన్నారు బండి సంజయ్. ఎలక్టోర్ బాండ్ల పేరుతో బీఆర్ఎస్ కోట్లు వసూలు చేసిందన్నారు. ఎంత మంది ఆస్తులను జప్తు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ పోలీస్ అధికారి ప్రభాకర్ రావును కాపాడేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఇంత హడావుడి చేస్తున్న సిట్ ఏం సాధించిందని బండి సంజయ్ ప్రశ్నించారు. ఇప్పటి వరకు ఒక్క రాజకీయ నేతను అరెస్ట్ చేయలేదన్నారు. కాంగ్రెస్ కొండను తవ్వి ఎలుకను పట్టుకోలేకపోతుందన్నారు. ఫోన్ ట్యాపింగ్ తో వేల కోట్ల రూపాయలు చేతులు మారాయని ఆరోపించారు. సిట్ విచారణ పేరుతో ప్రభుత్వం టైం పాస్ చేస్తుందన్నారు బండి సంజయ్ . స్వయంగా కేసీఆర్ కూతురే ఫోన్ ట్యాప్ అయిందని చెప్పిందన్నారు. కేసీఆర్ భయానికి యాచకులు కూడా వాట్సప్ కాల్స్ మాట్లాడుతున్నారని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలోనే ఫోన్ ట్యాపింగ్ పై కంప్లైంట్ చేశానని బండి సంజయ్. తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏర్పాటు చేసిన సిట్ లో ఆఫీసర్లు నిజాయితీ పరులని.. వారికి స్వేచ్ఛనివ్వాలన్నారు బండి సంజయ్. అవినీతి ఆరోపణలను డైవర్ట్ చేయడానికి హడావిడి చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేసే దమ్ము రేవంత్ సర్కార్ కు లేదన్నారు బండి సంజయ్. ఏఐసీసీ ఆఫీస్ కు ..ఫాంహౌస్ కు డీల్ కుదరడం లేదని అందుకే కేసును సాగదీస్తున్నారని చెప్పారు. అన్ని ఆధారాలుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. తప్పు చేసిన పోలీసులు, అధికారులపై చర్యలు తీసుకుంటేనే ప్రజలకు నమ్మకం కల్గుతుందన్నారు బండి సంజయ్.

# చట్టప్రకారమే ట్యాపింగ్ విచారణ

**హైదరాబాద్,జనవరి 23 (పిసిడబ్ల్యూ న్యూస్):**

మాజీ మంత్రి కేటీఆర్ ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు శుక్రవారం హాజరైన అనంతరం సిట్ చీఫ్ సజ్జనార్ స్పందించారు. ఆధారాలు, రికార్డులు ముందుంచి కేటీఆర్‌ను విచారణ జరిపామని స్పష్టం చేశారు. సాక్ష్యులను ప్రభావితం చేయొద్దని చెప్పామని తెలిపారు. అవసరమైతే మళ్లీ విచారణకు పిలుస్తామని చెప్పామని ప్రస్తావించారు. కేటీఆర్‌ను ఒంటరిగానే విచారించామని సజ్జనార్ పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేవలం భద్రతా కారణాల దృష్ట్యా మాత్రమే జరిగిందని వివరించారు. ఇందులో ఎలాంటి చట్టవ్యతిరేకత లేదని కొన్ని మీడియా వర్గాలు, వ్యక్తులు నిరాధారమైన, తప్పుదోవ పట్టించే సమాచారాన్ని ప్రచారం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వెల్లడించారు. దర్యాప్తు సంస్థకు ఇలాంటి తప్పుడు కథనాలతో సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ దర్యాప్తు పూర్తిగా చట్టప్రకారం, నిష్పక్షపాతంగా, వృత్తిపరమైన ప్రమాణాలతో జరుగుతోందనిపేర్కొన్నారు. రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, జర్నలిస్టులు, న్యాయమూర్తులు, ప్రముఖులతో సహా వేలాది మంది పౌరుల ఫోన్లను అనధికారికంగా, చట్టవిరుద్ధంగా ఇంటర్‌సెప్షన్ (ట్యాపింగ్), నిఘా పెట్టారనే ఆరోపణలపై తాము విచారణ చేస్తున్నామని సజ్జనార్ స్పష్టం చేశారు.


# ప్రయాణం కన్నా..ప్రాణం ముఖ్యం

**కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకోవాలి**

**జాగ్రత్తగా వాహనాలు నడపాలి**

**సైబరాబాద్ సిపి ఆధ్వర్యంలో హెల్మెట్లు పంపిణీ**

**హైదరాబాద్,జనవరి 23** :మానవ ప్రాణం అమూల్యమైనదని, ప్రతీఒక్కరూ తమ ప్రాణాలతో పాటు తమపై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా వాహనాలు నడపాలని సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ అన్నారు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా బసంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈరోజు కూకట్ పల్లి రంగధాముని/ ఐడీఎల్ చెరువు వద్ద సైబరాబాద్ సీపీ సిబ్బందితో కలిసి హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులను సీపీ అభినందించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. 'స్టార్ట్ ఎర్లీ ? గో స్లోలీ రీచ్ సేఫ్లీ' అనే నినాదాన్ని అందరూ ఆచరించాలన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు అనేక కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నాయని ఈ ప్రమాదాలు తగ్గించడమే 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత రోడ్డు ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో.. ఈ తరహా అవగాహన కార్యక్రమాలు అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రతీఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలన్నారు.



సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో జనవరి 13 నుంచి 23 వరకూ 'అరైవ్ అలైవ్' కార్యక్రమాలు నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమాలను వివిధ విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, గేటెడ్ కమ్యూనిటీలు, ఇతర ప్రాంతాల్లో ప్రజలందరినీ భాగస్వాములుగా చేసుకుంటూ నిర్వహించారు. సాధారణ ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు ఈ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కొండపూర్ ఆర్టీఓ ఆఫీసులో నిర్వహించిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డాక్టర్ గజరావు భూపాల్, మాట్లాడుతూ.. మానవ తప్పిదాల వల్లే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ముఖ్యంగా అతివేగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, రాంగ్ రూట్ డ్రైవింగ్, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం వల్ల అనేక కుటుంబాలు నష్టపోతున్నాయన్నారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడం, వేగ పరిమితులు పాటించడం వంటి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని సూచించారు. బాలానగర్‌లో హెచ్ఏఎల్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన 'అరైవ్ అలైవ్'లో భాగంగా కూకట్ పల్లి డీసీపీ రితీరాజ్, ఐపీఎస్., మాట్లాడుతూ.. మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్య చర్యలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతీ ఒక్కరూ క్షేమంగా ఇంటికి చేరాలన్నదే' మా లక్ష్యమన్నారు. మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ముఖ్య ఉద్దేశమన్నారు. ఓవర్ స్పీడింగ్ ప్రమాదకరమన్నారు. 20 కిలోమీటర్ల స్పీడ్ లిమిట్ ఉన్న దగ్గర 40 కిలోమీటర్ల స్పీడ్, 40 ఉన్న చోట 60 కిలోమీటర్ల వేగం, 100 కిలోమీటర్ల స్పీడ్ వెళ్లడం ప్రమాదాలకు కారణమన్నారు. కూకట్పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన 'అరైవ్-అలైవ్' కార్యక్రమంలో భాగంగా విలేకరుల సమావేశంలో ట్రాఫిక్ డీసీపీ ఎ రంజన్ రతన్ కుమార్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు మన కోసమే ఉన్నాయని, రోడ్డుపైకి వచ్చాక కుటుంబాన్ని గుర్తు చేసుకుని ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ నెమ్మదిగా వెళ్లాలన్నారు. అరైవ్-అలైవ్ కార్యక్రమంలో భాగంగా కాలేజీలు, ఆటో ట్యాక్సీ డ్రైవర్లకు, ప్రజలకు కూడళ్ల వద్ద ట్రాఫిక్ పై అవగాహన కల్పిస్తున్నామన్నారు.

# మేడారం జాతరకు కేంద్రం భారీ సహాయం

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధి పనులు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ పథకం కింద గతంలో సుమారు రూ.80 కోట్ల వ్యయంతో ములుగు, లక్నవరం, మేడారం, తాడ్వాయి, దామరవాయి, మల్లూరు, బొగత జలపాతం వంటి ప్రాంతాల్లో పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులు కల్పించారు. రోడ్లు, వసతి సౌకర్యాలు, పర్యాటక సమాచార కేంద్రాలు, ఇతర సదుపాయాలు కల్పించడంతో ఈ ప్రాంతాలకు పర్యాటక ఆకర్షణ మరింత పెరిగింది. సమ్మక్క – సారలమ్మల జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతర గిరిజన సంప్రదాయాలు, విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తోంది. ప్రతి జాతరతో భక్తుల సంఖ్య పెరుగుతుండటంతో కేంద్ర ప్రభుత్వం నిరంతరంగా సహకారం అందించడం గిరిజన సంస్కృతి పరిరక్షణకు తోడ్పడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. యునెస్కో ప్రపంచ వారసత్వ హోదా పొందిన రామప్ప దేవాలయం అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రూ.140 కోట్లను వెచ్చిస్తోంది. రామప్ప ఆలయం, మేడారం జాతర, పరిసర అటవీ ప్రాంతాలు అన్నింటినీ కలిపి తెలంగాణ గిరిజన, ఆధ్యాత్మిక పర్యాటకానికి ప్రత్యేక గుర్తింపునిచ్చేలా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. అమ్మవార్లకు బంగారం(బెల్లం) సమర్పించి మొక్కులు తీర్చుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి, పొరుగు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు మేడారం జాతరకు తరలివస్తుంటారు. ఈ నేపథ్యంలో భక్తుల రవాణా సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే శాఖ జాతర జరిగే నాలుగు రోజుల పాటు 30 ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ఈ రైళ్ల ద్వారా తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుంచి భక్తులు సులభంగా మేడారం చేరుకునేలా ఏర్పాటు చేశారు.

# తెలుగు మాట్లాడితేనే ఉద్యోగం నిబంధన రావాలి

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం నూతన భవన నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. తెలుగు భాష కోసం కృషి చేసిన వారిని కొనియాడారు. రామోజీరావు ఈనాడు పత్రిక ద్వారా తెలుగు భాష కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. అందుకోసం ఆయన రెండు నిఘంటువులను రూపొందించినట్లు చెప్పారు. రానున్న రోజుల్లో సాంకేతిక విద్యను మాతృభాషలో అందిస్తారని చెప్పారు. అంతేకాదు వైద్యులు రోగులతో ఆప్యాయంగా మాట్లాడాలన్నారు. వారికి సమయం కేటాయించి అవసరమైతేనే స్కానింగ్, ఇతర పరీక్షలు చేయాలని సూచించారు. తన తల్లి కోరిక మేరకు తాను న్యాయవాది అయినట్లు ఈ సందర్భంగా చెప్పారు. పీపీపీ విధానంలో ఎలాంటి తప్పులు లేవని,. ఇది చాలా మంచి పద్ధతి అని మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ తెలిపారు. ఇందులో ఎలాంటి లోపాలు లేవన్నారు. ప్రైవేటు వైద్య కళాశాలలు వస్తేనే ఎక్కువ మంది వైద్యులు అందుబాటులోకి వస్తారని చెప్పారు.

# సిట్ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చా...

(మొదటి పేజీ తరువాయి)

తారక రామారావును సిట్ అధికారులు శుక్రవారం విచారణ జరిపారు. ఈ కేసులో కేటీఆర్‌ను అధికారులు పలు ప్రశ్నలు అడిగారు. కేటీఆర్‌ను సుమారుగా 7 గంటలకు పైగా ప్రశ్నించారు. అనంతరం తెలంగాణ భవన్‌కు చేరుకున్న తర్వాత మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. సిట్ అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చానని తెలిపారు. ప్రజల దృష్టి మరల్చేందుకే ఈ డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. విచారణ పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి డైవర్షన్ పాలి టిక్స్ చేస్తున్నారని ఆగ్రహించారు. ఫోన్ ట్యాపింగ్ పేరుతో కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు. లీకులతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని ఫైర్ అయ్యారు. లీకులతో తమకు సంబంధం లేదని అధికారులు చెబుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ప్రస్తావించారు. కొంతమంది హీరోయిన్ల ఫోన్లు ట్యాప్ చేసి.. బెదిరించామని బయట ప్రచారం జరుగుతోందని చెప్పుకొచ్చారు. ఇది వాస్తవమా? కాదా? అని సిట్‌ను తాను అడిగానని తెలిపారు. ఆ వార్తలు అవాస్తవమని అధికారులు చెప్పారని స్పష్టం చేశారు. అవాస్తవాలు ప్రచారం చేసే వారిపై చర్యలేవీ అని తాను ప్రశ్నించానని అన్నారు. ఇప్పుడు తమ ఫోన్లు ట్యాప్ కావటం లేదా అని అధికారులను నిలదీశానని తెలిపారు. తన ప్రశ్నలకు సిట్ అధికారులు నీళ్లు నమిలారని విమర్శించారు. అడిగిన ప్రశ్నలే మళ్లీ మళ్లీ అడిగి వేధించారని ధ్వజమెత్తారు. విచారణ పేరుతో వేధించడం తప్ప.. వీళ్లు చేసేదేమీ లేదని ఎద్దేవా చేశారు. సింగరేణి టెండర్లలో దొంగలు దొరికారని ఆరోపణలు చేశారు.పారిశ్రామికవేత్తకు గన్ పెడితే సిట్ ఎందుకు వేయరు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. సీఎం రేవంత్‌రెడ్డి తన మంత్రుల, సన్నిహితుల దోపిడీపై సిట్ వేయరా,,? అని నిలదీశారు. న్యాయం, ధర్మం అందరికీ ఒకేలా ఉండాలని చెప్పుకొచ్చారు. సెలక్టివ్‌గా లీకులు ఇచ్చి తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. తనను ఎవరితోనూ కలిపి అధికారులు విచారించలేదని చెప్పుకొచ్చారు. తాను తప్ప మరే రావు లేరని తెలిపారు. తనను విచారణకు మళ్లీ పిలుస్తామని అధికారులు అన్నారని... బాధ్యత గల ప్రతిపక్షంగా ఏ విచారణకైనా సహకరిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు.

# ఇంకెన్నాళ్లీ డైవర్షన్ పాలిటిక్స్

**హైదరాబాద్,జనవరి 23 :** సీఎం రేవంత్‌వి డైవర్షన్ పాలిటిక్స్ అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సెటైర్లు గుప్పించారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు శుక్రవారం మీడియాతో మాట్లాడారు. నాడు కోల్ స్కాం యూపీఏ ప్రభుత్వ పతనానికి కారణమైందని ప్రస్తావించారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి కోల్ స్కాం నాందిగా మారిందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి బామ్మర్ది బాగోతం బయటపెట్టినందుకే నోటీసులు పంపించారని చెప్పుకొచ్చారు. కోల్ స్కాంపై సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఉడత బెదిరింపులకు భయపడేది లేదని హరీశ్‌రావు హెచ్చరించారు.

# కల్తీ నెయ్యి కేసులో సిట్ ఛార్జ్‌షీట్ దాఖలు

**అమరావతి,జనవరి 23 :**తిరుమల శ్రీవారి ప్రసాదమైన లడ్డూ తయారీలో ఉపయోగించిన కల్తీ నెయ్యి కేసులో సీబీఐ ఆధ్వర్యంలోని స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్తుది ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేసింది. ఈ కేసులో 2019 నుంచి 2024 వరకు జరిగిన అవినీతి, కల్తీపై దర్యాప్తు చేపట్టిన సిట్.. మొత్తం 36 మందిని నిందితులుగా చేర్చింది. వీరిలో 12 మంది తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) ఉద్యోగులూ ఉన్నారు. టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ.సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్న కూడా ఉన్నారు. ఇంకా 11 మంది టీటీడీ ఉద్యోగులను నిందితులుగా చేర్చడానికి టీటీడీ ఉన్నతాధికారులు అనుమతి ఇచ్చారు. ఎవరెవరికి ఎంత కమిషన్లు వెళ్లాయనే సమాచారంతో పాటు లావాదేవీల వివరాలనూ సిట్ సేకరించినట్టు తెలుస్తోంది. నిబంధనలు మార్చడం వెనుక ఎవరున్నారనే అంశాలపైనా ఛార్జ్‌షీట్‌లో సిట్ పేర్కొన్నట్టు సమాచారం.దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం.. 2019 నుంచి 2024 వరకు లడ్డూ తయారీకి రూ.235 కోట్ల విలువైన 60 లక్షల కిలోల కల్తీ నెయ్యిని ఉపయోగించారని సిట్.. నిగ్గు తేల్చినట్టు ప్రచారం జరుగుతోంది. నెయ్యి సరఫరా కాంట్రాక్ట్ తమిళనాడులోని ఏఆర్ డెయిరీకి ఇచ్చినప్పటికీ, సబ్ కాంట్రాక్ట్ తీసుకున్న ఉత్తరాఖండ్‌కు చెందిన భోలేబాబా డెయిరీ కీలక పాత్ర పోషించిందని సిట్ తన దర్యాప్తులో వెల్లడించింది. భోలేబాబా డెయిరీ యజమానులు కీలక సూత్రధారులుగా వ్యవహరించినట్టు సిట్ నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం.భోలేబాబా డెయిరీలో అసలు పాలు, నెయ్యి ఉత్పత్తి లేకపోయినా.. టీటీడీ అధికారులు నెయ్యి నాణ్యత బాగుందని నివేదికలు ఇచ్చారని.. తిరుమలకు వచ్చిన ట్యాంకర్లలో నెయ్యి నాణ్యతను సరిగా పరీక్షించలేదని సిట్ తేల్చింది.

# ఏఐఎఫ్బి ఆధ్వర్యంలో ఘనంగా నేతాజీ జయంతి

- నేతాజీ ఆశయాలను కొనసాగిస్తాం
- నేతాజీ స్ఫూర్తితో మున్సిపల్ ఎన్నికల్లో సింహం గుర్తును ఎగురవేస్తాం
- అవకాశవాద పార్టీలను ఓడించండి






చర్చ, కరీంనగర్ ప్రతినిధి:- ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ నేతృత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలతో మంచిర్యాల చౌరస్తా నుండి సుభాష్ చంద్రబోస్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మహనీయుని ఆశయ సాధన కోసం కృషి చేస్తామని బండారి శేఖర్ తెలిపారు. నేతాజీ స్ఫూర్తితో ఉమ్మడి జిల్లాలో మున్సిపల్ ఎన్నికల్లో అన్నీ చోట్ల పోటీ చేస్తామని తెలిపారు. నేతాజీ ఆశయాలను, సింహం గుర్తును పట్టణాల్లో ప్రతి ఇంటికి చేరుస్తామని అన్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో రెండు నగరపాలక సంస్థలు, 10 మున్సిపాలిటీలల్లో సింహం గుర్తుతో గెలిసి జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. నేతాజీ జయంతి ర్యాలీ కార్యక్రమంలో అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ నగర అధ్యక్షులు సత్యారావు, జిల్లా కమిటీ సభ్యులు కురువెల్లి శంకర్, బొంకురి సురేందర్, ప్రశాంత్ కుమార్, బద్రినేత స్టూడెంట్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్, యూత్ లీగ్ నాయకులు సాయి, మరో 50 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీ లో బి ఆర్ ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

- రేవంత్ రెడ్డి శునకానందం... స్థాయి మరిచి తిట్ల దండకం
- వైరా మున్సిపాలిటీలో టీఆరస్ జండా ఎగరాలి
- ముఖ్య కార్యకర్తల సమావేశంలో జోష్ నింపిన పువ్వాడ
- మున్సిపాలిటీలో ఇంటింటికి బాకీ కార్డు కార్యక్రమం





చర్చ :వైరా :తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శునకానందుమని స్థాయి మరిచి తిట్ల దండకం ఉంటుందని తెలంగాణ రాష్ట్ర మాజీ రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు వైరా మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక మిట్టపల్లి గార్డెన్స్ లో మండల పట్టణ అధ్యక్షులు బాణాలవెంకటేశ్వరరావు మద్దెల రవి మున్సిపాలిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలన 25 నెలలో గడిచినప్పటికీ 6 గ్యారెంటీలను అమలుపరచలేదని సంవత్సరం నుండి బి ఆర్ ఎస్ నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలను చేస్తుందని సిట్ పేరుతో హరీష్ కేటీఆర్ ను ప్రశ్నిస్తూ తప్పు దారి పట్టించడం కోసం చేస్తున్న రాజకీయాలని 420 హామీలు ఇచ్చి గత ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నారని అవినీతి కక్ష సాధింపు చర్యలు తప్ప అభివృద్ధి పదం మాటే లేదని అన్నారు మహిళలకు మహాలక్ష్మి పథకం 2500 ఇస్తామని చెప్పి నేటి వరకు ఇవ్వని దద్దమ్మ ప్రభుత్వమని ఈ 25 నెల కాలంలో ఒక్కో ఆడపడుచుకు 50,000 బాకీ పడ్డారని ఒక కుటుంబానికైనా కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా బంగారం పంచారాన్ని ప్రశ్నించారు ప్రజా పాలన పేరుతో రైతు భరోసా రైతు బీమా వంటి పథకాలు నిర్వీర్యం చేశారని అన్నారు ఈ జిల్లాకు చెందిన వ్యవసాయ శాఖ శాఖ మంత్రి సాటిలైట్ ద్వారా సర్వే చేసి రైతు భరోసా చేస్తామని దౌర్భాగ్య పరిస్థితి కాంగ్రెస్ పాలన అన్నారు ఈ నెల 27 నుండి వైరా మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వం ఇస్తామన్న హామీలు నెరవేర్చకుండా గత ప్రభుత్వ హామీల అమలు చేస్తూ బాకీ పడ్డ బాకీ కార్డు ద్వారా ఇంటింటికి పంపిణీ చేయాలని కోరారు వైరా మున్సిపాలిటీపై బి ఆర్ ఎస్ పార్టీ జెండా ఎగరాలని ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల పనిచేయాలని గెలుపు గుర్రాలకు అవకాశాలు ఇవ్వాలని అన్నారు వైరా నియోజకవర్గంలో గత బిఆర?స్ ప్రభుత్వం హయాంలోనే సెంటర్ లైటింగ్ ట్యాంక్ బండ్ ఇండోర్ స్టేడియం 20 కోట్ల మున్సిపాలిటీ నిధులతో మున్సిపాలిటీ పరిధిలో అన్ని రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటు చేశామని తెలిపారు ఈ కార్యక్రమంలో వైరా మాజీ శాసనసభ్యులు డాక్టర్ బానోత్ చంద్రావతి ఆర్ జె సి కృష్ణ పగడాల నాగరాజు బచ్చు విజయ కుమార్ లకావత్ గిరిబాబు బానోత్ మంజుల మదన్లాల్ ఎల్లంకి సత్యనారాయణ కట్ట కృష్ణ అర్జున్ రావు వనమా విశ్వేశ్వరరావు లాల్ అహ్మద్ పోట్ల శ్రీను దొంతబోయిన వెంకటేశ్వరరావు మాదిరేని సునీత దారెల్లి పవిత్ర కుమారి మానవ సక్కుబాయి మిట్టపల్లి కిరణ్ బట్ట భద్రయ్య కొత్త వెంకటేశ్వరరావు దామా వీరయ్య దనేకుల వేణు తదితరులు పాల్గొన్నారు

# నేతాజీ పోరాట పటిమ నేటి యువతకు స్ఫూర్తిదాయకం..

- కోట్లాదిమంది భారతీయుల్లో పోరాటస్ఫూర్తిని రగిలించిన మహనీయుడు.
- స్వాతంత్ర్య ఉద్యమానికి సైనిక శక్తిని, ధైర్యాన్ని అందించిన గొప్ప నాయకుడు నేతాజీ..
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు..
- సుభాష్ చంద్రబోస్ కు ఘన నివాళి..



చర్చ, కరీంనగర్ ప్రతినిధి:- దేశ స్వేచ్ఛ కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన నేతాజీ పోరాట పటిమ, ఆదర్శాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు అన్నారు. భారత స్వాతంత్ర్య సంగ్రామానికి ప్రాణం పోసిన మహా నాయకుడు, అగ్ని పర్వతం లాంటి దేశభక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం కరీంనగర్లోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఆ మహనీయుడి విగ్రహానికి రాజేందర్ రావు పూలమాలవేసి నివాళులర్పించారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత స్వాతంత్ర్య ఉద్యమానికి సైనిక శక్తిని, ధైర్యాన్ని అందించిన గొప్ప నేత అని వెలిచాల రాజేందర్ రావు కొనియాడారు. "నాకు రక్తం ఇవ్వండి మీకు స్వాతంత్ర్యం ఇస్తాను" అన్న నినాదంతో కోట్లాది భారతీయుల్లో పోరాట స్ఫూర్తిని రగిలించిన మహానుభావుడని గుర్తు చేశారు. బ్రిటిష్ సామ్రాజ్యానికి ఎదురునిలిచి ఆజాద్ హింద్ ఫౌజ్?ను స్థాపించి, భారతదేశ స్వాతంత్ర్యం కోసం విదేశాల్లోనూ పోరాటాన్ని కొనసాగించిన విప్లవ నాయకుడు నేతాజీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# యువ ప్రతిభను ప్రోత్సహించడంలో టీజీఐసీ కీలకపాత్ర

- ఆవిష్కరణలు పోటీకి తట్టుకునేలా ఉండాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





చర్చ, కరీంనగర్ ప్రతినిధి:- యువత ప్రతిభను ప్రోత్సహించడంలో తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ (టిజిఐసి) కీలక పాత్ర పోషిస్తున్నదని, వారి ఆవిష్కరణలు పోటీ మార్కెట్ కు తట్టుకునేలా ఉండాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లాలో ఉన్న ఔత్సాహిక ఆవిష్కర్తలు, వ్యవస్థాపకులను ప్రోత్సహించడంలో భాగంగా తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ కరీంనగర్లోని ఐటీ టవర్లో "ఇన్నోవేషన్ పంచాయత్ " కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సదస్సుకు కరీంనగర్, సిద్దిపేట, మంచిర్యాల, భూపాలపల్లి, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల నుండి 60కి పైగా ఔత్సాహిక వ్యవస్థాపకులు, విద్యార్థులు హాజరయ్యారు. నిధుల సేకరణ, వ్యాపార విస్తరణ, మార్కెటింగ్ మెళకువలకు సంబంధించి తమకున్న సందేహాలను నిపుణులతో చర్చించి నివృత్తి చేసుకున్నారు. సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆవిష్కరణ సవాలతో కూడినదని, వాటిని అమలు చేసే సమయంలో ఎన్నో అడ్డంకులు, లోపాలను ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. వాస్తవ ప్రపంచానికి తగినట్లుగా ఉత్పత్తిని తీర్చిదిద్దడం చాలా అవసరమని తెలిపారు. ఆవిష్కరణలో వచ్చే కష్టాలు విజయానికి మార్గాలుగా భావించి వాటిని ఎదుర్కొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రదర్శించిన ఆలోచనలు సమాజంలో ప్రభావవంతమైన పరిష్కారాలుగా మారాలని ఆకాంక్షించారు. యువత, విద్యార్థులు తమ ఆవిష్కరణలకు ప్రభుత్వ ప్రోత్సాహకాలపై మాత్రమే ఆధారపడకుండా మార్కెట్లో స్వతంత్రంగా నిలబడే స్థిరత్వాన్ని కలిగి ఉండాలని అన్నారు. కాలానికను గుణంగా తమ సాంకేతికను మార్చుకునేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. తెలంగాణలో యువతలో సృజనాత్మకతకు కొదువలేదని, సరైన మార్కెట్ తోడైతే అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీజీఐసీ సీఈవో మేరాజ్ ఫహీమ్, కమ్యూనికేషన్ మేనేజర్ బుద్ధవరపు వాణి పాల్గొన్నారు.

# జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఓటర్ల తో ప్రతిజ్ఞ





చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం నందు కార్యదర్శి కే. కరుణ కుమారి ఆదేశానుసారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఓటర్ల ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రంథ పాలకురాలు ఒక నిమిషం జి మణి మృతుల మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎటువంటి ప్రభావాలకు లోను కాకుండా కుల మత వర్గ భాష భేదాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో రాజ్యాంగం మనకు కల్పించిన హక్కుగా భావించి అందరూ వినియోగించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులతో పాటు గ్రంథాలయ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఐపీఎస్ పాఠశాలలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం





చర్చ,సుల్తానాబాద్: పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో శుక్రవారం వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని సరస్వతి దేవి పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించి సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. విద్యాభ్యాసానికి తొలి మెట్టు అయిన అక్షరాభ్యాసాన్ని శుభప్రదమైన శుక్రవారం నిర్వహించడం ఎంతో విశేషమని పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు అక్షరాభ్యాసం పునాదిగా నిలుస్తుందని అన్నారు. చిన్న వయస్సులోనే పిల్లల్లో చదువుపై ఆసక్తి, క్రమశిక్షణ, సంస్కారాలు అలవడేలా ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల విద్యాపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. వసంత పంచమి రోజున సరస్వతి దేవిని ప్రార్థించి అక్షరాభ్యాసం చేయడం భారతీయ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. విద్యార్థులు విజ్ఞానంతో పాటు నైతిక విలువలు కూడా అలవర్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని తొలిసారి అక్షరాలు రాసి విద్యాభ్యాసానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమాన్ని దర్శించేందుకు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా వసంత పంచమి





చర్చ, సత్తుపల్లి:ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలోని జివిఆర్ పార్క్ ఎదురుగా గల శ్రీ గాయత్రి శ్రీ లలితా సహిత శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో సుమారు 150 మంది చిన్నారులకు అక్షరాభ్యాసా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సరస్వతి దేవి పుట్టిన మాఘ మాసం మొదటి రోజు వసంత పంచమి నాడు తమ చిన్నారులకు అక్షరాభ్యాసాన్ని నిర్వహించేందుకు ప్రజలు ఎదురుచూస్తుంటారు.. ఈ రోజు సరస్వతి దేవి పూజ జరిపి పలకపై గాని బియ్యంలో గాని ఓం సరస్వతి దేవీ నమః అని గానీ ఓంకారాన్ని గాని రాస్తూ పదేపదే ఉచ్చరిస్తూ దిద్దితే విద్యలో రాణించి జీవితంలో స్థిరపడతారనే నమ్మకంతో తల్లిదండ్రులు బాసర తర్వాత బాసరగా విరజిల్లుతున్న సరస్వతి దేవాలయంలో అక్షరాభ్యాసాలను పండితుల నడుమ తమ చిన్నారులకు జరిపించారు... ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది చిన్నారులకు సామూహికంగా అక్షరా భ్యాసం చేయించారు పండితులు.. ప్రతి ఒక్కరికి అక్షరాభ్యాస కిట్టును ఆలయ కమిటీ వారు అందజేసి ఏ అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పించారు.. అసలే పరీక్షలు వస్తుండటంతో స్కూల్, కాలేజ్ విద్యార్థులు కూడా జ్ఞాన సరస్వతి దేవిని దర్శించుకుని మంచిగా మార్కులు సాధించాలని కోరుకున్నారు.

# బెల్లంపల్లి సిపిఐ పార్టీలోకి 30 మంది చేరిక



చర్చ బెల్లంపల్లి :మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కార్యాలయంలో శుక్రవారం సిపిఐ జిల్లా సమితి సభ్యులు కామ్రేడ్ డి.ఆర్. శ్రీధర్ ఆధ్వర్యంలో, బడికెల అవినాష్ నాయకత్వంలో 30 మంది సిపిఐ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై సిపిఐ పార్టీ సభ్యత్వం స్వీకరించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు చిప్ప నరసయ్య నూతన సభ్యులకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ పేద ప్రజల పార్టీగా ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేసి ఎన్నో ప్రజాహక్కులు, కార్మిక చట్టాలను సాధించిందని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ఈ పార్టీని ప్రజలందరూ ఆదరించి అక్కున చేర్చుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు గుండా చంద్రమాణిక్యం, రత్నం రాజం, బొంతల లక్ష్మీనారాయణ, నాయకులు కామ్రేడ్ దుర్గయ్యతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**చర్చ, సత్తుపల్లి:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి వర్యులు యువ నాయకులు నారా లోకేష్ 43వ పుట్టిన రోజు సందర్భంగా ఈరోజు సత్తుపల్లి టౌన్ తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ వినుకొండ.రమేష్ ఆధ్వర్యంలోసత్తుపల్లి తెలుగుదేశం పార్టీ ఆఫీసులో కేక్ కటింగ్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కేక్ కట్ చేసి పిల్లలకు మిఠాయిలు పంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో పోట్రూ.రామారావు,పలగని.రమ్య,మల్లూరు మోహన్, రాచర్ల.చంద్రశేఖర్,మందపాటి. అనిల్ కుమార్ రెడ్డి,తిమ్మిడి.రాంబాబు,ఉండవల్లి.శ్రీకాంత్,వీణ పాషా తదితరులు పాల్గొన్నారు...

## బీజేపీ పార్టీ మున్సిపల్ ఎన్నికల అభ్యర్థుల దరఖాస్తుల స్వీకరణ



**చర్చ బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణ బీజేపీ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పట్టణ అధ్యక్షురాలు దార కళ్యాణి ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథిగా మంచిర్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు నగునూరి వెంకటేష్ గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేసేలా క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. అభ్యర్థుల ఎంపికలో పార్టీ నిబంధనలు, ప్రజల్లో ఆదరణ ఉన్న నాయకత్వానికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ఆశావాహుల నుంచి దరఖాస్తులతో పాటు బయోడేటాలను కూడా స్వీకరించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కోడి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగందుల కృష్ణమూర్తి, మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ బుర్రెడ్ల కేశవ రెడ్డి, కో-కన్వీనర్లు పులగం తిరుపతి, రాచర్ల సంతోష్ పాల్గొన్నారు.అలాగే జిల్లా కౌన్సిల్ సభ్యులు శనిగారాపు శ్రావణ్, పట్టణ ఉపాధ్యక్షులు గాండ్ల మహేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి కునురాజుల అరవింద్, ఏరోజు శ్రీనివాస్, కాళ్ళపల్లి నవీన్, ఎరుకల నర్సింగ్, గోమాస కమల, ధార రాజేష్, రామోజీ శ్రీనివాస్, ఓం సాయి మహేష్, ఉప్పు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చదువు మనిషిని మంచి మార్గంలో నడిపించాలి

- విశ్వశాంతిలో వసంత పంచమి
- చిన్నారులకు అక్షరాభ్యాసం
- ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు





**చర్చ, సత్తుపల్లి:** సకల విద్యా స్వరూపిణి, జ్ఞాన ప్రదాయిని సరస్వతీ దేవి అనుగ్రహంతో జ్ఞానం, విద్య, కళలు విద్యార్థుల జీవితాల్లో వికసించాలని విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అన్నారు.శుక్రవారం విశ్వ శాంతి విద్యాలయంలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహి ంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జ్ఞానం వినయాన్ని పెంచడంతో పాటు అహంకారం తగ్గిస్తుంది.వినయం మంచి ఆచరణకు దారి చూపుతుందని అన్నారు.సరస్వతీదేవి గొప్పతనాన్ని , కీర్తిని పండితులు ప్రవీణ్ విద్యార్థులకు వివరించారు. విద్యార్థులచే సరస్వతి పూజలు నిర్వహించార.ఈ రోజున అక్షరాభ్యాసం చేస్తే పిల్లలకు మంచి జరుగుతుందని భావించి పలువురు తల్లిదండ్రులు తమ పిల్లలతో ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. సరస్వతి దేవి గొప్పతనాన్ని కీర్తిస్తూ విశ్వశాంతి చిన్నారులు ఆరాధ్య ,వేద్య, అద్వైక, ప్రవళిక , దర్శినిలు కూచిపూడి నృత్యం చేశారు.

## నిజాయితీని చాటుకున్న ఉపాధ్యాయుడు అభినందనలు తెలిపినఅధికారులు



**చర్చ, సత్తుపల్లి:** సత్తుపల్లి లో శుక్రవారం ఉదయం 11 గంటలకు సత్తుపల్లి నుండి బయలుదేరి ఖమ్మం వెళ్ళిన లగ్జరీ టీఎస్ ఆర్టీసీ బస్సులో సత్తుపల్లి బాలుర పాఠశాల ఉపాధ్యాయుడు ఎన్ సి సి కోఆర్డినేటర్ అయినా షాకీర్ హుస్సేన్ కు బస్సు సీటులో దొరికిన పర్సులో పదివేల రూపాయలు నగదు ఏటీఎం కార్డులు మొదలైనటువంటివి ఉన్నాయి. షాకీర్ హుస్సేన్ వాటిని ఆ బస్సు కండక్టర్ కు అప్పగించడం జరిగింది. పర్స్ కు సంబంధించిన వ్యక్తి సత్తుపల్లి డిపో బస్సు డిపో మేనేజరు నీ కలిసి తగిన ఆధారాలు చూపించి పర్సు, నగదు కార్డులు తీసుకువెళ్లవలసిందిగా షాకీర్ హుస్సేన్, కండక్టర్లు తెలిపారు. ఈ సందర్భంగా నిజాయితీగా నగదును ఆర్టీసీ వారికి అప్పగించిన ఉపాధ్యాయుడు షాకీర్ హుస్సేన్ కు ప్రజలు అధికారులు అభినందనలు తెలుపుతున్నారు.

# వెలిచాల సమక్షంలో కాంగ్రెస్ లోకి భారీ చేరికలు...

- కరీంనగర్ ప్రజలంతా మా కుటుంబ సభ్యులే..
- కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి..
- కడుపులో పెట్టుకుంటాం..
- బిఆరస్, బిజెపిలకు ఓట్లు వేస్తే వృధాయే.
- ప్రజల వెన్నంటే ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వమే..
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు
- 35వ డివిజన్లో బిజెపి నుంచి కాంగ్రెస్లో చేరిన దుగ్గ మహేందర్ నిహారిక
- 50వ డివిజన్ బీఆరస్ అధ్యక్షుడు కొత్త అనిల్ తో పాటు ఎస్ గోపి, కొత్త అరవింద్, సాయిళ్ళ శ్రీనివాసు చేరిక
- 35 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన వెలిచాల..



**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** కరీంనగర్ ప్రజలంతా మా కుటుంబ సభ్యులేనని, ప్రజలంతా రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు అన్నారు. కరీంనగర్ ప్రజలంతా తమ కుటుంబమని, వారికి సేవ చేసేందుకు అహర్నిశలు పాటు పడుతున్నానని తెలిపారు. శుక్రవారం కరీంనగర్లోని 35వ డివిజన్ కు చెందిన దుగ్గ మహేందర్ హారిక బిజెపి నుండి, 50 వ డివిజన్ అధ్యక్షుడు కొత్త అనిల్ తో పాటు పలువురు బీఆర?స్ నుండి రాజేందర్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు.అనంతరం 35 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని వెలిచాల రాజేందర్ రావు ప్రారంభించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర?స్ బిజెపిలకు ఓటు వేస్తే మురిగిపోతుందన్నారు. పదేండ్ల కాలం కార్పొరేషన్ లో పాలన సాగించిన బీఆర?స్ కరీంనగర్ ను అద్వాన స్థితికి చేర్చిందని మండిపడ్డారు. రోడ్లు, డ్రైనేజీలు, పార్కులు, మౌలిక వసతుల కల్పనను పట్టించుకోలేదని, భూకబ్జాలు మాత్రం యదేచ్ఛగా నిర్వహించారని ఆరోపించారు. టిఆర?స్ నేతలు దౌర్జన్యాలు, దోపిడీలు, భూకబ్జాలు చేయడంలో ఆరితేరారని మండిపడ్డారు. పాతవారికి ఛాన్స్ ఇవ్వద్దని కొత్తవారికి ఒక అవకాశం ఇచ్చి చూడాలని కోరారు. బీఆర?స్ కు ఓటు వేస్తే మరింత అవినీతి పెచ్చుమీరుతోందని, కరీంనగర్ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. గల్లీలో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, పారిశుద్ధ్యం, రెవెన్యూపరంగా, పోలీస్పరంగా ఏ పని



అవసరం లేదన్నారు. కరీంనగర్ ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని వారిని కడుపులో పెట్టుకుంటామని రాజేందర్ రావు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో బృహత్తరమైన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు విస్తృతంగా సాగుతున్నాయని తెలిపారు. ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు కంకణం కట్టుకోవాలని కోరారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి తప్పకుండా తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి తమ వంతు



కావాలన్నా కాంగ్రెస్ ప్రభుత్వంతోనే నెరవేరుతుందని తెలిపారు. కాపువాడతో దశాబ్దాలుగా ప్రత్యేక అనుబంధం ఆత్మీయత ఉందని, మా తండ్రి జగపతిరావుతో పాటు తనకు కాపువాడతో ప్రత్యేక అనుబంధం ఉందని తెలిపారు. మున్నూరు కాపుల అభ్యున్నతికి జగపతిరావు ఎంతో కృషి చేశారన్నారు. రాబోయే రోజుల్లో కాపువాడ అభ్యున్నతికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిరంతరం ప్రజల వెన్నంటే ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించి అండగా నిలిచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాజేందర్రావు కోరారు. ఢిల్లీలో ఉండే బిజెపికి గల్లీలతో సంబంధం లేదని, ఇక్కడి ఇష్యూలతోని కూడా బిజెపికి కృషి చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు కొత్త అనిల్ తెలిపారు. రాజేందర్ రావ్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి పాటు పడతామని అనిల్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆకుల ప్రకాష్ ఆకుల ఉదయ్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ముఖ్య నేతలు మున్నూరు కాపు సంఘం నాయకులు డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వజ్రాయుధం : జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ జితేష్ వి. పాటిల్





**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైన వజ్రాయుధమని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హత గల పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకుని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు.

శుక్రవారం ఐ డి ఓ సి కార్యాలయ సమావేశ మందిరంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కుకు ఎంతో విలువ ఉందని, ఆ విలువను ప్రతి ఓటరు తెలుసుకొని తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఓటు హక్కుపై విస్తృత అవగాహన కల్పించడం ద్వారా సమర్థవంతమైన, బాధ్యతాయుతమైన పాలనను ఏర్పాటు చేసుకోవచ్చని అన్నారు.అధికారులు, యంత్రాంగం 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హత గల యువత ఓటరుగా నమోదు చేసుకునేలా, అలాగే తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకునేలా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ విస్తృత స్థాయిలో ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఓటర్లను ఎన్నికల ప్రక్రియలో విధిగా పాల్గొనేలా ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25న దేశవ్యాప్తంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఓటు హక్కు కోసం గతంలో ఎన్నో త్యాగాలు, పోరాటాలు జరిగాయని, ఆ విలువను గుర్తించి అర్హత గల ప్రతినిధులను ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రతి ఓటరిపై ఉందని అన్నారు.ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులతో కలిసి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ భారతదేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల నిర్వహణను పరిరక్షిస్తామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లేనినా, బీసీ సంక్షేమ శాఖ అధికారిని విజయలక్ష్మి, ఏ ఓ అనంత రామకృష్ణ ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఎన్నికల సిబ్బంది నవీన్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

- ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి







**చర్చ, సత్తుపల్లి:** ఖమ్మం జిల్లా కల్లూరు మండలంలోని లింగాల గ్రామ సమీపంలో గ్రీన్?ఫీల్డ్ జాతీయ రహదారిపై శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు.చింతలపూడి మండలం నుంచి ఖమ్మం వైపు ద్విచక్ర వాహనం (ఏపీ--40--హెచ్‌టి--1365)పై వెళ్తున్న యువకుడు అత్యంత వేగంగా, నిర్లక్ష్యంగా వాహనం నడపదంతో అదుపు తప్పి రహదారి పక్కన ఉన్న రైలింగ్?ను ఢీకొట్టాడు. అనంతరం వాహనం రోడ్డుపై పడిపోవడంతో రైడర్, పిలియన్ రైడర్ ఇద్దరికీ తీవ్ర బహుళ గాయాలయ్యాయి. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.మృతులు:1. కొమ్ము సాయి (35), తండ్రి: రామారావు, కులం: మాల, నివాసం: కేఎస్ రామవరం, కమరకుంట గ్రామం, చింతలపూడి మండలం.2. గట్టు రాంబాబు (32), తండ్రి: దేవేందర్, నివాసం: కేఎస్ రామవరం, కమరకుంట గ్రామం, చింతలపూడి మండలం.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలన చేపట్టారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి మృతదేహాల గదికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు వెల్లడించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను పెనుబల్లి ఏరియా హాస్పిటల్ కి తరలించారు.ఈ ప్రమాదంతో మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. రహదారిపై అధిక వేగంతో వాహనాలు నడపడం ప్రమాదాలకు దారి తీస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# నాటి నేటి పాలకులవల్లే సింగరేణి భవిష్యత్తు అంధకారంగా మారింది

- గత టీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి లో చేయి పెడితే... కాంగ్రెస్ ప్రభుత్వం కాలు పెట్టి సింగరేణి సొమ్ము ను దోచుకున్నారు.
- సింగరేణి లో యూనియన్ లను డమ్మి చేసి రాజకీయ జోక్యం తో సంస్థను దివాలా తీసే విధంగా తయారు చేశారు.
- రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కి 48 వేల కోట్ల రూపాయల బకాయిలు చెల్లించకపోవడంతో కొత్త గనులు రావడం లేదు.
- ఎం.ఎం.డి.ఆర్ చట్టం కింద కొత్త గనులు రావడం కోసం సింగరేణి టెండర్ వేసి దక్కించుకున్న గనులు తవ్వాలన్న సంస్థ లో డబ్బులు లేవు.
- నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12 న సార్వత్రిక సమ్మె ను సింగరేణి లో జయప్రదం చేయండి.
- సంస్థ పరిరక్షణ కోసం కార్మికుల హక్కుల సాధన కోసం పోరాటాలు తప్పవు
- వి కే కోల్ మైన్ లో గేట్ మీటింగ్ అనంతరం శేషగిరిభవన్ లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో గుర్తింపు సంఘం ఏఐటియుసి అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య





చర్చ, సింగరేణి, కొత్తగూడెం :సింగరేణి సంస్థ ను తమ జేబు సంస్థగా వాడుకుంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భ్రష్టు పట్టిస్తున్నాయని, సింగరేణి ని గాడిన పెట్టేందుకు కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం వి కే కోల్ మైన్ గేట్ మీటింగ్ పాల్గొని అనంతరం శేషగిరిభవన్ లో జరిగిన ముఖ్య లార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సింగరేణి సంస్థ 2014 కు ముందు బాగానే ఉందని, సింగరేణి కార్మికులు సకలజనుల సమ్మెతో కోట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత టీఆరస్ ప్రభుత్వం సింగరేణి లో మితిమీరిన రాజకీయ జోక్యం వల్ల యూనియన్ లను డమ్మి చేసి సర్పంచ్ దగ్గర నుంచి మంత్రుల వరకు పైరవీలు చేసుకొనేందుకు స్వేచ్ఛ ఇవ్వడం ద్వారా సంస్థ కు రావాల్సిన 26 వేల కోట్ల రూపాయల బకాయిలను చెల్లించకుండా నిర్వీర్యం చేశారని ఆయన ఆరోపించారు. బీఆర్ యస్ ప్రభుత్వమే ఆనాడు తడిచర్ల కోల్ బ్లాకును సింగరేణికి ఇవ్వకుండా చేసింది. బొగ్గు బ్లాకుల వేలానికి మద్దతు నిచ్చింది.కాంగ్రేసు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా సింగరేణి బకాయిలు ఇంకా పెరిగి నేడు అవి 48 వేల కోట్ల కు చేరాయని ఆయన పేర్కొన్నారు. సింగరేణి లో కొత్త గనులు రావాలన్న, వచ్చిన వాటిని తవ్వాలన్న డబ్బు అవసరం అని, బకాయిలు సింగరేణి కి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకుండా కొత్త గనులు ఎట్లా తవ్వతారని ఆయన ప్రశ్నించారు. సింగరేణి లో గత ప్రభుత్వం చేయి పెడితే ఈ ప్రభుత్వం కాలు పెట్టి సింగరేణి సొమ్ము ను దుబారా చేస్తూ సంస్థ కు, కార్మికుల కు తీరని అన్యాయం చేస్తున్నారని ఆయన అన్నారు. సంస్థ సి అండ్ ఎండి రాష్ట్ర ప్రభుత్వం చెప్పుచేతల్లో ఉండడం వల్ల నేడు సింగరేణి పరిస్థితి అధ్వాన్నంగా తయారైందని ఆయన పేర్కొన్నారు.

సింగరేణి లో బొగ్గు టెండర్ ప్రక్రియ లో మంత్రుల మధ్య పోటీ వల్ల రాష్ట్రంలో రచ్చ జరిగిందని, వాటిని రద్దు చేసి పారదర్శకంగా టెండర్ ప్రక్రియ నిర్వహించి నైని బొగ్గు బ్లాక్ ను నడిపించాలని, సింగరేణి లో ఇంతా జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం మరియు తెలంగాణ కు చెందిన బొగ్గు శాఖ మంత్రి వర్యులు కిషన్ రెడ్డి గారు పట్టించుకోకుండా సంస్థ ను భ్రష్టు పట్టిస్తున్నారని, సింగరేణికి బొగ్గు బ్లాకులు కేటా యించకుండా చోద్యం చాస్తున్నారని ఆయన అన్నారు. అదేవి ధంగా కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చిందని, వీటి అమలు కోసం నోటిఫికేషన్ విడుదల చేసిందని, దేశ వ్యాప్తంగా ఏప్రిల్ ఒకటి నుంచి నాలుగు లేబర్ కోడ్ లు అమలు అవుతాయని, దీని వల్ల బొగ్గు పరిశ్రమ లో గత ంలో జీతాలు పెంచాలంటే వేజ్ బోర్డు ఒప్పందాలు జరిగాయని ఇక నుంచి లేబర్ కమిషన్ వేసి జీతాలు ఎంత పెంచాలో నిర్ణయిస్తారని ఆయన పేర్కొన్నారు. లేబర్ కోడ్ ల వల్ల కార్మిక వర్గం కు నష్టం జరిగే అవకాశం ఉన్నందున ఫిబ్రవరి 12 న సార్వత్రిక సమ్మె కు కార్మిక సంఘాలు పిలుపుని చ్చాయని, సింగరేణి లో కూడా సమ్మె చేయాలని ఆయన కార్మికులను కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి సెంట్రల్ కార్యదర్శి వంగ వెంకట్, వీరస్వామి, రమణ మూర్తి, గట్ట య్య,కృష్టోపర్, సందబోయిన శ్రీనివాస్, హుమా యూన్,ఎం ఆర్ కే ప్రసాద్, హీరాలాల్,కోటి,మెంగన్ రవి,మండల రాజు,బండారి మల్లయ్య, నితిన్, నరేష్, రమేష్, రాజేశ్వరరావు, మతంగి లింగయ్య, లక్ష్మీనారాయణ, కొవ్వూరి తదితరులు పాల్గొన్నారు.

# మేడారం మహా జాతర నిబద్ధతతో పనిచేసి విజయవంతం చేయాలి

- ప్రతి అధికారి సంసిద్ధంగా ఉండాలి
- ఈ నెల26 తేదీన విధులు నిర్వహించే అధికారులు రిపోర్ట్ చేయాలి
- ముగిసిన సెక్టోరల్ అధికారుల రెండవ లెవల్ శిక్షణ కార్యక్రమం
- బి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.






చర్చ ములుగు జిల్లా బ్యూరో (ఎస్ ఎస్ తాడ్వాయి) :మేడారం మహా జాతరకు వచ్చే సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిబద్ధత, అంకితభావంతో పనిచేసి, మేడారం జాతరను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని డి.ఎల్.ఆర్. గార్డెన్ లో మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర 2026 విధులకు కేటాయించబడిన సెక్టోరల్ అధికారులు, సిబ్బందికి రెండవ విడత శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జాతరలో విధులు నిర్వహించే అధికారులకు శిక్షణా నేటితో ముగిసింది అని అధికారులు జాతర విధులలో పాల్గొనడానికి సిద్దంగా ఉండాలి అని అన్నారు. జాతర విజయవంతానికి అధికారులు కృషి చేయాలని భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని తెలిపారు.
జంపన్నవాగు వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఏ మాత్రం విధులలో ఏమరుపాటు గా వ్యవహరించరాదని తెలిపారు. జాతర పరిసరాల్లో భక్తులకు అర్థమయ్యేలా ఆర్‌డబి శాఖవారు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. జనసమూహం లో పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరం 24 గంటలు చేయాలన్నారు. దుర్వాసన రాకుండా ఎప్పటికప్పుడు గల్ఫర్ తో శుభ్రం చేస్తుండాలన్నారు. జాతర చుట్టూ 5 కి.మీ. పరిధిలో అన్ని ఏర్పాట్లు చేయాలని, పారిశుద్ధ్యాన్ని పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. పారిశుద్ధ్య సిబ్బందికి యూనిఫాం, గ్లౌజ్ లు, మాస్కులు ఇవ్వాలన్నారు. అన్ని పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఆరోగ్య పరంగా మందులు అందుబాటులో పెట్టుకొని సర్వ సన్నద్ధంగా ఉండాలని వైద్య సిబ్బందికి సూచించారు.ఆలయ అలంకరణ, లైటింగ్, పరిసరాలు గిరిజన సంస్కృతి, సాంప్రదాయాల ప్రకారం జాతర నిర్వహించాలని అన్నారు. ఇంజనీరింగ్, పారిశుద్ధ్య సిబ్బంది సమర్ధ వంతంగా పనిచేయాలన్నారు. శాఖలవారు సెక్టార్లను అంత ర్గతంగా విభజించి, సిబ్బందికి షిఫ్టులవారీగా విధులు అప్పజెప్పాలన్నారు. ప్లాస్టిక్ నిషేధాన్ని అమలుచేయాలని అన్నారు.జాతరలో పేపర్, క్లాత్, జూట్ సంచులను వాడాలన్నారు. గద్దెల వద్ద విధులు నిర్వర్తించే వారు సహనం కోల్పోకుండా భక్తులకు సేవాలందించాలన్నారు. జాతర నిర్వహణ ప్రతిసారి ఒక ఛాలెంజ్ గా తీసుకోవాలని, గతం కంటే మెరుగైన సేవలు అందించాలని, సెక్టార్ అధికారులది జాతర నిర్వహణలో కీలకమైన పాత్ర అని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రతి సెక్టార్ లో త్రాగునీరు, టాయిలెట్లు తదితర కనీస సౌకర్యాలు వుండేలా, సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు, సిబ్బంది తమ తమ విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అనంతరం అధికారులకు జాతర విధులకు సంబంధించి ప్రత్యేక గుర్తింపు కార్డ్స్ అందించడం జరిగింది.




ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, నోడల్ అధికారులు, జిల్లా అధికారులు, ఇతర సేక్టోరల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందిస్తా

- ఆడపడుచుల పెళ్లిళ్లకు కళ్యాణ లక్ష్మి-షాదిముబారక్ కొండంత అండ
- 232లబ్ధిదారులకు రూ.2.32కోట్ల ఆర్థిక సహాయం
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- కొత్తగూడెంలో అట్టహాసంగా చెక్కుల పంపిణీ







చర్చ,కొత్తగూడెం:అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందిస్తామని, పథకాల అమలులో ఎలాంటి వివక్ష ఉండబోదని, పారదర్శకంగా పథకాలు అమలు చేస్తున్నామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం కొత్తగూడెం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన 232 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 2.32 కోట్ల విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ..గతంలో ఎన్నడూ లేని విధంగా ఒకే దఫాలో ఇంత పెద్ద సంఖ్యలో లబ్ధిదారులకు చెక్కులు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఆడపిల్ల పెళ్లి చేసేటప్పుడు పేద తల్లిదండ్రులు అప్పుల పాలు కాకుండా ప్రభుత్వం అందిస్తున్న రూ. 1,00,116 ఆర్థిక సాయం కొండంత అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి తాము నిరంతరం కృషి చేస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూసే బాధ్యత తమపై ఉందని స్పష్టం చేశారు. కేవలం ఒక్క రోజులోనే ఐదు మండలాల ప్రజలకు ఇంత భారీ స్థాయిలో నిధులు విడుదల కావడం నియోజకవర్గ చరిత్రలో ఒక రికార్డు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేషన్ కమిషనర్ సుజాత, తహసీల్దార్లు పుల్లయ్య, శిరీష, కృష్ణ, కృష్ణప్రసాద్, సిపిఐ నాయకులు సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, యూసుఫ్, తోట రాజు, మాచర్ల శ్రీనివాస్, పొదిలి శ్రీనివాస్, మూడు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశం కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టారాగమయి



చర్చ, సత్తుపల్లి:శుక్రవారం సత్తుపల్లి పట్టణంలోని వెంగళరావు నగర్ కాలనీ, రోడ్డు నెంబర్ 9లో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు వర్గుటి సుధాకర్, భాగ్యలక్ష్మి ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసారు సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్..ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద వాడి సొంత ఇంటి కల నెరవేర్చిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క కి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరావు లకు ప్రజలు అందరి తరుపున ధన్యవాదములు తెలిపారు. సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో అన్ని వార్డుల్లో సుమారు 700 వందల వరకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం చేసుకుందాం అని తెలిపారు.గతంలో ఎన్నడూ లేని విధంగా సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీల ను అభివృద్ధి చేసుకుందాం అని అన్నారు.



# మహిళా కాంగ్రెస్ అధ్వర్యంలో శానిటైజర్ పాట్స్ పంపిణీ



చర్చ, పాల్వంచ:ఏఐసీసీ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అలకలంబ ఆదేశానుసారం,టీపీసీసీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునితారావు ఆదేశానుసారం డీసీసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోట దేవి ప్రసన్న అధ్యక్షతన శుక్రవారం మహిళా కాంగ్రెస్ అధ్యర్యంలో, పాల్వంచ మండలం జగన్నాధపురం గ్రామంలో మహిళా కాంగ్రెస్ (నారి న్యాయ్) లో బాగంగా శానిటైజర్ పాట్స్ ను జగన్నాధపురంలోని ఆడపిల్లలకు పంపిణీ చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రజినీ , ప్రధాన కార్యదర్శి జ్యోతి, కార్యదర్శులు సరిత, దివ్య, చెంచమ్మ, బ్లాక్ అధ్యక్షులు నాగమణి, కమలాభాయ్, లక్ష్మి, పద్మ శ్రీ, మండల అధ్యక్షులు జయసుధ, స్వరూప, ప్రియాంక, కృష్ణవేణి, రమణారెడ్డి, జయమ్మ భవాని, హైమావతి, మహిళా కాంగ్రెస్ మణులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం కోసం మహిళా కాంగ్రెస్ అధ్యర్యంలో నిరసన దీక్ష



చర్చ, పాల్వంచ:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం జగన్నాధపురం గ్రామంలో జిల్లా అధ్యక్షులు తోట దేవి ప్రసన్న మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు అన్యాయం చేసే కుట్రలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి (వీబీజి రామ్ జి) గా బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన బిల్లును తీసివేయాలి అని, మోడీ సర్కార్ వైఖరిని మార్చుకోవాలి అని, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పంచాయితీ తీర్మానమును బట్టి బిల్లును ఉపసంహరించుకోకపోతే అవసరమైతే పార్లమెంట్ ను ముట్టడించడానికి మేము సిద్ధంగా ఉన్నాము. కాబట్టి కబర్దార్ బీజేపీ నాయకుల తీరును మార్చుకోవాలి అని ఖండించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రజినీ, జిల్లా ప్రధాన కార్యదర్శి జ్యోతి, కార్యదర్శిలు సరిత, దివ్య,చెంచమ్మ, బ్లాక్ అధ్యక్షులు నాగమణి, కమలాబాయి, లక్ష్మి, పద్మ శ్రీ, మండల అధ్యక్షులు జయసుధ, స్వరూప, ప్రియాంక, కృష్ణవేణి, రమణారెడ్డి, భవాని, హైమావతి, మహిళా కాంగ్రెస్ మణులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపల్ ఎన్నికల్లో బీఆర?స్ జెండా ఎగురవేయడమే లక్ష్యం: జిల్లా నాయకులు పోట్ల శ్రీనివాసరావు




చర్చ:వైరా: వైరా మున్సిపల్ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి ఘన విజయం సాధించడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేయాలని జిల్లా నాయకులు శ్రీ పోట్ల శ్రీనివాసరావు (శ్రీను) గారు పిలుపునిచ్చారు.శుక్రవారం మాజీ మంత్రి శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ గారి ఆధ్వర్యంలో వైరా నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోట్ల శ్రీను గారు మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధి బీఆరస్ పార్టీతోనే సాధ్యమని, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేసేందుకు క్షేత్రస్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఒడిశా నైని బొగ్గు బ్లాక్ మర్మమేమిటి "



తెలంగాణ రాష్ట్ర అధికార, ప్రతిపక్ష, మీడియా వర్గాలలో నైని బొగ్గు బ్లాక్ టెండర్ ప్రక్రియ చర్చనీయాంశంగా తెరమీదికి వచ్చింది.మొదటగాఎన్టీవీ రాష్ట్ర మంత్రి, మహిళా అధికారులపై అనైతికకథనాలను ప్రసారం చేసింది.దానికి కలత చెందిన కలెక్టర్ల సంఘం పిర్యాదు చేసింది. వెంటనే పోలీస్ సిట్(స్పెషల్ ఇన్వెస్ట్ టీమ్) ని రంగంలోకి దించి ఎన్టీవీ ఇన్ ఫుట్ ఎడిటర్ ను అరెస్ట్ చేసింది.మీడియా ప్రతినిధులను అరెస్ట్ చేయడం భావ ప్రకటన హక్కుకు భంగకరమంటూ ప్రజా సంఘాలు ఖండించాయి.ప్రతిపక్ష టిఆర?స్ నైని బొగ్గు బ్లాక్ టెండర్ చీకటి కోణాలపై విచారణకు డిమాండ్ చేసింది. ఆరోపణలను ఎదుర్కొన్న సదరు మంత్రి సగం సచ్చి బతుకుతున్నానని అవేదన వ్యక్తం చేశాడు.ఇక ఆంధ్రజ్యోతి పత్రికైతే కొత్తపలుకు శీర్షికపేర రాదాకృష్ణ రాసిన "బొగ్గు కోసం నీచకథనం" అంటూ పెద్ద కథనాన్ని ప్రచురించింది.అందులో కేంద్ర ప్రభుత్వం ఒడిశా రాష్ట్రంలోని నైని బొగ్గు బ్లాక్ ను సింగరేణి కంపెనీకి కేటాయించింది.ఆ సమయంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆరస్ అదానీని ముందు పెట్టి ప్రతిమా శ్రీనివాస్ కు చెందిన కంపెనీకిబొగ్గు తవ్వకాల కాంట్రాక్టు పనులను అప్ప చెప్పాలని ప్రయత్నించింది.అప్పుడు ఎంపీగా ఉన్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తన తమ్ముడికి చెందిన "సుశీ హైటెక్ కంపెనీకి"బొగ్గు తవ్వకాల కాంట్రాక్టు టెండర్ లలో అవకాశం ఇవ్వలేదని లేఖలు రాశాడు.దానితోటెండర్ ఖరారు చేయలేని పరి స్థితి వచ్చింది ఇంతలోనే 2023 డిసెంబర్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.మరల నైని బొగ్గు బ్లాక్ తవ్వకాల పనులు మొదలైనవి. తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టు విక్రమార్క నైనీ బొగ్గు బ్లాక్ ను సందర్శించి ఒడిశా రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడిమార్గం సుగమం చేశాడు.2025 ఏప్రిల్ 16 న తన క్యాంప్ కార్యాలయం నుండి వర్చువల్ ప్రారంభం చేశాడు.ఇక నైని బొగ్గు బ్లాక్ మట్టి తొలగింపు పనులకాంట్రాక్టును దక్కించుకోవడానికి సదరు కాంట్రాక్టుకంపెనీలు "ఫీల్డ్ విజిట్"(క్షేత్ర స్థాయి సందర్శన) చేయాలని నిబంధన పెట్టారు.దానితో తమకు అనుకూలురైన వారికి కాంట్రాక్టు పనులను దక్కించుకోవడానికి ఫీల్డ్ విజిట్ ప్రతిపాదన పెట్టారని ఆరోపణలు వచ్చినవి.అందులో ఎన్టీవీ అధిపతినరేంద్ర చౌదరి అల్లుడి వెన్సర్ కంపెనీ, మేఘా ఇంజనీరింగ్ కంపెనీకి జాయింట్ వెంచర్ గా కాంట్రాక్ట్ పనులను అప్పజెప్పటానికే ఫీల్డ్ విజిట్ నిబంధన తెచ్చారని విమర్శలు వచ్చినవి.మరల కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా తన సోదరుడి సుశీ హైటెక్ కంపెనీకి ఫీల్డ్ విజిట్ అవకాశం ఇవ్వాలనిపట్టుబట్టాడు.చిన్న చిన్న చినుకులు పెద్ద వానగా కురిసినట్లుగా ఫీల్డ్ విజిట్ ప్రతిపాదన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరకు పోయి టెండర్ ఖరారు పనులు వాయిదా పడినవి .ఇంతలోనే ఎన్టీవీ రాష్ట్ర మంత్రి మహిళా అధికారిపై అనైతిక కథనాన్ని ప్రసారం చేసింది. ఆంధ్రజ్యోతి "బొగ్గు కోసం నీచకథనం" శీర్షికతో ఆర్కే రాసిన పెద్ద కథనాన్ని ప్రచురించింది. ముఖ్యమంత్రి "ఆబోంతులు కోట్లాడి లేగ కాళ్లు విరిగొట్టిన మాదిరిగా మా రాష్ట్ర మంత్రుల గౌరవాన్నిఅపవాదు తెస్తున్నారని మండిపడ్డాడు.మంత్రులపైకథనాలను రాసే ముందు ముఖ్య మంత్రినైన నాతోనివృత్తి చేసుకోవాలని సూచించారు.ఇక ఉప ముఖ్య మంత్రి,ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క "నైని బొగ్గు బ్లాక్ టెండర్ ఖరారు ప్రక్రియను బెనిఫిట్ ఆఫ్ డౌట్ (విషయంపై అనుమానం ఉన్నప్పుడు అది నిజమేనా కదా?అని ఖచ్చితంగా తెలియకపోతే దానిని అనుకూలంగా తీసుకోవడం)కింద రద్దు చేస్తున్నామని తెలిపారు.

భారత ప్రభుత్వ నవరత్న కంపెనీ కోల్ ఇండియా లిమిటెడ్ (సీఐఎల్)కు అనుబంధ సంస్థ అయిన "సెంట్రల్ మైన్ ప్లానింగ్ డిజైన్ ఇన్స్టూట్యూట్లిమిటెడ్"(సిఎంపిడీఐఎల్) నైనిని జియోలాజికల్ సర్వే చేసింది.ఒడిశా రాష్ట్రంలోని అంగుల్ జిల్లా, చెండిపద రెవిన్యూ శివారు,ఉపరితల వైశాల్యం 762.41 హెక్టార్లలో 455.18 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నట్లుగా తెలిపింది.గనుల నిల్వలను 378.64 మిలియన్ టన్నులుగా,సంగ్రహించదగిన నిల్వలు 340.78 మిలియన్ టన్నులుగా పేర్కొంది.క్వారీ లోతు 550 మీటర్లు, హార్డ్ ఓట్ 870.67 మిలియన్ క్యూబిక్ మీటర్స్ గా,మొత్తం ఓబీ(మట్టి తొలగింపు)878.28 మిలియన్ క్యూబిక్ మీటర్స్ గా,సగటు స్ట్రిప్పింగ్



F. No. CA-28/1/2026-CA
Government of India
Ministry of Coal
(CA Section)

Shastri Bhawan, New Delhi
Dated the 21st January, 2026

OFFICE MEMORANDUM

**Subject:** Technical team to analyse the Notice Inviting Tender (NIT) published on 28.11.2025 for appointment of Mine Developer and Operator (MDO) for the Naini Coal Block of SCCL.

A technical team has been constituted as per the directions of Hon'ble Minister of Coal to examine and analyse the Notice Inviting Tender (NIT) published on 28.11.2025 for appointment of a Mine Developer and Operator (MDO) for the Naini Coal Block. The composition of the team is as under:

(i) Ms. Chetna Shukla, Deputy Director General, Ministry of Coal
(ii) Shri. Marapally Venkateshwarlu, Director (T/NA), Ministry of Coal

2. The terms of reference of the technical team are as under:

a) Analyse the Notice Inviting Tender (NIT) published on 28.11.2025 for appointment of a Mine Developer and Operator (MDO) for the Naini Coal Block and identify the reasons which led to cancellation of the tender process.
b) Comparison of practices adopted by the other coal companies in preparation of NIT for MDOs / outsourcing works for coal extraction.
c) Analyse whether the CSR spending pattern & quantum is in accordance with statutory CSR provisions.
d) The technical team shall visit the SCCL Head Quarters immediately, submit the report within three days.

(Pradeep Raj Nayan)
Under Secretary to the Government of India
Email-id: nayan.pradeep@gov.in
Tele: 011-24622188

Copy to:
1. Members of the Technical team
2. PPS to Secretary (Coal)
3. PS to Hon'ble Minster of Coal
4. Sri D.Krishna Bhaskar, IAS - CMD SCCL

నిష్పత్తి 2.58 క్యూబిక్ టన్నులుగా,బొగ్గు సగటు గ్రేడ్ జీ -- 10,కిలో బొగ్గు 4,300 కేలరీల స్థూల కిలోరిఫిక్ విలువ (జీసీవీ)ఉంటుందని,జీవిత కాలం 36 సంవత్సరాలుగా ,ఆరు గ్రామాల పునరావాసం కోసంరూ.115 కోట్లు,ప్రాజెక్ట్ ఖర్చు రూ.478.85 కోట్లు,భూమి అవసరం 912.799 హెక్టార్లు, అందులో అటవీ భూమి 783.275 హెక్టార్లు,అటవేతర భూమి 129.524 హెక్టార్లుగా నివేదించింది.అయితే ఒడిశా రాష్ట్రంలో "మహానది కోల్ పీల్డ్స్ లిమిటెడ్ ఉంది.ఇది మినీ నవరత్న కంపెనీ.2024--2025 లో 225.17 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించింది.అట్టినైని బొగ్గు బ్లాక్ లో ఎంసిఎఫల్ తో బొగ్గు ఉత్పత్తి పనులను కొనసాగించకుండా ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పారు.భారత ప్రభుత్వం బొగ్గు మంత్రిత్వ శాఖ ఫైల్ నెంబర్ 130/6/8/2007- సీఏ- 1,తేది 25/07/2007 న జాయింట్ వెంచర్ కంపెనీలైన"గుజరాత్ మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్"(జీఎండీసీఎల్),"పాండిచ్చేరి ఇండస్ట్రియల్ ప్రమోషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్"(పీఐపిడిఐసీల్)లకు కేటాయించారు.బొగ్గు గనులజాతీయకరణ చట్టం 1973,సెక్షన్ 3(3)(ఎ)(ఇ) మరియు రాష్ట్ర ప్రభుత్వం బొగ్గు గనులను సవరించిన విధానాలను అనుసరించి ప్రభుత్వ కంపెనీ డిస్పెన్సేషన్ కింద "నైని కోల్ కంపెనీ లిమిటెడ్ (ఎన్సిసిఎల్)పేర కేటాయించారు.దాని బొగ్గును అంగుల్ ఒడిశా లేదా డుమ్ కైన్ సమీపంలో జార్ఖండ్ లో ప్రతిపాదిత 1500 - 2000 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రంకు సరఫరా చేసే లక్ష్యంగా తెలిపారు.కాని దాదాపు ఏడు సంవత్సరాల పిదప జీఎండీసీఎల్ మరియు పిఐపిడిఐసీఎల్ ల నుండి కేటాయింపును ఉపసంహరించుకున్నారు. నైని బొగ్గు బ్లాక్ ను కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ 2015 ఆగస్ట్ 13 న సింగరేణి కంపెనీకి పునః కేటాయించింది.మైన్ డెవలపర్ కమ్ ఆపరేటర్(ఎండీఓ)ప్రతిపాదికనసింగరేణి తీసుకుంది.మంచిర్యాల జిల్లా జైపూర్ దగ్గరి"2ఐ6=1200 మెగావాట్ల "సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ (ఎస్టీపీపీ) మరియు కొత్తగా నిర్మించబోయే 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్ర బొగ్గు సరఫరా గురించి కేటాయించారు.ఇప్పటికే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2016 ఆగస్ట్ 7న ఎస్టీపీపీని దేశానికి అంకితం చేశారు.వాస్తవంగా నైని బొగ్గు బ్లాక్ బొగ్గును రవాణా చేసుకుని ఎస్టీపీపీకి వాడుకోవడం లాభదాయకం కాదు.ఎందుకంటే నైని బొగ్గు బ్లాక్ బొగ్గును రోడ్ మార్గం ద్వారా రవాణా చేసుకోవడానికి 816 కిలో మీటర్ల దూరం ఉంటుంది. రైల్వే వ్యాగిన్ల ద్వారా రవాణా చేసుకోవడానికి "జరపాడ రైల్వే సైడింగ్ ప్రణాళికతో 60 కిలోమీటర్ల రైల్వే మార్గం నిర్మించుకోవాలి.ఇప్పటికే ఎస్టీపీపీ ఉత్పత్తి వ్యయాన్ని/నష్టాలను తగ్గించుకోవడానికివంతెన నిర్మాణాన్ని పొడిగించాలని సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (సీఐఏ)సూచించింది. నైని బొగ్గు బ్లాక్ లో నిజానికి 2021-- 2022 లోనే బొగ్గు ఉత్పత్తి కావలసి ఉన్నప్పటికీ ఇప్పటికే నాలుగు సంవత్సరాలు ఆలస్యం అయిందని "నీతి ఆయోగ్"పేర్కొంది.సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కు 10 కిలోమీటర్ల నుండి 60 కిలో మీటర్ల పరిధిలో రోజుకు దాదాపు లక్షా యాభై వేల టన్నుల బొగ్గు ఉత్పత్తిని తీసే బొగ్గు గనులు ఉన్నవి.తలాపుననే 15 కిలో మీటర్ల దూరంలో ఇందారం, శ్రీరాంపూర్, రామకృష్ణాపూర్ ఓపెన్ కాస్ట్ గనులు ఉన్నవి.అయినప్పటికీ 816 కిలోమీటర్ల దూరంలో ఉన్న నైనీ బొగ్గు బ్లాక్ నుండి బొగ్గు రవాణా చేసుకోవడంలో మర్మమేమిటో ప్రజలకు అంతుబట్టడం లేదు.గత 15 రోజులుగా నైని బొగ్గు బ్లాక్ టెండర్ల కాంట్రాక్టు పనుల కేటాయింపుల్లో రాష్ట్ర మంత్రుల్లో విభజన రేఖ ఏర్పడింది.టెండర్ల పనులకేటాయింపు ప్రక్రియను తప్పు పట్టిన మంత్రిపై అపవాదు అనైతికత కథనాన్ని ఎన్టీవీ ఛానల్ ప్రసారం చేసింది.దానికి పోటీగా ఆంధ్రజ్యోతి ""బొగ్గుకోసం నీచ కథనం" ను ప్రచురి




ంచింది.మీడియా రెండుశిబిరాలుగా చర్చోపచర్చలు చేస్తుంది.ఇక ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి "రెండు అంబోతులు కోట్లాడి లేగ కాళ్లు విరిగొట్టిన చందంగామీడియా రాష్ట్ర మంత్రుల పైన కథనాలు రాస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. మీడియా కథనాలను ముఖ్యమంత్రిగా ఖండించడమో లేదా విచారణకు ఆదేశించడమో చేయాలి. కాని మీడియాను అంబోతులుగా, మంత్రులనులేగదూడలుగా ఉపమానం చేయడాన్ని ప్రజలు నవ్వుకుంటున్నారు. నైని బొగ్గు బ్లాక్ టెండర్ లలో జరిగిన అవకతవకలపై కేంద్ర బొగ్గు గనులు మరియు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి కూడా స్పందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమ్మతిస్తేఒడిశాలోని నైని బొగ్గు బ్లాక్ టెండర్ పై సీబీఐ(సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్)విచారణకు ఆదేశిస్తామనిప్రకటించారు.నైని బొగ్గు బ్లాక్ టెండర్ లలో అక్రమాలు జరిగాయని వచ్చిన ఆరోపణల దృష్ట్యా సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు టెండర్ ను రద్దు చేసింది.భారత ప్రభుత్వ బొగ్గు గనుల మంత్రిత్వ శాఖనేమో ఫైల్ నెంబర్ సిఏ-- 28/1/2026 సిఏ ఆదేశాలతో ద్విసభ్య కమిటీతో విచారణ జరిపి మూడు రోజుల్లో నివేదిక ఇవ్వాలని కోరింది.ఇక్కడ సింగరేణి కంపెనీ మనుగడను కాంక్షించే ప్రజలు,కార్మికులు, నైని బొగ్గు బ్లాక్ తవ్వకాలపై సీబీఐ విచారణకు ఆదేశిస్తూనే తెలంగాణ రాష్ట్రంలోని "" సింగరేణి కంపెనీ డబ్బులతో భూగర్భ పరిశోధన చేసి బొగ్గు ఉత్పత్తికి సిద్ధంగా ఉన్న మణుగూరు పికె ఓసీపీ,తాడిచర్ల బ్లాక్ -2,పెనుగడప, కోయగూడెం,సత్తుపల్లి బొగ్గు బ్లాక్ లను టెండర్/బిడ్డింగ్ ప్రక్రియలు లేకుండా "ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్"(ప్రభుత్వ సంస్థ)కు కేటాయింప చేసిసింగరేణి అభివృద్ధికి తోడ్పడాలని కోరుచున్నారు.

కృతజ్ఞతలతో, మీ భవదీయుడు
మేరుగు రాజయ్య
సెల్ నంబర్ 9441440791.

గౌరవనీయులైన ఎడిటర్, సబ్ ఎడిటర్స్ చర్చ తెలుగు దినపత్రిక గారలకు నమస్కారములు
నేను రాసి మీకు మెయిల్ లో పంపించిన "ఒడిశా నైని బొగ్గు బ్లాక్ మర్మమేమిటి" వ్యాసాన్ని మీ/ మా చర్చ తెలుగు దినపత్రికలో ప్రచురించి చేయూతని ఇవ్వాలని మనవి చేయుచున్నాను.
కృతజ్ఞతలతోమీ భవదీయుడు



మేరుగు రాజయ్య
సెల్ నంబర్ 9441440791.
దీనితో జతగా
(1) నా/మేరుగు రాజయ్య పోటో.
(2) బొగ్గు/బ్లాక్ పోటోలు.

# నూతన భవనాల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**చర్చ:వైరా** :వైరా లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చొరవతో సుమారు మూడు కోట్ల రూపాయల నిధులను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంజూరు చేయడంతో నూతన భవనాల నిర్మాణానికి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ భూమి పూజ చేశారు జూనియర్ కళాశాల లో 18 నూతన తరగతి గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే రామదాసు నాయక్ భూమి పూజ చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ కళాశాల అధ్యాపకులు గతంలో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకురావడంతో ఇదే కళాశాలలో చదువుకున్న స్థానికుడైన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను ఒప్పించి అదనపు తరగతి నిర్మాణానికి మూడు కోట్ల రూపాయలు మంజూరు చేయించానని ఈరోజు భూమి పూజ చేయడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడిందని విద్యార్థినీ విద్యార్థులకు ఎటువంటి లోటుపాట్లు . ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. ప్రజా పాలనలో విద్యాభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని విద్యార్థిని విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంలో ఈ ప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తుందని గతంలో లేనివి ధంగా హాస్టల్లో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు మేస్చార్జీలు కాస్మటిక్ చార్జీలు పెంచిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఆయన అన్నారు. అధికారులను ఆదేశించారు అదేవిధంగా కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం నిర్వహించడం సంతోషంగా ఉందని గతంలో ప్రాథమిక పాఠశాల స్థాయిలో మాత్రమే పేరెంట్స్ కమిటీలు ఉండేవని సమావేశాలు జరిగేయమని అందుకు భిన్నంగా ఈ ప్రభుత్వంలో జూనియర్ కళాశాల చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించడం ఆనందంగా ఉందని దీనివల్ల విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు ఒక చక్కటి మార్గం ఏర్పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే వారు గతంలో అనేక ఇబ్బందులు పడ్డారని తాను కూడా కటిక నేలపై పడుకుని చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. అందుకు భిన్నంగా ఇప్పుడున్న ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు అనేక రకాల సౌకర్యాలు కల్పిస్తుందని కార్పొరేట్ కళాశాలల స్థాయికి ధీటుగా వైరాలో 200 కోట్ల రూపాయల ఖర్చుతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల ప్రారంభం కాబోతుందని అది వైరాగే తలమానికంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గతంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకొని జీవితంలో స్థిరపడిన పలువురు విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సన్మానించారు. ఇదే కళాశాలలో చదువుకుని డాక్టర్ గా. సివిల్ ఇంజనీర్లుగా. సాఫ్ట్వేర్ రంగాలలో స్థిరపడిన పలువురు విద్యార్థిని విద్యార్థులను ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి కట్ల రంగన్న మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్. మండల పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి. పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు. విద్యా కమిటీ చైర్మన్ బుడిగి సునీత. పాలేటి నరసింహారావు . ధర్నా రాజశేఖర్ .పమ్మి అశోక్. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జిల్లా విద్యాశాఖ అధికారి. డి ఈ తది తర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# శేషగిరిభవన్ లో పివికే-5 ఇంక్లైన్ పిట్ కమిటీ సమావేశం





- భారీ ఎత్తున హాజరయిన పీవీకే-5 ఏఐటియుసి నాయకులు,కార్మికులు
- ముఖ్య అతిథిగా పాల్గొన్న కొత్తగూడెం శాసనసభ్యులు ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు కునంనేని సాంబశివరావు.

**చర్చ,సింగరేణి, కొత్తగూడెం** :సమావేశం లో పాల్గొన్న కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ సీపీఐ పార్టీ మద్దతుతో ఏఐటీయూసీ కార్మికుల కొరకు అనేక పోరాటాలు చేసిందని అనాటి నుంచి నేటి వరకు కార్మికుల హక్కుల కోసం కొట్లాడుతూ కార్మికుల ప్రయోజనాలు కాపాడుతున్నామని తెలిపారు. మెడికల్ బోర్డు కొరకు అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వాన్ని నిలదీసి అడిగానని కారికుల సొంతింటి కలను నిజం చేయడానికి ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తున్నాని సింగరేణి కార్మికుల ఇన్కమ్ ట్యాక్స్ పేర్బ యాజమాన్యమే భరించాలని ఒత్తిడి తీసుకొస్తున్నమాని కార్మిక వర్గ పోరాటాలు చేసి దానిని మనం సాధించాలని సమావేశం లో కార్మికులకు పిలుపు నిచ్చారు. సింగరేణిలో ఏటికేడు పెర్మనెంట్ కార్మికులను తగ్గిస్తూ నూతన ఉద్యోగాలు కల్పించకుండా అవుట్సోర్సింగ్ చేస్తున్నారని దీనిని కచ్చితంగా అడ్డుకుని తీరుతామని అన్నారు.కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా వారి శ్రమను దోపిడీ చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల రాబోయే రోజుల్లో సింగరేణి సంస్థ తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి పోనున్నందని కావున సంస్థ భవిష్యత్తు కోసం ఎర్రజెండా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగే పోరాటాలకు ముం దుం డాలని ఆయన కార్మికులకు పిలుపు నిచ్చారు. కార్మికులకు సంబంధించి ఏ సమస్య ఉన్న తాను వెనుకడుగువేసేది లేదని కచ్చితంగా పరిష్కారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య, కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్, కేంద్రఆ ర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి, సహాయ కార్యదర్శి గట్టయ్య,సందేబోయిన శ్రీనివాస్, మధు కృష్ణ, శ్రీనివాస్ కమల్,భుక్య రమేష్,సాయి పవన్ ,కుమారరావు,వెంకటరమణ,రమేష్,స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# మిని మేడారం జాతరకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- ఈనెల 28 నుంచి 31 వరకు జాతర నిర్వహణ
- గోదావరిఖనిలో జరిగే జాతర స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే , జిల్లా కలెక్టర్


**చర్చ,గోదావరిఖని** :గోదావరి ఒడ్డున జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే మక్కాన్ సింగ్, కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తో కలిసి గోదావరిఖని సమక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టంగా ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. సమ్మక్క సారలమ్మ జాతరకు అధిక సంఖ్యలో భక్తులు రానున్నారని, 8 నుంచి 10 లక్షల వరకు భక్తులు వస్తారని అంచనా వేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.
సింగరేణి సంస్థ దాదాపు 7 నుంచి 8 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ గోదావరిఖని జాతరకు అవసరమైన ఏర్పాట్లు చేసిందని అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా మరో 2 కోట్ల రూపాయలను జాతర కోసం ఖర్చు చేశామని అన్నారు. భక్తుల వాహనాలకు సంబంధించిన పార్కింగ్



నుంచి మళ్లీ తిరిగి వెళ్లే వరకు అవసరమైన ఏర్పాట్లు ప్రణాళిక బద్ధంగా చేశామని అన్నారు.జాతర నిర్వహణకు సంబంధించి సింగరేణి, ఎన్టిపిసి , మున్సిపాలిటీ అధికారులు సమన్వయంతో పని చేస్తూ జాతరను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జాతర సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు అదనపు కార్మికులను ఏర్పాటు చేశామని అన్నారు.గోదావరి నదిలో పుణ్యస్నానాలు చేసే వారికి అవసరమైన షవర్స్, మహిళలు బట్టలు మార్చుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జాతర జరుగు నాలుగు రోజులు వైద్య సిబ్బంది అవసరమైన మందులు తోపాటు మెడికల్ క్యాంపు ఏర్పాటు



చేస్తారని, గజ ఈత గాళ్లను అందుబాటులో పెట్టుకున్నామని అన్నారు.
ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతంలో ప్రతి ఇంటి నుంచి పెద్ద ఎత్తున సమ్మక్క సారలమ్మ జాతర జరుపుకుంటామని అన్నారు. ప్రజలకు మంచి ఆధ్యాత్మిక కేంద్రంగా సమ్మక్క సారలమ్మ జాతర అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ప్రస్తుతం బ్రహ్మాండమైన ఏర్పాట్లు చేశామని అన్నారు.జాతర నిర్వహణకు సంబంధించి కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకున్నామని , సీసీ కెమెరాలతో కూడిన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. గోలివాడ ప్రాంతంలో కూడ మూడు కోట్ల రూపాయలు ఖర్చు చేసి జాతరకు



ఏర్పాట్లు చేశామని ఎమ్మెల్యే తెలిపారు. 5 నుంచి 6 లక్షల మంది పైగా భక్తులు గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతరకు విచ్చేసి అమ్మవార్లను దర్శించుకుంటారని , మిని మేడారం గా గోదావరిఖని పేరుగాంచిందని ఎమ్మెల్యే తెలిపారు. జాతరలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి గోదావరి నదిలో పుణ్యస్నానం చేసి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అంతకు ముందు పాలకుర్తి మండలం ఈసల తక్కలపల్లి లోని సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సింగరేణి ఆర్జి వన్ జిఎం లలిత్ కుమార్, దేవదాయ శాఖ కమిషనర్ , గోదావరిఖని జాతర కమిటీ అధ్యక్షులు , మండల విద్యాశాఖ అధికారి విమల సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు పట్టణం డ కల్లూరు మండలం లో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్



**చర్చ, ఖమ్మం:**కల్లూరు మండలం- చెన్నూరు గ్రామం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం శుక్రవారం రోజున ప్రాజెక్ట్ డిఈ అధికారులు మరియు చెన్నూరు కాంగ్రెస్ నాయకులు, రైతులతో కలిసి ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం రోడ్డు కోసం ఏర్పాట్లనుడాక్టర్ మట్టా దయానంద్ పరిశీలించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం పొలాలు అందించిన రైతులకు ధన్యవాదములు తెలిపారు. రోడ్డు కోసం రైతులు నుండి ఇంకా కావలిసిన స్థలాలు గురించి నేరుగా రైతులతో మాట్లాడటం జరిగింది.కల్లూరు మున్సిపాలిటీలో ని శాంతి నగర్ కాలనీ ప్రజలను కలుసుకొని వారి సమస్యలు తెలుసుకున్నారు. గత ప్రభుత్వం పాలన లో అభివృద్ధి లో వెనకబడ్డ శాంతినగర్ కాలనీ ప్రజలకు సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం, అర్హులు గల లబ్ధిదారులు కు ఇందిరమ్మ ఇల్లు, విధి లైట్స్, మంచి నీటి సౌకర్యం అందిస్తామని తెలిపారు.


## శ్రీ సాయి విద్యానికేతన్ స్కూల్లో వసంత పంచమి వేడుకలు





**చర్చ భద్రాద్రి కొత్తగూడెం:**విద్యానగర్ లోని శ్రీ సాయి విద్యానికేతన్ స్కూల్, శుక్రవారం వసంత పంచమి శుభ సందర్భంగా వేద పండితులచే చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చిన్నారులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి , ఉపాధ్యాయ బృందం సమన్వయంతో నిర్వహించారు.

## వంటగదిలో దేవుడి ఫొటోలుంటే వాస్తు ప్రకారం ఏం చేయాలో తెలుసుకోండి



కొంతమంది వంట గదుల్లో కూడా దేవుడి ఫొటోలు పెడుతుంటారు. వాస్తు ప్రకారం అలా పెట్టొచ్చా? లేదా? అనే పూర్తి వివరాలను తెలుసుకుందాం. కొంతమందికి దేవుడి గది లేకపోవడం, ఈశాన్యం మూల ఎటువంటి సౌకర్యం ఉండకపోవడం జరుగుతుంటుంది. కొందరు ఈశాన్యం మూలన దేవుడి మందిరాన్ని ఏర్పాటు చేసుకుంటుంటారు. మరికొందరు మాత్రం వంటగదిలో పెట్టడం లాంటివి చేస్తుంటారు. కొన్ని ఇళ్లల్లో వంటగదిలోనే దేవుడి గది ఆనుకొని ఉంటుంది. అప్పుడు ఏం చేయాలనేది తెలుసుకుందాం.ఇంట్లో వంటగది అనేది తూర్పువైపు ఆగ్నేయంగా ఉండాలి.వంటగది ఇంటికి నాలుగో భాగం కంటే తక్కువగా ఉండాలి.వంటగదిని, దేవుడి గదిని వేరు చేడానికి మధ్యలో సన్నటి గోడ కట్టండి.లేదంటే రెండింటినీ వేరు చేస్తూ ఒక గుడ్డ లేదంటే కర్టెన్ పెట్టండి.సాధ్యమైనంత వరకు ఈశాన్యం మూలన దేవుడి మందిరం పెట్టి పూజించుకోండి.అపార్ట్ మెంట్ సంస్కృతి పెరిగిపోతుండటంతో చాలామంది వంటగదిలోనే చిన్న పూజా మందిరాన్ని ఏర్పాటు చేసుకుంటున్నారు.వంటగదిలో ఈశాన్యం మూల ఉండాలి.అయితే కొన్ని జాగ్రత్తలు మాత్రం తప్పనిసరిగా పాటించాలి.దేవుడి ఫొటోలను, విగ్రహాలను వంటగదిలో నేలమీద పెట్టొద్దుకనీసం ఒక బల్ల లేదంటే పీట వేసి గోడకు ఉన్న అల్మారాలోనే పెట్టాలి.పూజ చేసే సమయంలో ఉత్తర దిశ లేదంటే తూర్పు దిశ ఉండేలా చూసుకోవాలి.వంటగది అనగానే పొగ, జిడ్డు ఉంటాయి.దేవుడి ఫొటోలప అవి చేరకుండా నిత్యం శుభ్రం చేస్తుండాలి.స్టవ్ పైన దేవుడి ఫొటోలు పెట్టొద్దు. సింక్ పైన కూడా పెట్టొద్దు.వాస్తు ప్రకారం అది సరికాదు.ఎంగిలి పాత్రలు కడిగేచోట దేవుడు ఉండటం సరికాదు. దేవుడి ఫొటోల కింద లేదంటే పక్కన చెత్తబుట్ట లేకుండా చూసుకోవాలి.వంటగదిలోని పూజ చేసే స్థలంలోఅద్దం ఉండకూడదు.ప్రతికూలశక్తి ఆకర్షించి, సానుకూల శక్తిని పంపుతుంది.వంటగదిలో దేవుడిని ఉంచడం వల్ల వంట చేసేటప్పుడు సానుకూల ఆలోచనలు కలుగుతాయి.వంటగదిలో అన్నపూర్ణ దేవి ఫొటో పెట్టాలి.దీనివల్ల ఆ ఇంట్లో ధాన్యానికి లోటుండదు.వంటగదిలో మాంసాహారం వండుతుంటే దేవుడి ఫొటోలు ఉండటకపోవడం మంచిది.లేదంటే తెర ఏర్పాటు చేసుకోవాలి.

# నమ్మిన సిద్ధాంతం కోసం, దేశ ప్రజల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి సుభాష్ చంద్రబోస్

- చొప్పదండి ఎమ్మెల్యే,కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు మేడిపల్లి సత్యం



**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** స్వాతంత్ర సమరయోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు, అఖిల భారత జాతీయ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నగరంలోని సుభాష్ నగర్లో కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు మేడిపల్లి సత్యంతో పాటు కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశంతో పాటు పలువురు నేతలతో కలిసి సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు, అఖిలభారత కాంగ్రెస్ కు రెండుసార్లు అధ్యక్షుడిగా వ్యవహరించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించామని తెలిపారు. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా సాయుధ పోరాటం ద్వారా స్వాతంత్రం సిద్ధిస్తుందని నమ్మి ఆజాద్ హింద్ ఫౌజ్ సంస్థను స్థాపించారని, ఆంగ్లేయులు అనేకసార్లు జైల్లో నిర్బంధానికి గురిచేసి ఇబ్బందులు పెట్టినా నమ్మిన సిద్ధాంతం కోసం, ఈ దేశ ప్రజల కోసం అహర్నిశలు పోరాడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. వారి ఆశయాలను, వారి సిద్ధాంతాలను నేటి యువత పునికిపుచ్చుకోవాలని కోరారు. వారి ఆశ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు. జిల్లా కాంగ్రెస్ పక్షాన ఆ మహనీయుడికి ఘనంగా నివాళులర్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంధాలయ చైర్మన్ సత్తు మల్లేశం, చర్ల పద్మ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ఫ్యామిలీని టచ్ చేసే దమ్ము కాంగ్రెస్ కు లేనేలేదు

- చేతులు ముడుచుకుని కూర్చున్న అసమర్ధ ప్రభుత్వం కాంగ్రెస్
- ముడుపులు దండుకునేందుకు విచారణ పేరుతో సాగదీతలు
- ఫోన్ ట్యాపింగ్ జరిగిందనడానికి ఆధారాలన్నీ ఉన్నాయి
- పోలీసులే విచారణ సందర్భంగా నాకు ఆధారాలు, సాక్షాలు చూపారు
- అయినా కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదు
- మంది కొంపలు ముంచిన కేటీఆర్ వ్యక్తిత్వ హననం గురించి మాట్లాడటమా
- మా కార్యకర్తలను కొట్టి హింసించి అడుగడుగునా వేధించిన దృశ్యాలు ఇంకా నా కళ్లముందే కన్పిస్తున్నాయి
- నాడు కేటీఆర్ చేసిన అరాచకాలు గుర్తుకొస్తే మా రక్తం మరుగుతోంది
- మేం అధికారంలోకి వచ్చి ఉంటే కేసీఆర్ కుటుంబానికి గుణపాఠం చెప్పే వాళ్లం
- రేవంత్ రెడ్డికి పౌరుషం లేదు చేవ చచ్చిపోయింది
- అధికారంలో ఉంటూ కోట్లు దండుకోవడంపైనా కాంగ్రెస్ నేతలు బిజీగా ఉన్నారు
- కనీసం సిట్ అధికారులకైనా స్వేచ్ఛనివ్వండి
- వాళ్లపై జులుం ప్రదర్శిస్తే విచారణ నుండి తప్పుకునే ప్రమాదముంది
- బీజేపీ అధికారంలోకి వచ్చాక కేసీఆర్ కుటుంబ అవినీతి, అరాచకాలపై చర్యలు తప్పవు
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు
- కేటీఆర్ అరాచకాలపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి



**చర్చ:-కరీంనగర్ బ్యూరో :**ఫోన్ ట్యాపింగ్ తోపాటు అనేక అవినీతి, అక్రమాలు, అరాచకాలకు పాల్పడినప్పటికీ కేసీఆర్ కుటుంబాన్ని టచ్ చేసే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి లేనేలేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పౌరుషం లేదని, చేతులు ముడుచుకుని కూర్చున్న అసమర్ధ ప్రభుత్వమని మండిపడ్డారు. ఢిల్లీకి ముడుపులు కోసమే ఫోన్ ట్యాపింగ్ విచారణ పేరుతో సాగదీస్తున్నారని అన్నారు. విచారణ పేరుతో హడావుడి చేసినప్పుడల్లా ఫాంహౌజ్ నుండి ఏఐసీసీకి ముడుపులు వెళుతున్నాయని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ జరిగిందనడానికి అన్ని ఆధారాలు, సాక్షాలు పోలీసుల వద్ద ఉన్నాయని, తనను విచారణకు పిలిచిన సమయంలో ఆ ఆధారాలను, సాక్షాలను సైతం చూపించారని తెలిపారు. జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేసినట్లు తేలిందన్నారు. అయినా కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. ఈరోజు కరీంనగర్ లో మీడియాతో మాట్లాడిన బండి సంజయ్ ఫోన్ ట్యాపింగ్ పై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుతోపాటు కేటీఆర్ అరాచకాలను వివరిస్తూ తీవ్రస్థాయిలో స్పందించారు. ఏమన్నారంటే...

ఫోన్ ట్యాపింగ్ పై సిట్ విచారణ టీవీ సీరియల్ ను మించి ఆది అంతం లేకుండా కొనసాగుతూనే ఉంది. కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేకపోతున్నారు. సిట్ అధికారులకు స్వేచ్ఛ ఇవ్వడం లేదు. ప్రభుత్వంలో కొందరు పెద్దలు ఆదేశాలకు అనుగుణంగానే విచారణ చేస్తున్నారు. నిజానికి సిట్ అధికారులు సమర్ధులు, నిజాయితీపరులు. కానీ వాళ్లపై ప్రభుత్వం జులుం ప్రదర్శిస్తోంది. ఆ పెద్దలు ఎవరిని పిలవమని అడిగితే వాళ్లనే పిలిచి విచారణ చేస్తున్నారు.నేనడుగుతున్నా.. కేటీఆర్ ను ఎందుకు విచారణకు పిలిచారు ఆయన ఫోన్ ట్యాపింగ్ చేయించినందుకు పిలిచారా లేక ఆయన ఫోన్ కూడా ట్యాప్ అయ్యిందని చెప్పడానికి పిలిచారా

సిరిసిల్ల కేంద్రంగా వార్ రూంను ఏర్పాటు చేసి ఫోన్ ట్యాపింగ్ చేశారని నేను చాలా సార్లు చెప్పిన. యువరాజు కేటీఆర్ ఆడిందే ఆటగా ఫోన్ ట్యాపింగ్ చేయించి పాలనను కొనసాగించారు. బ్రిటీష్ పాలన తరహాలో పాలన చేశారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా రూ.వేల కోట్ల లావాదేవీలు జరిగాయి. రియల్ ఎస్టేట్ బిల్డర్లు, వ్యాపారులను, సినీ నటులను బెదిరించి కోట్లు దండుకున్నారు. బెదిరించి బీఆరస్ పార్టీకి ఎలక్ట్రోరల్ బాండ్స్ కొనుగోలు చేయించారు. నా ఫోన్లను, ప్రస్తుత సీఎం, మంత్రుల ఫోన్లతోపాటు జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. కేసీఆర్ కుటుంబమే ఇదంతా చేసింది. అసలు కారకులైన వాళ్లను సాక్షిగా పిలిచి విచారణ పేరుతో వాంగ్మూలం నమోదు చేయడమేంటి

రెండేళ్ల విచారణలో సిట్ సాధించిందేమిటి ఒక్క రాజకీయ నాయకుడినైనా అరెస్ట్ చేశారా ఎన్ని ఆస్తులు జప్తు చేశారు ఎంత మందిపై చర్యలు తీసుకున్నారు... స్వయంగా కేసీఆర్ కూతురే తన ఫోన్ ట్యాప్ చేశారని చెప్పారు. మాజీమంత్రి హరీష్ రావు ఆ టైంలో ఏడాదిపాటు ఫోన్ కూడా వాడలేదు. ఇన్ని సాక్షాలు, ఆధారాలున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? ఎందుకు అరెస్ట్ చేయడం లేదు కేసీఆర్ పాలనలో సామాన్యులు మొదలు భిక్షాటన చేసే వ్యక్తులు కూడా ఫోన్ ఉన్నా వాట్సప్ కాల్ లో తప్ప నార్మల్ కాల్ మాట్లాడలేని పరిస్థితి తీసుకొచ్చారు. ఇంత దారుణానికి దొంగలను పిలిచి 'మీ ఫోన్ ట్యాప్ చేశారా'అని విచారణకు పిలవడం ఏందిఅసలు కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేసే దమ్ము ఈ ప్రభుత్వానికి లేదు. ఫోన్ ట్యాపింగ్ పేరుతో టైంపాస్ విచారణ చేస్తున్నారు. సిట్ అధికారులు మంచి అధికారులు. వాళ్లకు స్వేచ్ఛనిచ్చి విచారణ జరిగేలా చూడాలి. అట్లా కాకుండా ప్రభుత్వ వ్యవహారశైలికి విసిగిపోయి సిట్ నుండి తప్పుకునే ప్రమాదముంది. నన్ను సిట్ విచారణకు పిలిచి 6 నెలలైంది. మావోయిస్టు జాబితాలో నా నెంబర్ ఉంచి ఫోన్ ట్యాప్ చేశారని పోలీసులే చెప్పారు. ఆధారాలు కూడా నాకు చూపించారు. అంతెందుకు సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆయనే చెప్పారు కదా సీఎం స్థాయి వ్యక్తి ఆధారాల్లేకుండా మాట్లాడరు కదా అయినా ఇంతవరకు చర్యలు తీసుకోలేదు ఇదంతా డ్రామా. విచారణకు పిలిచినప్పుడల్లా ఏఐసీసీకి ఎక్కువ ముడుపులు అందుతున్నాయోమో. ఏఐసీసీకి, ఫాంహౌజ్ కు మధ్య పూర్తి డీల్ కుదరకపోవడంతోనే విచారణ పేరుతో డ్రామాలాడుతున్నారు. జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేస్తే చర్యలు తీసుకోకపోతే ఇక సామాన్యుల పరిస్థితి ఏంది వాళ్లు ఎవరికి చెప్పుకోవాలి ఇకనైనా కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉంటే అరెస్టుల పర్వం కొనసాగించండి. తప్పు చేసిన రాజకీయ నాయకులను, అధికారులను అరెస్ట్ చేయండి. అప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వంపట్ల ప్రజలకు నమ్మకం ఏర్పడతది. లోపాయికారీ ఒప్పందాలతో డ్రామాలు చేస్తే నమ్మేంతటి పిచ్చోళ్లు ఎవరూ లేరు. మళ్లీ చెబుతున్నా...కేసీఆర్ కుటుంబ అవినీతి, అరాచకాలపై చర్యలు తీసుకునే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు. ఇయాళ కేటీఆర్ ఫోన్ ట్యాపింగ్ దొంగ. సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ చేయించింది కేటీఆరే. ఆ దొంగే నీతులు చెబితే నమ్మే పరిస్థితుల్లో నేను లేను. మంది కొంపలు ముంచి వ్యక్తిత్వ హననం గురించి మాట్లాడతారా కేటీఆర్ చేసిన అరాచకాలు ఇంకా మా కళ్ల ముందు కన్పిస్తున్నాయి. ఈ సర్కార్ కు చేతగాదు. బీజేపీని ఆశీర్వదించి అధికారం అప్పగిస్తే కేసీఆర్ కుటుంబానికి చుక్కలు చూపేవాళ్లం. దారుణాలు, అక్రుత్యాలు చేసే వాళ్లకు సొసైటీలో ఏ విధమైన గుణపాఠం చెప్పేవాళ్లమో చూపేవాళ్లం. ఈ ముఖ్యమంత్రికి దమ్ము లేదు. చేతగాదు, కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేసే ఆలోచనే లేదు. కాంప్రమైజ్ పొలిటిక్స్ మాత్రమే చేస్తున్నరు. అసలు రేవంత్ రెడ్డికి పౌరుషమే లేదు. డ్రోన్ ఎగరేశారని అరెస్ట్ చేసి బిడ్డ పెళ్లికి కూడా వెళ్లకుండా చేసినా... వాళ్లపై చర్యలు తీసుకోవడం లేదంటే.. ఆయనకు చేతగావడం లేదు. మా రక్తం మరుగుతోంది. మా కార్యకర్తలపై అడుగడుగునా లాఠీఛార్జ్ చేసి కేసులు వేధించిన దృశ్యాలు మా కళ్లముందు కన్పిస్తున్నాయి. మేం అధికారంలోకి వచ్చి ఉంటే ఒక్కో లాఠీ దెబ్బకు ఒక్కో గుణపాఠం చెప్పేవాళ్లం.ఫోన్ ట్యాపింగ్ చేసి దేశ భద్రత కోసమేనని చెప్పడానికి సిగ్గు లేదా మావోయిస్టు జాబితాలో రేవంత్ రెడ్డితోపాటు నా పేరు, జడ్జీల పేర్లు పెట్టారు. మీ అక్రమ దందా కోసం సినిమా నటులను, వ్యాపారుల, రియల్ ఎస్టేట్ వ్యాపారుల పేర్లు పెడతారా దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలోనే ఫోన్ ట్యాపింగ్ పేరుతో జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేసి ఇంకా సిగ్గు లేకుండా దేశ భద్రత అని తప్పించుకోవాలని చూస్తున్నారా కేటీఆర్ ఇచ్చిన స్టేట్ మెంట్ ను వాంగ్మూలం గా భావించి పూర్తిస్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి.కేసీఆర్ కుటుంబాన్ని టచ్ చేసే దమ్ము రేవంత్ రెడ్డి సర్కార్ కు లేదు. సాక్షాత్తు సీఎంను పట్టుకుని ఎడమ చేతి చెప్పుతో కొట్టాలని ఉందని అంటున్నా కాంగ్రెసోళ్లకు పౌరుషం లేదు. అధికారం ఉంది కదా..అని కోట్లు దండుకోవడంపై దృష్టి పెట్టారు.ఫోన్ ట్యాపింగ్ సహా కేసీఆర్ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవడం మాకు చేతగాదని, అసమర్థులమని, చేవ చచ్చినోళ్లమని కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకుని సీబీఐ విచారణ జరపాలని కేంద్రానికి లేఖ రాస్తే అప్పుడు కేంద్రం చర్యలు తీసుకునేందుకు సిద్ధం.

# రోడ్డు భద్రత అందరి బాధ్యత

## -పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్







**చర్చ,బూర్గంపహాడ్:**జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినకార్యక్రమంలో భాగంగా ఈరోజు సారపాక ఐటిసి లారీ యార్డు నందు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రత ప్రతిఒక్కరి బాధ్యత అని, రోడ్డు నిబంధనలు వాహనదారులు తుచ తప్పకుండాపాటించాలని పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్ అన్నారు. ఈ అవగాహన సదస్సుకు ముఖ్యఅ తిధిగా పాల్గొన్న డీఎస్పీ సతీష్ కుమార్, భద్రాచలం మోటార్ వెహి కల్ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్యతో కలిసి మాట్లాడారు. వాహనదారులు వాహనాలు నడిపినప్పుడు రోడ్డుపైన ఉండే ప్రతి ఒక్కరి రక్షణ బాధ్యతగా వాహనాలు నడవాలని సూచించారు. వాహనాలపై స్వీయ నియంత్రణ అవసరమని, ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా బూర్గంపహాడ్ పీహెచ్ సి డాక్టర్ నిసార్ అంజుమ్ గారు మాటాడుతూ రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు చేయాల్సిన సిపిఆర్ మరియు గోల్డెన్ అవర్ గురించి వివరించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధ్యతగా 108కి ఫోన్ చేయడంతో పాటు 100కు సమాచారం అందించి అవసరమైతే గాయపడిన వారిని ఆసుపత్రికి తీసుకువెళ్లేలా చూడాలన్నారు. ఇంటి నుంచి బయటకు వచ్చామంటే మనకు ఒక కుటుంబం ఉందని జాగ్రత్త పడుతూ వాహనం నడపాలని గుర్తుచేశారు. అవగాహన సదస్సులో ఎస్సైలు మేడ ప్రసాద్, నాగభిక్షం, దేవ్ సింగ్, సర్పంచ్ కిషోర్నాయక్, ఐటీసీ సిఎసమనీష్ శర్మ,ఉపసర్పంచ్ కన్నెదారి రమేష్, కార్యదర్శి కంది మహేష్, వాహనదారులు పాల్గొన్నారు.

# తెలంగాణ చూపంతా కరీంనగర్ కార్పొరేషన్ వైపే..

- మేయర్ పదవిని కైవసం చేసుకోవడమే బీజేపీ లక్ష్యం
- గెలిచే చోట పాతవాళ్లకే టిక్కెట్లు ఇస్తాం
- బీజేపీలోకి వచ్చేందుకు కాంగ్రెస్, బీఆరస్ నేతలు రెడీగా ఉన్నారు
- కలిసికట్టుగా పనిచేద్దాం కాషాయ జెండా ఎగరేద్దాం
- పార్టీ నేతల సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కామెంట్స్
- కేంద్ర మంత్రి సమక్షంలో 24వ డివిజన్ మాజీ కార్పొరేటర్ సత్యనారాయణరెడ్డి చేరిక
- 46వ డివిజన్ కు చెందిన పలువురు నేతలు బీజేపీలో చేరిక






**చర్చ :-కరీంనగర్ బ్యూరో :**కరీంనగర్ కార్పొరేషన్ స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకుంటుందా లేదా అనే దానిపై రాష్ట్రమంతా ఆసక్తిగా ఎదురు చూస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈసారి బీజేపీకి మంచి వాతా వరణం ఉందని, కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పదవిని కైవసం చేసుకోవడమే లక్ష్యమని చెప్పారు. కాంగ్రెస్, బీఆర?స్ పార్టీలకు చెందిన నేతలు పెద్ద ఎత్తున బీజేపీలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. వారిని సాదరంగా ఆహ్వానిం చడంతోపాటు కలిసికట్టుగా పనిచేసి కార్పొరేషన్ పై కాషాయ జెండాను ఎగరేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గెలిచే అవకాశమున్న చోట పార్టీ కార్యకర్తలకే టిక్కెట్లు ఇస్తామని పునరు ద్ఘాటించారు. ఈరోజు కరీంనగర్ లోని ఈఎన్ గార్డెన్స్ లో బీజేపీ నేతల సమావేశం జరిగింది. 24వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఒంటెల సత్యనారాయణరెడ్డి తన అనుచరులతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. అట్లాగే 56వ డివిజన్ మాజీ కార్పొరేటర్ తాటి ప్రభా వతి తన అనుచరులతో కలిసి సంజయ్ సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు. అనంతరం జరిగిన బీజేపీ ముఖ్య నాయకుల సమావేశానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిషా ్ణరెడ్డి, మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, మాజీ మేయ ర్లు సునీల్ రావు, డి. శంకర్, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లరమేశ్, సీనియర్ నేతలు ఓదేలు, వాసాల రమేశ్, రాజేంద్రప్రసాద్, డాక్టర్ పుల్లెల పవన్, బోయినిపల్లి ప్రవీణ్, గుజ్జ క్రిష్ణ తదిత రులు పాల్గొన్నారు. ఈ సదర్భంగా సమావేశానికి హాజరైన నాయకులను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడుతూ "బీజేపీలో పార్టీ నిర్ణయమే ఫైనల్. పార్టీ కంటే పెద్దోళ్లు ఎవరూ లేరు. ఎవరున్నా లేకున్నా పార్టీ కొనసాగుతుంది. గతంలో ఇద ్దరు ఎంపీలు మాత్రమే ఉండే. ఇప్పుడు వరుసగా 3సార్లు అధి కారంలో కొనసాగుతోంది."అని చెప్పారు. దేశాన్ని ఏలిన కాం గ్రెస్ పార్టీ వారసత్వ కుటుంబ రాజకీయాలతో దేశాన్ని కుంటుపడేసిందన్నారు. అట్లాంటి కాంగ్రెస్ పార్టీని ఈ దేశంలో లేకుండా చేయడమే లక్ష్యంగా మోదీ నాయకత్వంలో కాంగ్రెస్ ముక్త్ భారత్ నినాదంతో కసితో పనిచేస్తున్నామని చెప్పారు.

"కాంగ్రెస్ పార్టీ మూడు రాష్ట్రాలకే పరిమితమైంది. తెలం గాణలో బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా కసితో పని చేస్తున్న జిల్లాల్లో కరీంనగర్ అగ్రస్థానంలో ఉంది. ప్రజా సంగ్రామ యాత్ర సక్సెస్ లో కరీంనగర్ జిల్లా కార్యకర్తల భాగస్వామ్యం చాలా ఎక్కువ. కరీంనగర్ కార్యకర్తల సహ కారంవల్లే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా సక్సెస్ అయిన. ఈ నేపథ్యంలో కరీంనగర్ కార్పొరేషన్ స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకుంటుందా లేదా అనే దానిపై రాష్ట్రమంతా ఎదురు చూస్తోంది"అని పేర్కొన్నారు. "బీజేపీకి అద్భుతమైన మంచి వాతావరణం ఉంది. ఇతర పార్టీల నుండి పెద్ద ఎత్తున నాయ కులు రావడానికి సద్ధంగా ఉన్నారు. వాళ్లను రానీయకుండా కొందరు అడ్డుకోవాలనుకుంటున్నారు. ఇది సరికాదు. కరీంనగర్ మేయర్ సీటును బీజేపీ కైవసం చేసుకోవాలంటే... అందరం కలిసి పనిచేయాలి"అని కోరారు. కరీంనగర్ మేయర్ సీటును కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని, అందుకోసం దేనికైనా తెగించడానికి సిద్దపడదామని చెప్పారు. ఎన్నడూ లేనివిధంగా కార్పొరేషన్ ఎన్నికల్లో టిక్కెట్ల కోసం తాకిడి ఎక్కువగా ఉందని, ఒక్కో డివిజన్ కు 20 మందికిపైగా టిక్కెట్ ఆశిస్తున్నారని చెప్పారు. గెలిచే అవకాశమున్న చోట పాత కార్యకర్తలకే తప్పనిసరిగా టిక్కెట్లు ఇస్తామని, కష్టపడినా గెలిచే అవకాశం లేనిచోట ప్రత్యామ్నాయం చూస్తామని తెలి పారు. వివిధ సర్వే నివేదికల ఆధారంగానే టిక్కెట్లు ఇస్తామని, టిక్కెట్లు రానివారిని సముదాయించాల్సిన బాధ్యత జోన్ అధ్య క్షులు, పార్టీ నేతలపైనే ఉందని చెప్పారు. "వివిధ పార్టీలకు చెం దిన నేతలు బీజేపీలోకి వచ్చినా వాళ్లకే టిక్కెట్లు గ్యారంటీగా ఇస్తామనే అవకాశమే లేదు. అంతిమంగా సర్వే నివేదికల ఆధా రంగానే టిక్కెట్లు కేటాయింపు ఉంటుంది"అని స్పష్టం చేశారు.

# హైకోర్టుకు చేరిన రామగుండం కార్పొరేషన్ ఎన్నికల పంచాయితీ

- శాస్త్రీయ డేటా,సమగ్ర విశ్లేషణ లేకుండా 50 డివిజన్లను 60 డివిజన్లుగా విభజించారంటూ హైకోర్టు లో పిటిషన్ దాఖలు చేసిన గోదావరిఖని చెందిన మేకల శ్రీదర్ యాదవ్.
- వార్డుల విభజన అభ్యంతరాలపై 7 రోజుల్లో నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు కీలక ఆదేశాలు.





[3183]

IN THE HIGH COURT FOR THE STATE OF TELANGANA
AT HYDERABAD

THURSDAY, THE TWENTY SECOND DAY OF JANUARY
TWO THOUSAND AND TWENTY SIX

:PRESENT:
THE HONOURABLE SRI JUSTICE B.VIJAYSEN REDDY

WRIT PETITION NO: 1991 OF 2026

Between:

Mekala Sridhar Yadav, S/o Mekala Komuraiah Yadav,

...Petitioner

AND

1. The State of Telangana, Rep by its Principal Secretary, MA & UD, Secretariat Building, Hyderabad, Telangana - 500022.
2. The Secretary, State Election Commission, AC Guards, Hyderabad.
3. The Commissioner and Director of Municipal Administration, Hyderabad.
4. The District Collector, Peddapally District, Telangana State.
5. The Commissioner, Ramagundam Municipal Corporation, Peddapally District.

...Respondents

Petition under Article 226 of the Constitution of India praying that in the circumstances stated in the affidavit filed therewith, the High Court may be pleased to issue a Writ or Direction or an Order more particularly one in the nature of Mandamus declaring that the impugned notification dated 21.06.2025 in GO.MS No.145 with regard to the Division of Ramagundam Municipal Administration into 60 wards issued by the Commissioner and Director of Municipal Administration Hyderabad (R-3) and related final Draft voters list dated 01.01.2026 as illegal, arbitrary and contrary to the settled principles of law and consequently direct the Commissioner and Director of Municipal Administration Hyderabad (R-3) to re-issue the fresh and corrected Division of Ramagundam Municipal Administration and to direct the Commissioner, Ramagundam Municipal Corporation, Peddapally District (R-5) to re-issue the fresh voters list accordingly.

IA NO: 1 OF 2026

Petition under Section 151 of CPC praying that in the circumstances stated in the affidavit filed in support of the writ petition, the High Court may be pleased to stay further steps towards municipal elections based on the impugned notification dated

తరం హైకోర్టు మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ను గతంలో ఉన్న 50 వార్డుల నుంచి 60 వార్డులుగా విభజించడంలో పలు వ్యత్యాసాలు ఉన్నాయని పిటిషనర్ చేసిన ఆరోపణలపై స్పందించింది. ఈ నేపథ్యంలో, పిటిషనర్ జనవరి 6న ఇచ్చిన ప్రతినిధ్యాన్ని పరిశీ లించాలని హైకోర్టు ఆదేశించింది. వార్డుల విభ జనలో ఉన్న లోపాలు, వ్యత్యాసాలపై పిటిష నర్కు వ్యక్తిగతంగా వాదనలు వినిపించే అవకాశం కల్పించి, చట్టప్రకారం నిర్ణయం




**చర్చ,గోదావరిఖని:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ వార్డుల విభజన వ్యవహారంపై తెలంగాణ హైకోర్టు కీలక మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. శాస్త్రీయ డేటా, సమగ్ర విశ్లేషణ లేకుండానే 50 వార్డుల నుంచి 60 వార్డులుగా విభజించారంటూ దాఖలైన పిటిషన్?పై హైకోర్టు స్పందించింది. ఈ మేరకు గోద ావరిఖని చెందిన మేకల శ్రీధర్ యాదవ్ దాఖ లు చేసిన రిట్ పిటిషన్ నెం.19 91/2026పై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. గౌరవ న్యాయమూర్తి బి. విజయసేన్ రెడ్డి ఈ కేసును విచారించారు. పిటిషనర్ తరఫున న్యాయ వాది స్మితా పరిమళ పరిగి వాదనలు వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మున్సి పల్ అడ్మినిస్ట్రేషన్ జీపీ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ తరఫున న్యాయవాది పీ. సుధాకర్, రామ గుండం మున్సిపల్ కార్పొరేషన్ తరఫున పుట్ట కృష్ణారెడ్డి వాదనలు వినిపించారు. 7 రోజుల్లో అభ్యంతరాల పరిశీలనవాదనలు విన్న అనం తీసుకోవాలని కమిషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, జిల్లా కలెక్టర్, రామ గుండం మున్సిపల్ కమిషనర్లను ఆదేశి ంచిం ది. ఈ ప్రక్రియను కోర్టు ఉత్తర్వుల ప్రతిని అం దుకున్న తేదీ నుంచి ఏడు రోజుల్లో పూర్తి చేయాలని స్పష్టం చేసింది. ఎన్నికలపై స్పష్టత లేదుమున్సిపల్ ఎన్నికల నిర్వహణపై ప్రస్తుతం ఎలాంటి తుది ఆదేశాలు ఇవ్వలేదని కోర్టు స్పష్టం చేసింది. అయితే వార్డుల విభజన, ఓటర్ల జాబితాపై తలెత్తిన వివాదాలకు త్వరి తగతిన పరిష్కారం చూపాలని అధికార యం త్రాంగాన్ని ఆదేశించింది. ఈ కేసును తదుపరి విచారణకు ఫిబ్రవరి 12 కు వాయిదా వేసింది. రామగుండం కార్పొరేషన్ రాజకీయ వర్గాల్లో ఈ తీర్పు చర్చనీయాంశంగా మారింది.

వార్డుల పునర్విభజనపై కోర్టు ఆదేశాలు మున్సిపల్ ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# రంజాన్ మాసంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**ఫిబ్రవరి 18వ తేదీ నుండి ప్రారంభమయ్యే పవిత్ర రంజాన్ మాసాన్ని దృష్టిలో ఉంచుకొని, జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికా రులు పరస్పర సమన్వయంతో పనిచేసి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికా రులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధ్యక్షతన రంజాన్ మాసంలో చేపట్టవలసిన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమా వేశంలో వివిధ శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని మసీదుల పరిసరాల్లో పారిశుద్ధ్య కార్యక్ర మాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, మసీదు ఆవ రణల్లో ఉన్న పిచ్చి మొక్కలు, చెత్తను తొలగించి పరిశుభ్రతను కాపాడాలని సరఫరా నాణ్యతను మెరుగుపర్చేందుకు బావులు, నీటి ట్యాంకులను శుభ్రపరచి బ్లీచింగ్ పౌడర్ వినియోగించాలని సూచించారు. రంజాన్ మాసంలో ప్రార్థన సమయాలను దృష్టిలో ఉంచుకొని రెండు పూటలా త్రాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశి ంచారు. ప్రార్థన సమయాల్లో విద్యుత్ అంతరాయం కలగ కుండా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రతి మసీదు పరిధిలోని లైన్మన్ ఫోన్ నంబర్లను మసీదు పెద్దలకు అందుబాటులో ఉంచాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ప్రార్థనా మందిరాల వద్ద అత్యవసర పరిస్థితుల కోసం అంబులెన్సులు అందుబాటులో ఉండే విధంగా పర్యవేక్షణ చేపట్టాలని వైద్య ఆరోగ్య శాఖ అధికా రులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే ప్రార్థనా మందిరాల వద్ద శాంతిభద్రతలు కాపాడేందుకు అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని పోలీస్ శాఖ అధికారులకు సూచించారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని పాలు తదితర నిత్యావసర వస్తువులు సరిపడా అందుబాటులో ఉం డేలా డైరీ అభివృద్ధి శాఖ అధికారులతో సమన్వయం చేసి తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే జిల్లాలో ఉన్న అన్ని మసీదులు, వాటి మత పెద్దల పూర్తి వివరాలను సంబంధిత శాఖలు సమర్పించాలని కోరారు. రంజాన్ మాసం సందర్భంగా ప్రజలు అవసరమైన వస్తువులు కొనుగోలు చేయడంలో ఇబ్బందులు కలగకుండా దుకాణాలు ఎక్కువ సమయం తెరిచి ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ అధికారులకు సూచించారు. ప్రశాంతమైన వాతావ రణంలో, సామరస్యంతో ప్రజలందరూ ఆనందంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సంజీవరావు, కార్మిక శాఖ అధికారి షర్ఫుద్దీన్, పోలీస్ శాఖ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు,జిల్లా అదనపు వైద్య అధికారి, కొత్తగూడెం పాల్వంచ ఇల్లందు మణుగూరు మున్సిపల్ కమిషనర్లు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ చేయడంలో మీసేవ కేంద్రాలు కీలక పాత్ర పోషించాలి

: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో చేరువ కావడంలో మీసేవ కేంద్రాలు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్?లో నిర్వహించిన కార్యక్రమంలో మెగా ఆధార్ క్యాంపుల ద్వారా ప్రజలకు విశేష సేవలు అందించిన మీసేవ కేంద్ర నిర్వాహకులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలవ్వాలంటే ప్రజలకు అవ సరమైన ఆదాయ, కుల, జనన--మరణ ధృవీకరణ పత్రాలు, నివాస ధృవీకరణ పత్రాలు తదితర ముఖ్యమైన సర్టిఫికెట్ల జారీ ప్రక్రియ వేగవంతంగా జరగాలని అన్నారు. అలాగే విద్యార్థులకు స్కాలర్షిప్?ల మంజూరు, వివిధ ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తుల స్వీకరణ, ఆధార్ సంబంధిత సేవలు వంటి అంశాల్లో మీసేవ కేంద్రాలు ప్రజలకు మొదటి సంప్రదింపు కేంద్రాలుగా పనిచేస్తున్నాయని తెలిపారు.

ప్రజలు వివిధ అవసరాల కోసం మీసేవ కేంద్రాలకు వస్తున్న నేపథ్యంలో, కేంద్ర నిర్వాహకులు పూర్తి అవగాహనతో సేవలు అందించడంతో పాటు, అవసరమైన పత్రాలు, విధానాలు, గడువులు తదితర అంశాలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ సేవల్లో పారదర్శకత, వేగవంతమైన సేవల అందజేత లక్ష్యంగా మీసేవ వ్యవస్థ పనిచేయాలని, ప్రజల సమస్యలను సానుకూలంగా పరిష్కరించే దిశగా నిర్వాహకులు కృషి చేయాలని అన్నారు.

మెగా ఆధార్ క్యాంపుల నిర్వహణ ద్వారా వేలాది మందికి ఆధార్ నమోదు, సవరణ సేవలు అందించడం అభినం దనీయమని పేర్కొంటూ, ఇదే విధంగా భవిష్యత్తులో కూడా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ మీసేవ కేంద్ర నిర్వాహకులను కోరారు. ప్రభుత్వ--ప్రజల మధ్య వారధిగా మీసేవ కేంద్రాలు పనిచేస్తూ, సంక్షేమ పథకాల విజయవంతమైన అమలుకు తోడ్పడాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరరావు, టి జి టి ఎస్ కృష్ణ మూర్తి, మీసేవ కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగళ్ళ నిర్వహణతో అదనపు ఆదాయం





**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** వార సంత (అంగడి)ల నిర్వహణతో గ్రామపంచాయతీలకు అదనపు ఆదాయం సమకూరుతుందని మాన కొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనా రాయణ అన్నారు. మానకొండూరు మండలం రంగపేట గ్రామంలోని సీడ్ ప్రాసెసింగ్ ప్లాంటు సమీపంలో శుక్రవారం పశువుల వారసంతను ఆయన ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ పంచాయతీలకు అదనపు ఆదాయం సమకూర్చే మార్గాలను అన్వేషిం చాలని, సర్పంచులు వారసంతల నిర్వహణపై దృష్టి సాధించాలని ఆయన కోరారు. వారసంతలో పశువులు, మేకలు, గొర్రెలు, కోళ్ల క్రయవిక్రయాలు జరుపుకోవడానికి అను గుణంగా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికా రులకు సూచించారు. వారసంతల వల్ల అమ్మ కం, కొనుగోలుదారులకు మేలు జరుగు తుం దని ఆయన పేర్కొన్నారు. వారసంతను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

## సత్తుపల్లిమైనారిటీగురుకులంలో అడ్మిషన్లు ప్రారంభించి పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే మట్ట రాగమయి





చర్చ, సత్తుపల్లి:సత్తుపల్లి పట్టణంలోని స్థానిక గుడిపాడు రోడ్లో గల తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైనది. అడ్మిషన్లు 2026- 27 విద్యా సంవత్సరానికి గాను ఐదవ తరగతి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ మరియు బైపీసీ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు ఆన్లైన్ ప్రక్రియ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మె ల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దం పతులు హాజరైనారు.కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మరియు క్రిస్టియన్ మైనారిటీ పేద వర్గాల వారిని దృష్టిలో ఉంచుకొని వారి అభ్యున్నతి కొరకు మైనారిటీ గురుకుల పాఠశాలలనుఅంకితభావంతోనడిపిస్తుంది అని తెలిపారు.అందుకనిఈసొసైటీలో విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలుఖర్చుచేస్తుందనితెలిపారు.ఈ అవకాశాన్ని మైనారిటీలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అంతేకాకుండా ఈ సంస్థలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల నిరంతరసేవ ( పశంసనీయమైనదని తెలిపారు. దానికితా ర్కాణం విద్యార్థుల ప్రతిభే అని దానికి ప్రత్యక్ష ఉదాహరణ మన స్కూల్ మరియు కాలేజీ ప్రిన్సిపాల్ కత్తి వెంకటరామయ్య అని తెలిపి ప్రత్యేకంగా ఆయనను అభినందించారు. అలాగే మన సత్తుపల్లి లో ఉన్న ఈ మైనారిటీ గురుకులంలో ప్రతిపేదమైనారిటీవి ద్యార్థులుఅడ్మిషన్లుతీసుకోవాలన్నారు.అలాగే నేటి రోజుల్లో ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు ఆకాశం వైపు చూస్తున్నాయని అయినాప్రభుత్వం ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్నప్పుడు వాటిని సద్విని యోగం చేసుకోవాలని హితవు పలికారు.అలాగే తాను చదివే రోజుల్లో ఇన్ని సౌకర్యాలు లేవన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభించారు. ఇంకా ఈ కార్యక్రమానికి హాజరైన విశిష్ట అతిథి ఖమ్మం జిల్లా మైనారిటీ విద్యాసంస్థల ప్రాంతీయ సమన్వయ అధికారిణి అరుణకుమారి 2026- 27 అడ్మిషన్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్ ఎల్ సి మాట్లాడుతూ దేశంలోనే తలమానికంగా మన గురుకులాలు ఉన్నాయని చరిత్ర తెలుపు తుందని అందుకు ఉదాహరణగా బీహార్ లోని నలంద విశ్వవిద్యాలయం అని, ఎంతో మంది విదేశీయులు అక్కడ చదువుకొని గొప్పవారిగా రాణించారని ఆ స్పూర్తితోనే మన రాష్ట్రంలో గురుకులాల వ్యవస్థ ఏర్పాటు చేయబడిందని వాటిని సద్వినియోగ పరుచుకోవాలని ప్రతి ఒక్క పేద ముస్లిం విద్యార్థి చదువుకొని వారి భవిష్యత్తుకు రాచబాట వేసుకోవాలని తెలుపుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు వసతి భోజనం, పుస్తకాలు, బట్టలు మొదలైన సౌకర్యాలు ఉచితంగా కల్పిస్తుందని తెలిపారు. తమ విద్యార్థులకు ప్రపంచాన్ని పరిచయం చేసే ఇంగ్లీష్ మీడియంలోనే విద్యా బోధన ఉంటుందని తెలిపారు. అలాగే విద్యార్థుల ప్రగతికి అనునిత్యం కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ కే.వెంకట్రామయ్యని అభినందించారు. ఇంకాఈకార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ కె.వెంకటరామయ్య మాట్లాడుతూ ఇంత బిజీ షెడ్యూల్లో కూడా తమ అభ్యర్థనను మన్నించి కార్యక్రమానికి విచ్చేసిన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో దేనిమీదైనా పట్టు సాధించాలంటే అది కేవలం చదువుకోవడం ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని తెలిపి, నిరక్షరాస్యుడైన కుచేలుడు ప్రపంచాన్ని చుట్టి రావాలంటే కేవలం చదువుకుంటేనే సాధ్యమవుతుందని తెలిపారు. అందుకని జ్ఞానాన్ని ,తెలివినిమేల్కొల్పేది చదువేననితెలిపారు. అందుకనిమహాకవి కాళోజీ అన్నట్లు ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్ళ కలయిక అని తెలిపారు అన్నారు.అలాగే ఖమ్మం ఆర?ల్ సి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి కె. సీతారాములు, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, వివిఎంసి జి.చెన్నారావు, మైనారిటీ రిలీజియన్ పెద్దలు షేక్ నాయబ్ రసూల్,ఎండి కమల్ పాషా, ఎస్ ఐ ఓ సత్తుపల్లి ముజీబుర్రహ్మాన్, హిందీ పండిట్ కిష్టారం ఎండి రియాజ్,సి సి ఓ లక్మోజీ ఎస్సీఓవై.శేషగిరి ,దొడ్డాకుల గోపాల్ రావు,పువ్వాళ్ళ ఉమా ఇతర ఉపాధ్యాయులు, ఇమాములు, సదర్లు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కాంగ్రెస్ లో చేరిన సామాజిక వేత్త



చర్చ, కరీంనగర్ ప్రతినిధి:- కరీంనగర్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి. కార్పొరేషన్ 63వ డివిజన్ నివాసముంటున్న సామాజిక కార్యకర్త, ఆదరణ స్వచ్ఛంద సేవ సంస్థ నిర్వాహకురాలు కర్రె పావని-రవి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సామాజిక కార్యకర్త కర్రె పావనితో పాటు కర్రె బీరయ్య, కర్రె శ్రీనివాస్, ప్రభాకర్, సాయి, రజిత, కోమలత, స్వప్న, మమత, పద్మ తో పాటు దాదాపు 200 మంది డివిజన్ వాసులు కాంగ్రెస్ పార్టీ చేరారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు ఇచ్చినా, 10 ఏళ్ల తరువాత మళ్లీ ఇప్పుడు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదని కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ అన్నారు. బిఆరస్ పదేళ్ల పాలనలో కనీసం ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, ఇల్లు కట్టించిన పాపానపోలేదని గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో మహిళలకు ఉచిత ఆర్టిసి ప్రయాణం, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు, సన్న బియ్యం పంపిణీ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు.63వ డివిజన్ లో గత 6 సం.రాలుగా స్వచ్ఛంద సంస్థను స్థాపించి పేద మధ్య తరగతి ప్రజలకు కావలసిన ఆర్థిక సహాయాన్ని, వస్తు సామాగ్రిని అందజేస్తున్నామని కర్రె పావని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి సంవత్సరం మట్టి వినాయకులను అందజేయడమే కాక వివిధ సేవా కార్యక్రమాలతో ప్రజల మధ్య ఉన్నామని తెలిపారు. ఇక ముందు మా డివిజన్ ప్రజల ఆశీస్సులతో ప్రజలకు సేవ చేయడానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యక్ష రాజకీయాలలోకి వస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతీ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా కృషి చేస్తాననిబీ సందర్భంగా తెలిపారు. అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలను మంజూరు చేయించడంలో నా వంతుగా కృషి చేస్తానని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ద్వారా ప్రజా సేవ చేయడానికి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన కర్రె పావనిని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పెట్టిన రాజకీయ భిక్షతో ఎదిగిన 63వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కు సరైన గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతీ హామీ నెరవేరుస్తున్నామని, ఎన్ని కష్టాలు ఎదురైనా ప్రజలపై భారం పడకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. మీరంతా ఒక శక్తిగా మీ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడానికి కృషి చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో ప్రతి పేద వాడికి కాంగ్రెస్ పార్టీ లబ్ధి చేకూరుతుందన్నారు.ఇంత పెద్ద సంఖ్యలో కర్రె పావని ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరడానికి రావడం సంతోషకరమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజక వర్గ అసెంబ్లీ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు అన్నారు. ఈ దేశంలో మొట్టమొదటి నిజాయితీ గల ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్న రేవంత్ రెడ్డికి అండగా ఉంటూ, వారి నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో బాగస్వాములు కావడం మీ అదృష్టమని, 63వ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడంలో కర్రె పావని విశేష కృషి చేస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ అందరికీ సముచిత గౌరవం ఇస్తుందని, ఇక్కడ ఎవరు ఎవరికి పోటీ కాదని, టికెట్ రానివారికి నామినేటెడ్ పదవి ద్వారా గౌరవం కల్పిస్తుందని స్పష్టం చేశారు. టికెట్ వచ్చిన అభ్యర్థులు ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలతో సమన్వయం కావాలని, కార్పొరేషన్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరేలా పనిచేయాలని కోరారు. గత పదేళ్లలో బిజెపి, బీఆరస్ చరిత్రలో లేనివిధంగా అవినీతి, అక్రమాలు, దౌర్జన్యం, భూమాఫియాను ప్రోత్సహించారన్నారు. స్మార్ట్ సిటీలో అవినీతి చేసి జైలుకు వెళ్లిన సంఘటనలు ప్రజల అర్థం చేసుకోవాలని అన్నారు.

## బాలల హక్కులు, చట్టాలపై విస్తృత అవగాహన కల్పించాలి

- సర్పంచుల శిక్షణలో బాలల హక్కుల అంశాన్ని చేర్చాలి
- బాలల హక్కుల కమిషన్ చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి






చర్చ, కరీంనగర్ ప్రతినిధి:- బాలల హక్కులు, చట్టాలపై ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి అన్నారు. తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్పర్సన్ సీతాదయాకర్ రెడ్డితో పాటు కమిషన్ సభ్యులు మర్రిపల్లి చందన, బి.అపర్ణ, గోగుల సరిత, ప్రేమలతా అగర్వాల్, బి.వచన్ కుమార్ శుక్రవారం కరీంనగర్ జిల్లాలో పర్యటించారు. ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలోని పిల్లల వార్డు, ఎనసీ కేంద్రం, మాతా శిశు కౌన్సిలింగ్ సెంటర్లను సందర్శించారు. చింతకుంట అంగన్వాడి కేంద్రంలో నిర్వహిస్తున్న శుక్రవారం సభకు కమిషన్ సభ్యులు హాజరయ్యారు. కరీంనగర్ సఖి కేంద్రం, సప్తగిరి కాలనీలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని, ప్రభుత్వ అంధుల, బధిరుల ఆశ్రమ పాఠశాలలను సందర్శించారు. చింతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రేకుర్తిలోని మైనారిటీ వెల్ఫేర్ స్కూల్ పరిశీలించారు.అనంతరం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో బాలల హక్కుల పరిరక్షణ కమిటీ చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణ కేంద్రంలో తల్లిపాల బ్యాంకు అంశాన్ని పరిశీలించాలని సూచించారు. అంధులు, బధిరుల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు తమకు రావలసిన దివ్యాంగుల పింఛను కోసం వారి వారి గ్రామాలకు వెళ్లకుండా ఇక్కడే పింఛన్ పొందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు పెరగడం మంచి విషయమని తెలిపారు. అయితే సిజేరియన్ శాతాన్ని సాధ్యమైన మేరకు తగ్గించాలన్నారు. అన్ని పాఠశాలల్లో రోడ్డు భద్రత అంశాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. రానున్న వేసవి దృష్ట్యా ప్రతి అంగన్వాడి కేంద్రంలో విద్యుత్ సరఫరా తప్పనిసరి చేయాలని, పాఠశాలలు, అంగన్వాడీలు, హాస్టళ్లకు దోమల నియంత్రణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో వలస కార్మికుల పిల్లలకు ప్రత్యేక తరగతులు నిర్వహించటం మంచి విషయమని, క్షేత్రస్థాయిలో మరింత మందిని గుర్తించి ఈ స్కూళ్లలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలు లేని దంపతులు, రక్తసంబంధీకులనుండి దత్తత తీసుకునే వారికి చట్టబద్ధమైన దత్తతపై అవగాహన కల్పించాలని అన్నారు. సఖి కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న వారికి మహిళా చట్టాల పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. సర్పంచుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా బాలల హక్కుల చట్టాల గురించి వివరించాలని, అవసరమైతే బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యులను శిక్షణకు ఆహ్వానించాలని తెలిపారు.

ఈ సమావేశంలో సిడబ్ల్యుసి చైర్పర్సన్ ధనలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి, డిసిపిఓ పర్వీన్, విద్యాశాఖ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సంపత్, డిహెచడబ్ల్యూ కోఆర్డినేటర్ శ్రీలత, సఖి అడ్మిన్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సూర్యుడు, కుజుడు కలిసి ఈ రాశుల నెత్తిన పాలు పోస్తున్నారు



గ్రహాలు సంచారం చేసే సమయంలో కొన్ని యోగాలు ఏర్పడతాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో అరుదైన గ్రహాల సంయోగం జరగనుంది. దీనివల్ల కొన్ని రాశులవారికి సంపద కలిసిరానుంది. సూర్యుడు, కుజుడు కలిసి ఒకే రాశిలో సంచారం చేయనున్నారు. దీనివల్ల చాలా ధైర్యంగా అన్ని పనులు పూర్తిచేయగలిగే సామర్థ్యాన్ని కొన్ని రాశులవారు సంపాదించుకుంటారని జ్యోతిష్య పండితులు తెలియజేస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం సూర్యుడికి 'అర్ఘ్యం' సమర్పించడం వల్ల మంచి జరుగుతుంది.

ఎప్పటి నుంచో కల కంటున్న సొంతిల్లును నిర్మించుకునే దిశగా ముందడుగు వేస్తారు. పోటీ పరీక్షలకు, సాధారణ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఇది బాగా కలిసివచ్చే సమయం. కొత్తగా బాధ్యతలను ఉద్యోగస్థులు చేపడతారు. ఉన్నతాధికారుల నుంచి ప్రశంసలు అందుకుంటారు. ఆత్మవిశ్వాసంతో పనులు పూర్తిచేస్తారు.

సింహ రాశిప్రభుత్వ పనుల్లో ఉన్న అడ్డంకులన్నీ తొలగిపోతాయి. ఇబ్బందులుండవు. అదృష్టం కలిసివచ్చు అతి పెద్ద విజయాన్ని నమోదు చేస్తారు. సమాజంలో గౌరవం పెరుగుతుంది. కీర్తి ప్రతిష్టలు కలుగుతాయి.మిథున రాశికంపెనీలు స్థాపించినవారు భారీ లాభాలను ఆర్జిస్తారు. ఉద్యోగస్థులకు వారి కార్యాలయాల్లో క్రియేటివిటీని పై అధికారులు గుర్తిస్తారు. అదృష్టం తోడుంటుంది. పెళ్లి కానివారికి పెళ్లి జరుగుతుంది. ప్రేమలో ఉన్నవారు పెళ్లి బంధంతో ఒకటవుతారు. సంతోషంగా ఉంటారు. ప్రతి నిర్ణయాన్ని ఎంతో ఆలోచించి తీసుకోవాలి.

తులా రాశి

కఠినమైన నిర్ణయాలు కూడా చాలా సులభంగా తీసుకుంటారు. అన్ని పనుల్లో ఈ రాశివారు విజయాలను అందుకుంటారు. అదృష్టం తోడుండటంతో డబ్బుకు ఎటువంటి లోటు ఉండదు. ఆర్థికంగా బలవంతులవుతారు. అందరికీ సాయం చేయగలిగే స్థాయికి చేరుకుంటారు. కష్టానికి తగిన ప్రతిఫలం దక్కుతుంది.

## బెల్లంపల్లి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు

- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులకు శంకుస్థాపన
- ఎమ్మెల్యే గడ్డం వినోద్, కుమార్ దీపక్



చర్చ బెల్లంపల్లి :బెల్లంపల్లి పట్టణ రూపురేఖలను మార్చేలా విద్యాభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో అన్ని విధాలుగా కృషి చేస్తానని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు.రూ.200 కోట్ల వ్యయంతో బెల్లంపల్లి పట్టణంలో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే గడ్డం వినోద్ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, సబ్ కలెక్టర్ మనోజ్లతో కలిసి ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రివర్గం సహకారంతో బెల్లంపల్లికి ఈ ప్రతిష్టాత్మక విద్యాసంస్థ మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ పాఠశాల నిర్మాణంతో అంతర్జాతీయ ప్రమా ణాలతో 2,560 మంది విద్యా ర్థులకు నాణ్యమైన విద్య, వసతి సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయని అన్నారు. ఏడాదిన్నర కాలంలో పాఠశాల భవనాన్ని పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటానని, రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని స్వయంగా బెల్లంపల్లికి ఆహ్వానించి ఆయన చేతుల మీదుగా పాఠశాలను ప్రారంభిస్తానని ఎమ్మెల్యే గడ్డం వినోద్ ధీమా వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, హాయిగా ఉండే వాతావరణంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం జరగడం ఈ ప్రాంత విద్యార్థులకు బంగారు భవిష్యత్తుకు మార్గం వేస్తుందన్నారు. బెల్లంపల్లి వంటి వెనుకబడిన ప్రాంతాల్లో విద్యాసంస్థల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ఇటీవల నెలల్లో జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య మూడు శాతం పెరగడం గర్వకారణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న విద్యాభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని, ప్రైవేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలల వైపు విద్యార్థులు మొగ్గు చూపుతున్నారని పేర్కొన్నారు.మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ మాట్లాడుతూ, బొగ్గు గని కార్మికులు, కష్టపడి పనిచేసే రైతులకు నిలయమైన బెల్లంపల్లి పట్టణంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేయించిన ముఖ్యమంత్రికి, అందుకు కృషి చేసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్కు ఈ ప్రాంత ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని అన్నారు. విద్య ద్వారానే భవిష్యత్తు, క్రమశిక్షణ, సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, విశ్వసముద్ర కంపెనీ జనరల్ మేనేజర్ మహీధర్, టీజీడబ్ల్యూడీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీందర్, ఏసీపీ ఏ.రవికుమార్, జిల్లా విద్యాధికారి యాదయ్య, కాంగ్రెస్ నాయకులు ముచ్చర్ల మల్లయ్య, మత్తమారి సూరిబాబు, ఎండీ నిజాముద్దీన్, నాతరి స్వామి, చిలుముల శంకర్, దావ రమేష్ బాబు, మాధవరపు నర్సింగరావు,

ఎండీ ఈ సా, నెల్లి రమేష్, ఎంఈవో పోచయ్య, టీయూ



డబ్ల్యూడీసీ అసిస్టెంట్ ఇంజనీర్ గుండేటి వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాణాలతో కూడిన విద్యనందించడమే ప్రభుత్వ ధ్యేయం

- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వెల్లడి







చర్చ, కరీంనగర్ ప్రతినిధి:- అన్నివర్గాలకు చెందిన పేద విద్యార్థులందరికీ ఒకే చోట అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం యాదవులపల్లిలో ప్రభుత్వం 200 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రతిష్టాత్మకంగా నెలకొల్పుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణం పనులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమా ణాలతో అన్నివర్గాలకు చెందిన పేద విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గానికి ఒకటి చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నదని, అందులో భాగంగానే తొలి విడుతలో మానకొండూర్ నియోజకవర్గానికి మంజూరైన స్కూల్ ను యాదవులపల్లిలో ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన వివరించారు. 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర సామాజిక వర్గాలకు చెందిన సుమారు 3వేల మంది విద్యార్థులు ప్రవేశాలు పొందుతారన్నారు. 4వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఇక్కడ చదువుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. వీటిలో అడ్మినిస్ట్రేష్ బ్లాక్, అకాడమిక్ బ్లాక్, స్టాఫ్ క్వార్టర్స్, లైబ్రరీ, క్రీడా ప్రాంగణం, బాలురు, బాలికల హాస్టల్ బ్లాకులు నిర్మిస్తారని, బోధన, బోధనేతర సిబ్బందికి కూడా నివాస సముదాయాలు ఇందులో ఉంటాయని, ఒక్కో భవంతి నిర్మాణానికి రూ. 135 కోట్లు , ఇతరత్రా అవసరాలు, పనుల కోసం అదనంగా రూ.6 5కోట్లు వెరసి రూ.200 కోట్ల చొప్పున ప్రభుత్వం కేటాయించిందని ఎమ్మెల్యే కవ్వంపల్లి వివరించారు. ఈ స్కూళ్లలో డిజిటల్ లైబ్రరీలు, స్మార్ట్ బోర్డులు, క్రీడా సౌకర్యాలతో సమగ్ర అభివృద్ధిని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అన్నివర్గాల విద్యార్థులకు ఒకేచోట నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ ఉద్దేశమని ఎమ్మెల్యే అన్నారు. వచ్చే రెండేళ్లలో భవన నిర్మాణాలు పూర్తి చేసుకొని అందుబాటులోకి వస్తుందన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు పేద విద్యార్థులకు వరంలాంటిదని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత పాలకులకు భిన్నంగా విద్య,వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. బీఆర?స్ పాలనలో విద్యావ్యవస్థను ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలో వసతుల లేమి, ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉండేదని, ఉన్న ఉపాధ్యాయులకు పదోన్నతుల వంటి డిమాండ్లను గత ప్రభుత్వం తీర్చలేకపోయిందన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనతోపాటు ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేసిందని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం ఏ పథకాన్ని ప్రవేశపెట్టినా పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని చేస్తున్నదని, అందులో భాగంగానే ఆరు పథకాలను ప్రభుత్వం అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. విద్యతోనే ఉన్నతి సాధించవచ్చని, విద్యార్థులు భవిష్యత్తు బంగారుమయం చేసుకునేందుకు చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విద్యతోనే ఉన్నతస్థానాలను అధిరోహించిన వారిలో ఏపీజే అబ్దుల్ కలాం వంటి వారెందరో ఉన్నారని, వారందరిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రైతును రాజును చేయాలనే సంకల్పంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ముందకు సాగుతున్నదని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. అందులో భాగంగానే 2 లక్షల వరకు రుణ మాఫీ, రైతు భరోసా వంటి పథకాలతో రైతులను ఆదుకుంటున్నదన్నారు. రాయితీపై విత్తనాలు, ఎరువులతోపాటు వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు అందజేస్తున్నదన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశ్ మాట్లాడుతూ గత బీఆరస్ పాలనలో వివక్షతకు గురైన రంగాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతున్నదన్నారు. విద్య, వైద్యం వంటి అనేక రంగాలు, వ్యవస్థలు విధ్వంసాలకు గురయ్యాయన్నారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, రైతు సంక్షేమాన్ని ఏమాత్రం పట్టించుకోలేదని, రైతులకు బేడీలు వేసిన ఘన చరిత్ర గత పాలకులకే దక్కిందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణ మాఫీ, రైతు భరోసాతో పాటు పంటలకు మద్దతు ధరతో పాటు 500 రూపాయలు బోనస్ కూడా ఇస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఎవరి పాలన బాగుందో ప్రజలు బేరీజు వేసుకోవాలని సూచించారు. ఆర్థికపరమైన సమస్యలను చక్కదిద్దుకుంటూనే రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి వైపు ముందుకు సాగుతున్నదని సత్తు మల్లేశం అన్నారు. కార్యక్రమ అనంతరం వ్యవసాయశాఖ వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద మానకొండూర్, శంకరపట్నం, తిమ్మాపూర్, గన్నేరువరం మండలాలకు మంజూరైన వ్యవసాయ యంత్రాలు, పనిముట్లను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ రైతులకు అందజేశారు. ఆయా మండలాలకు చెందిన 36 మంది రైతులకు 33.35 లక్షల రూపాయల రాయితీతో ఈ యంత్రాలు, పనిముట్లను యాదవులపల్లి గ్రామంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే పంపిణీ చేశారు. పంపిణీ చేసిన వాటిలో స్ట్రాబేలర్లు, కేజ్ వీల్స్, కల్టివేటర్లు, రొటోవేటర్లు, పవర్ స్ప్రేయర్లు, బ్యాటరీ,మ్యాన్వల్ స్ప్రేయర్లు, పవర్ టిల్లర్లు ఉన్నాయి.

చేనేత కార్మికుల రుణమాఫీ పథకం కింద మానకొండూర్ మండలం ఊటూరు చేనేత పారిశ్రామిక సహకార సంఘానికి చెందిన 32 మంది నేత కార్మికులకు రుణమాఫీ పత్రాలను మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అందజేశారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణ పనుల ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యక కార్యక్రమంలో చేనేత కార్మికులకు ఆ చెక్కులను అందజేశారు. 32 మంది నేత కార్మికులకు 20,19,500 రూపాయల మేరకు రుణ మాఫీ జరగగా కార్యక్రమంలో రుణమాఫీ పత్రాల జారీ చేసారు. తిమ్మాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాల నూతన సర్పంచులను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ సన్మానించారు. కార్యక్రమంలో భాగంగా సర్పంచులకు శాలువాలు కప్పి ఎమ్మెల్యేసత్యనారాయణ సన్మానించారు.

# ఫోన్ ట్యాపింగ్ చేస్తలేమని డీజీపీ చెప్పాలి




హైదరాబాద్ :రాష్ట్ర ప్రభుత్వానికి చెప్పడానికి, చేయడానికి ఏమీ లేదని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలను ప్రజలు తరిమికొడుతున్నారని తెలిపారు. బీఆస్ బలపరిచిన అభ్యర్థు లు సర్పంచ్‌లుగా గెలిచారని పేర్కొన్నారు. నేను చనిపోయే పరిస్థితి వచ్చిందంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారని అన్నారు. మున్సిపల్ ఎన్నిలక ముందు డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ చేస్తలేమని డీజీపీ చెప్పాలని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. డిపార్ట్?మెంట్ చేసే పనులకు ప్రభుత్వానికి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని విమర్శించారు. హామీలు అమలు చేయలేక.. పోలీసులతోనే ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని తెలిపారు. పోలీసులతోనే నామినేషన్లు వేయిస్తున్నారని పేర్కన్నారు. జడ్చర్లలో కాంగ్రెస్ నాయకుడు ఎస్సై గల్లా పట్టుకున్నాడని తెలిపారు. పోలీసులను కొడుతుంటే ప్రజాస్వామ్యం ఎక్కడుందని ప్రశ్నించారు. నిజాయితీగా పనిచేసే పోలీసులను లూప్‌లైన్‌లో పెడుతున్నారని అన్నారు. జీవితాలు త్యాగం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నామని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఇప్పుడు తెలంగాణ ద్రోహులు ఆ వ్యవస్థలను ఆగం చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రులు ఓయూ, అశోక్ నగర్ వెళ్లి మాట్లాడే పరిస్థితి లేదని అన్నారు. హైదరాబాద్‌లో మహిళలకు రక్షణ లేదన్నారు. అరాచక శక్తులు రాష్ట్రాన్ని ఏలుతున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కయి బీఆరస్‌ను బద్నాం చేస్తున్నాయని విమర్శించారు.

# చిన్న క్లూతో భద్రాచలం సబ్ రిజిస్ట్రార్‌ను అరెస్ట్ చేసిన ఏసీబీ అధికారులు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: అవినీతి అధికారుల గుట్టురట్టు చేసేందుకు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) తన నిఘాను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా భద్రాచలం సబ్ రిజిస్ట్రార్ షేక్ ఖదీర్‌ను ఏసీబీ అధికారులు గురువారం అరెస్ట్ చేశారు. గత కొంతకాలంగా ఆయనపై వస్తున్న అవినీతి ఆరోపణలు నిజమని ప్రాథమిక విచారణలో తేలడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. షేక్ ఖదీర్ గతంలో బూర్గంపాడు సబ్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహిం చారు. ఆ సమయంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని.. ప్రైవేట్ వ్యక్తుల ప్రమేయం ఎక్కువగా ఉందనే ఫిర్యాదులు అందాయి. దీనిపై స్పందించిన ఏసీబీ బృందం 2025 జూన్ నెలలో బూర్గంపాడు కార్యాలయంపై ఆకస్మిక దాడులు నిర్వహించింది. అప్పట్లో దొరికిన ఆధారాలతో ఖదీర్ బ్యాంక్ ఖాతాలపై అధికారులు నిఘా పెట్టారు. తదుపరి విచారణలో దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఖదీర్ తన సొంత ఖాతాకే కాకుండా.. కార్యాలయంలోని ఇతర సిబ్బంది... ప్రైవేట్ వ్యక్తుల బ్యాంక్ ఖాతాల ద్వారా కూడా లంచం సొమ్మును బదిలీ చేయించుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ వై. రమేశ్ ధృవీకరించారు. బ్యాంక్ స్టేట్‌మెంట్లను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత.. ఈ నగదు బదిలీలన్నీ అక్రమంగా సంపాదించినవేనని నిర్ధారణ కావడంతో భద్రాచలం ఐటీడీఏ ఆవరణలోని ప్రస్తుత కార్యాలయంలోనే ఆయనను అదుపులోకి తీసుకున్నారు. రిజిస్ట్రేషన్ల విభాగంలో పారదర్శకత తీసుకురావడానికి ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ.. కొందరు అధికారులు అక్రమ మార్గాలను అనుసరిస్తున్నారని ఏసీబీ అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా పని కోసం లంచం డిమాండ్ చేస్తే వెనుకాడకుండా ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. ఇందుకోసం అవినీతి నిరోధక శాఖ కేటాయించిన 1064 అనే టోల్ ఫ్రీ నంబర్?ను సంప్రదించవచ్చని తెలిపారు.

# సింగరేణిలో తగ్గుతున్న బొగ్గు ఉత్పత్తి, అమ్మకాలు - అదే కారణమా

సింగరేణి :సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి, అమ్మకాలు క్రమంగా తగ్గుతున్నాయి. కొత్త మైన్స్(గనులు) రాకపోవడం, పాత గనుల్లో పురోగతి లేకపోవడంతో సంస్థ అధోముఖంలో పయనిస్తోంది. సింగరేణి బొగ్గు విక్రయాలకు సంబంధించిన ధరలు అధికంగా ఉన్నాయని ఇప్పటికే 20 పరిశ్రమలు ఈ సంస్థ నుంచి కొనుగోళ్లను మానేశాయి. ప్రస్తుతం పవర్ ప్లాంట్లకు బొగ్గు అమ్మకాలే సింగరేణికి కీలకంగా మారాయి. ఈ ప్లాంట్ల యాజమాన్యాలూ అధిక ధరల కారణంగా తప్పుకోవాలని చూస్తున్నట్లుగా సమాచారం. సింగరేణి బొగ్గు విక్రయ ధరలు అధికంగా ఉన్నందువల్ల తమపై అదనపు భారం పడుతోందని జెన్?కో తాజాగా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించింది. ఈ కారణంగానే తమ ప్లాంట్లలో విద్యుదుత్పత్తి వ్యయం అధికంగా ఉందని తెలంగాణ రాష్ట్ర విద్యుత్? నియంత్రణ మండలి (ఈఆర్?సీ)కి సమర్పించిన నివేదికలోనూ స్పష్టం చేసింది. తగ్గిన అమ్మకాలు : 2021-22 సంవత్సరంలో 65.53 మిలియన్? టన్నుల (ఎంటీ) బొగ్గును సింగరేణి రవాణా చేయగా 2024-25లో అది 65.23 మిలియన్ టన్నులకు తగ్గింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో గత ఏప్రిల్? నుంచి డిసెంబరు వరకు 9 నెలల్లో 51.47 ఎంటీల ఉత్పత్తి, అమ్మకాలు సాధించాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ 43.73 ఎంటీలే ఉత్పత్తి చేసి 44.17 ఎంటీల అమ్మకాలను నమోదుచేసింది. గతేడాది ఇదే 9 నెలలతో పోల్చినట్లయితే ఉత్పత్తి 6.69 శాతం, అమ్మకాలు 4.35 శాతం తగ్గాయి. కోల్ ఇండియాతో పోలిస్తే సింగరేణి టన్ను విక్రయ ధర కొన్ని గ్రేడ్?లలో 100 శాతం వరకూ అధికంగా ఉంటోంది. ఎక్కువ ధరలు చెల్లిస్తున్నా నాణ్యమైన బొగ్గును సరఫరా చేయడం లేదని సింగరేణికి జెన్?కో లేఖ రాసింది. నాణ్యత లేని బొగ్గు కారణంగా ప్లాంట్లలో విద్యుదుత్పత్తి తగ్గతుందని, దాంతో పాటు కాలుష్యం అధికంగా వెలువడుతోందని జెన్‌కో ఇంజినీర్లు ఈనాడు-ఈటీవీ భారత్‌కు చెప్పారు. జెన్‌కో సైతం ఫిర్యాదు : జాతీయ విద్యుదుత్పత్తి సంస్థ (ఎన్టీపీసీ) కూడా సింగరేణి బొగ్గు ధర అధికంగా ఉందని, కోల్ ఇండియా లేదా మహానది కోల్‌ఫీల్డ్స్ నుంచి తమకు సరఫరా చేసే అవకాశాలను పరిశీలించాలని కేంద్ర బొగ్గు శాఖను కోరినట్లుగా విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఇటీవల దిల్లీలో ఈ శాఖ నిర్వహించిన జాతీయ బొగ్గు ఉత్పత్తి సంస్థల సమావేశంలో సింగరేణి పనితీరు, నాసిరకం బొగ్గు ఉత్పత్తి, అధిక ధరలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లుగా ఓ అధికారి 'ఈనాడు'కు చెప్పారు. తగ్గిన డిమాండ్ ఉత్పత్తి : సౌర, పవన, జల విద్యుదుత్పత్తి క్రమంగా పెరిగి బొగ్గుకు డిమాండ్ పడిపోతోంది. సింగరేణి బొగ్గు ధరలు అధికం గా ఉంటున్నాయని పరిశ్రమలు అనాశక్తి చూపుతున్న ట్లుగా తెలుస్తోంది. దీంతో బొగ్గు ధరలు కొంత తగ్గించి సంస్థ ఇబ్బంది లు ఎదుర్కుంటోంది. 2023-24లో సంస్థ 6.90 కోట్ల టన్నుల బొగ్గును రవాణా చేయగా, మరుసటి ఏడాది 38 లక్షల తగ్గి టర్నోవర్ పడిపోయింది. కార్మికులు పూర్తి స్థాయిలో పని చేయకపోవడం వల్ల కూడా ఉత్పత్తి తగ్గడానికి మరో కారణంగా తెలుస్తోంది. ఉదాహరణకు 2018-19లో ఒక ఉద్యోగి పని చేసే రోజువారీ షిఫ్ట్‌లో సగటున 6.23 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయగా, 2024-

# బీసీ మహిళ నాడు ఎస్టీ కోటాలో ఎంపీటీసీ , నేడు సర్పంచ్‌గా ఎన్నిక.





టేక్మాల్ : అన్ని వర్గాల ప్రజలకు ఆర్థిక, సామాజిక, రాజకీయంగా సమన్యాయం జరగాలనే సదుద్దేశంతో భారత రాజ్యాంగం రిజర్వేషన్లను కల్పించింది. అలాంటి రిజర్వేషన్ ఫలాలు అర్హులైన వారు వినియోగించుకుని లబ్ధిపొందుతుంటే..అనర్హులు కొందరు అక్రమ మార్గంలో రిజర్వేషన్లను కొల్లగొడుతున్నారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్టీలకు కేటాయించిన స్థానంలో బీసీ వర్గానికి చెందిన ఓ మహిళ పోటీ చేసి సర్పంచ్‌గా గెలుపొందడమే ఇందుకు నిదర్శనం. మెదక్ జిల్లా టేక్మాల్ మండలం వెంకటాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో ఎస్టీలకు కేటాయించబడింది. అయితే ఆ స్థానంలో బీసీ మహిళ ఎస్టీ సర్టిఫికెట్?తో ఎన్నికల బరిలో నిలిచి గెలుపొందింది. దీంతో అసలైన సామాజిక వర్గానికి అన్యాయం జరిగిందంటూ అందోల్ నియోజకవర్గం బంజారా సేవాలాల్ సంఘం ప్రధాన కార్యదర్శి ముడావత్ శ్రీనివాస్ సాక్ష్యాలతో సహా అధికారులకు ఫిర్యాదు చేశారు. సమాచార హక్కు చట్టం ద్వారా రాంబాయి చదువుకున్న పాఠశాల నుంచి తీసుకున్న సమాచారంతో బీసీ కులానికి చెందినట్లుగా గుర్తించి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. గత 15 సంవత్సరాల క్రితం పాపన్నపేట మండలం కుర్తివాడ గ్రామానికి చెందిన రాంబాయి (బీసీ) వెంకటాపూర్ గ్రామం ఎస్టీ సామాజిక వర్గం ఎరుకల కుటుంబానికి చెందిన వ్యక్తిని ప్రేమ వివాహం చేసుకున్నారు. గత ఎంపీటీసీ ఎన్నికల్లో ఎల్లంపల్లి స్థానం ఎస్టీ మహిళకు కేటాయించారు. వెంకటాపూర్ గ్రామం ఎల్లంపల్లి ఎంపీటీసీ పరిధిలోకి వస్తుంది. అయితే ఈ స్థానంలో కాంగ్రెస్ నుంచి పోటీ చేయడానికి సిద్ధమయ్యారు. దీంతో రాంబాయి భర్త ఎస్టీ కావడంతో తన భార్యకు సైతం ఎస్టీ కులం సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసి 2017 సెప్టెంబర్ 8వ తేదీన సర్టిఫికెట్?ను తీసుకున్నారు. అక్రమంగా తీసుకున్న కులం సర్టిఫికెట్?తో ఎంపీటీసీగా పోటీ చేసి గెలుపొందారని ఆరోపించారు. అలాగే ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ ఎస్టీ మహిళకు రిజర్వేషన్ కేటాయించబడింది.

# ఫోన్ ట్యాపింగ్ కేసు ఒక టీవీ సీరియల్ లా ఉంది



హైదరాబాద్ : ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ సాగుతున్న తీరుపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. ఈ విచారణ అంతా ఒక ముగింపు లేని టీవీ సీరియల్?లా సాగుతోందని ఆయన ఎద్దేవా చేశారు. కరీంనగర్?లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కేసు విషయంలో కేవలం నాటకాలు ఆడుతోందని, అసలైన నిందితులను పట్టుకోవడంలో వెనకాడుతోందని విమర్శించారు. తప్పు చేసిన వారిని శిక్షించాలనే పట్టుదల ప్రభుత్వానికి లేదని ఆయన ఆరోపించారు. ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మాజీ మంత్రి కేటీఆర్ పాత్రపై సంజయ్ తీవ్ర విమర్శలు చేశారు. సిరిసిల్ల కేంద్రంగా అక్రమంగా ఫోన్లు ట్యాప్ చేయించారని, ఆయన చేసిన పనుల వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని మండిపడ్డారు. దొంగే దొంగ అన్నట్లుగా కేటీఆర్ వ్యవహారం ఉందని ఎద్దేవా చేశారు. దేశ భద్రత కోసం చేసే ట్యాపింగ్?కు, తెలంగాణలో జరిగిన అక్రమ ట్యాపింగ్?కు అస్సలు సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో మావోయిస్టుల పేరు చెప్పి హీరోయిన్లు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు, చివరకు జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని సంజయ్ ఆరోపించారు. సిట్ విచారణలో సమర్థులైన అధికారులు ఉన్నప్పటికీ, వారికి ప్రభుత్వం స్వేచ్ఛనివ్వడం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. అందుకే ఇప్పటివరకు ఒక్క రాజకీయ నాయకుడిని కూడా అరెస్ట్ చేయలేకపోయారని విమర్శించారు. ఒకవేళ ఇప్పుడు తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఉండి ఉంటే, ఫోన్ ట్యాపింగ్‌కు బాధ్యులైన కేసీఆర్ కుటుంబ సభ్యులపై కచ్చితంగా కఠిన చర్యలు తీసుకునేవాళ్లమని బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. తప్పు చేసిన నాయకులను, అధికారులను వెంటనే అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం విచారణ పేరుతో కాలయాపన చేయకుండా, బాధితులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

# మునుగోడులో టెన్షన్ టెన్షన్




హైదరాబాద్ : యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గంలో టెన్షన్ వాతావరం నెలకొంది. స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చెప్పిన టైమింగ్స్ మేరకే మద్యం దుకాణాలు నడుపాలని వైన్ షాప్ యజమానులు, ఎక్సైజ్ అధికారులతో రాజగోపాల్ రెడ్డి అనుచరులు వాగ్వాదానికి దిగారు. సంస్థాన్ నారాయణపురం, మునుగోడు, చండూర్ మండల కేంద్రాల్లో వైన్స్ షాప్స్ ముందు కాంగ్రెస్ నాయకులు ఆందోళనకు దిగారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి ఆదేశాల మేరకు మధ్యాహ్నం ఒకటి తర్వాతనే వైన్సులు తెరవాలని మద్యం దుకాణాల యజమానులను కాంగ్రెస్ నాయకులు బెదిరిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. కాగా, మునుగోడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి ఎన్‌ఫోర్స్‌మెంట్స్, ఎక్సైజ్ శాఖ అధికారులు దిమ్మతిరిగే షాక్ ఇచ్చారు. సంస్థాన్ నారాయణపూర్‌లో రాజగోపాల్ రెడ్డి అనుచరులు మూసివేసిన వైన్ షాపులను అధికారులు శుక్రవారం దగ్గరుండి తెరిపించారు. ఎక్సైజ్ శాఖ అధికారుల పహారాలో ఉదయం నుండి మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయి.

# ప్రభుత్వ కార్యాలయంగా టీ హబ్ 3ఠి కార్యాలయాలు తరలింపు



హైదరాబాద్ :తెలంగాణ ప్రభుత్వం అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను సొంత బిల్డింగుల్లోకి మార్చాలని ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని.. పొదుపు చర్యల్లో భాగంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రైవేటు బిల్డింగుల్లో ప్రభుత్వ కార్యాలయాలు ఉండటం వల్ల వాటికి భారీ మొత్తంలో అద్దెలు చెల్లించాల్సి వస్తోంది. ఇలా అద్దెల రూపంలో వృథా అవుతున్న ప్రజాధనాన్ని ఆదా చేయాలంటూ హైదరాబాద్ నగరంలోని చీఫ్ ఇంజినీర్ (ఆర్ అండ్ బీ) సమర్పించిన నివేదిక ఆధారంగా సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది. ఈక్రమంలోనే జీహెచ్‌ఎంసీ పరిధిలో ప్రైవేటు భవనాల్లో ఉన్న 39 ఆఫీసులను ప్రభుత్వ బిల్డింగుల్లోకి తరలించాలంటూ సీఎస్ రామకృష్ణారావు తాజాగా ఆదేశాలు జారీ చేశారు. ఈ జాబితాలో ఐటీ, పర్యావరణం, రవాణా, రెవెన్యూ, అటవీ, యువజన సర్వీసులు, పౌర సరఫరాల శాఖ, ఆర్థిక శాఖ, మైనారిటీ వెల్ఫేర్ వంటి కార్యాలయాలు ఉన్నాయి. వీటిని అద్దె భవనాల నుంచి ప్రభుత్వ భవనాల్లోకి మారుస్తున్నారు. ఇదిలా ఉంటే.. బైరామల్‌గూడ, బోవరంపేట, హయత్‌నగర్ ప్రాంతాల్లోని విద్యుత్ శాఖ ఆఫీసులతో పాటుగా.. రామచంద్రాపురంలోని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు జోనల్ ఆఫీస్, ల్యాబ్‌లను. ఎర్రమంజిల్?లోని పాత ఆర్‌అండ్‌బీ ఆఫీసు బిల్డింగ్, మొజాంజాహి మార్కెట్‌లోని తుల్జా గూడా కాంప్లెక్స్‌లోకి మారుస్తున్నారు. వీటితో పాటు బర్కత్‌పురాలో ఉన్న తెలంగాణ ఎండోమెంట్స్ ట్రిబ్యునల్ ఆఫీసును కూడా. కూడా మొజాంజాహి మార్కెట్, హౌసింగ్ బోర్డు కాంప్లెక్స్‌లో కేటాయించిన భవనంలోకి మార్చనున్నారు. ప్రైవేటు భవనాల నుంచి ఖాళీ చేయిస్తున్న ప్రభుత్వ ఆఫీసుల్లో ఎక్కువ శాతం కార్యాలయాలను.. తెలంగాణ హౌసింగ బోర్డుకు చెందిన ఖాళీ భవనాల్లో సర్దుబాటు చేస్తున్నారు. వీటితో పాటు.. ఆర్థిక శాఖ పరిధిలోకి వచ్చే.. ఆర్థిక అసిస్టెంట్ పెన్షన్ పేమెంట్ ఆఫీసుల అడ్రెస్‌లు కూడా మారనున్నాయి. ప్రస్తుతం మోతీగల్లీ, నారాయణగూడ, తార్నాక, చాంద్రాయణగుట్ట వంటి వేర్వేరు ప్రాంతాల్లో అద్దె భవనాల్లో ఉన్న పెన్షన్ పేమెంట్ ఆఫీసులన్నింటినీ.. నాంపల్లి ప్రాంతానికి మార్చనున్నారు. ఈ ఏరియాలోని గాంధీ భవన్ పక్కన ఉన్న 'గృహకల్ప' కాంప్లెక్స్‌లోకి ఈ పెన్షన్ పేమెంట్ కార్యాలయాలను తరలించనున్నారు. వీటితో పాటు మైనారిటీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన నాంపల్లిలో ఉన్న కార్యాలయాన్ని బషీర్‌బాగ్, షక్కర్ భవన్ బిల్డింగ్‌లోకి మారుస్తున్నారు.

# బంగ్లాదేశ్ విషయంలో జైషా సంప్రదింపులు



2026 పురుషుల టీ20 ప్రపంచ కప్ కోసం బంగ్లాదేశ్ జట్టు భారత్‌లో పర్యటించకుంటే అంతర్జాతీయ క్రికెట్ మండలి చైర్మన్ జై షా కఠిన చర్యలు తీసుకునే ఆలోచనలో ఉన్నారని ఐసీసీ వర్గాలు తెలిపాయి. ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకునే విషయంపై ఐసీసీ చైర్మన్ దుబాయ్ వేదికగా సంప్రదింపులు జరుపుతున్నట్లు వివరించాయి. బంగ్లాలో హిందువులపై నేరాలు పెరిగిన వేళ బీసీసీఐ సూచనతో ఇటీవల బంగ్లా పేసర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను ఐపీఎల్ 2026 జట్టు నుంచి కేకేఆర్ తొలగించింది. అప్పటినుంచి భారత్‌పై బీసీబీ అక్కసు పెంచుకుంది. తమ ఆటగాళ్లకు భద్రతాపరమైన సమస్యలు ఉన్నాయనీ టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లను భారత్ వెలుపల శ్రీలంకలో నిర్వహించాలని కోరగా ఐసీసీ ఆ అభ్యర్థనను తిరస్కరించింది. భారత్‌లో బంగ్లా జట్టు, మ్యాచ్ వేదికలకు బీసీబీ చెప్పినట్లు ఎలాంటి ముప్పు గుర్తించలేదని ఐసీసీ పేర్కొంది. ఐసిసి విజ్ఞప్తిని తిరస్కరించిన తర్వాత స్పందించిన బీసిబీ చీఫ్ అమీనుల్ ఇస్లాం భారత్‌లో ఆడలేమని మరోసారి తేల్చిచెప్పారు. ఈ నేపథ్యంలో ఐసీసీ చీఫ్ జైషా నిర్ణయం ఏ నిర్ణయం తీసుకుంటారోన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది.

# రోహిత్ ఖాతాలో మరో అరుదైన ఘనత!

భారత క్రికెట్ దిగ్గజం, మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ కీర్తికిరీటంలో మరో అరుదైన మైలురాయి చేరింది. ముంబైలోని అజింక్య డీవై పాటిల్ యూనివర్సిటీ తమ 10 స్నాతకోత్సవ వేడుకల్లో భాగంగా రోహిత్ శర్మకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. క్రికెట్ రంగానికి ఆయన చేసిన అసమాన సేవలు, అద్భుతమైన నాయకత్వ పటిమను గుర్తిస్తూ విశ్వవిద్యాలయం ఈ గౌరవాన్ని అందించింది.యూనివర్సిటీ ప్రెసిడెంట్, ఛాన్సలర్ డాక్టర్ అజింక్య డీవై పాటిల్ సమక్షంలో ఈ వేడుక అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఒక ప్రకటన విడుదల చేస్తూ.. 'అభిమానులు ఆయనను క్రికెట్ 'హిట్‌మ్యాన్'గా పిలుచుకుంటారు, కానీ ఈ రోజు రోహిత్ శర్మ జీవితంలో ఒక భిన్నమైన మైలురాయి. పట్టుదల, వ్యూహరచన వంటి విలువలకు రోహిత్ నిదర్శనం. 2026 గ్రాడ్యుయేటింగ్ విద్యార్థులకు ఆయన ప్రయాణం ఒక గొప్ప స్ఫూర్తి' అని పేర్కొంది.38 ఏళ్ల రోహిత్ శర్మ ఇటీవలే టెస్టులు, టీ20 అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికినప్పటికీ.. వన్డే ఫార్మాట్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తూనే ఉన్నారు. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ జట్టుకు ఐదు ఐపీఎల్ టైటిళ్లను అందించి, లీగ్ చరిత్రలోనే అత్యంత విజయవంతమైన కెప్టెన్‌గా నిలిచారు.రోహిత్ నాయకత్వంలో టీమ్ ఇండియా 2024 టీ20 ప్రపంచ కప్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీలను కైవసం చేసుకుని ప్రపంచ క్రికెట్‌లో ఆధిపత్యాన్ని చాటింది. విరాట్ కోహ్లీ తర్వాత కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టిన రోహిత్.. భారత వైట్ బాల్ క్రికెట్ శైలిని పూర్తిగా మార్చేశారు. జట్టులో దూకుడును పెంచడంతో పాటు ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసాన్ని నింపడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. స్టేడియంలో ఎంతటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా ప్రశాంతంగా ఉంటూ నిర్ణయాలు తీసుకోవడం రోహిత్ శర్మ ప్రత్యేకత. రోహిత్ శర్మకు ఈ డాక్టరేట్ దక్కడం పట్ల ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# భారత్‌కు రాకపోతే బంగ్లాదేశ్‌కు రూ.240 కోట్ల నష్టం!

భారత్ వేదికగా జరిగే ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో పాల్గొనబోమని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు(బీసీబీ)స్పష్టం చేసింది. తమ మ్యాచ్‌లను శ్రీలంకకు తరలించాలని లేదంటే టోర్నీ నుంచి తప్పుకుంటామని తేల్చేసింది. భద్రత కారణాల దృష్ట్యా తమ జట్టును భారత్‌కు పంపే ప్రసక్తే లేదని బీసీబీ ప్రకటించింది. దాంతో బంగ్లాదేశ్ స్థానంలో స్కాట్లాండ్ బరిలోకి దిగేందుకు మార్గం సుగుమమైంది. త్వరలోనే ఈ వ్యవహారంపై ఐసీసీ అధికారిక ప్రకటన చేయనుంది. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు అనాలోచిత నిర్ణయంతో ఆ దేశ క్రికెట్ మనుగడనే ప్రశ్నార్థకంగా మారింది. బంగ్లాదేశ్ ప్రభుత్వ ఒత్తిడితో తీసుకున్న ఈ నిర్ణయంతో బీసీబీకి భారీ ఆర్థిక నష్టం వాటిల్లనుంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ నుంచి బంగ్లాదేశ్ తప్పుకుంటే ఆ దేశ బోర్డు రూ. 240 కోట్ల వరకు నష్టపోయే అవకాశం ఉంది. బంగ్లాదేశ్ కరెన్సీలో ఇది దాదాపు రూ.325 కోట్లతో సమానం. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఐసీసీ సభ్య దేశాలకు ఏటా ఇచ్చే ఆదాయ వాటాలో బంగ్లాదేశ్‌కు రావాల్సిన మొత్తాన్ని నిలిపేసే అవకాశాలు ఉన్నాయి. ఇది ఆదేశ క్రికెట్ బోర్డును స్తంభింపజేసే ప్రమాదం ఉంది.ఐసీసీ నుంచి రావాల్సిన బ్రాడ్ కాస్టింగ్ ఆదాయంలోని వాటాతో పాటు మొత్తం 60 శాతం ఆదాయాన్ని కోల్పోనుంది. ప్రపంచకప్ వంటి పెద్ద టోర్నీలను బహిష్కరిస్తే ఆ జట్టు స్పాన్సర్లు కూడా తప్పుకోనున్నారు. ఇది ఆ దేశ క్రికెట్ బోర్డు ఆర్థిక స్థితిని దెబ్బతీయనుంది.బంగ్లాదేశ్ తాజా నిర్ణయంతో ఆగస్ట్, సెప్టెంబర్‌లో భారత్‌తో జరగాల్సిన ద్వైపాక్షిక సిరీస్ కూడా రద్దు కానుంది. ఈ సిరీస్ ద్వారా బీసీబీకి బ్రాడ్ కాస్టింగ్ రైట్స్ ద్వారా భారీ ఆదాయం సమకూరే అవకాశం ఉండేది. ఇతర జట్లతో 10 మ్యాచ్‌లు ఆడటం ద్వారా వచ్చే ఆదాయం భారత్‌తో జరిగే ఒక సిరీస్‌లోనే లభిస్తుంది. ఇప్పుడు అది కూడా బంగ్లా క్రికెట్ బోర్డు కోల్పోనుంది. బంగ్లాదేశ్ ప్రభుత్వ క్రీడా సలహాదారుడు ఆసిఫ్ నస్రుల్ భారత్‌కు వెళ్లే ప్రసక్తే లేదని స్పష్టం చేశాడు. ఈ విషయమై మాజీ క్రికెటర్లు అతన్ని కలిసినా ప్రయోజనం లేకపోయింది. సీనియర్ ఆటగా÷-లళెవరూ ఈ వ్యవహారంపై మాట్లాడటం లేదు. ముఖ్యంగా తమీమ్ ఇక్బాల్ వంటి గొప్ప ఆటగాళ్లకే గౌరవం దక్కని పరిస్థితుల్లో ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా మాట్లాడటం సరికాదని వారు భావిస్తున్నారు. ప్రపంచకప్ ఆడకపోయినా.. ఆటగాళ్లక ు మ్యాచ్ ఫీజులు అందజేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. కానీ అంతర్జాతీయ స్థాయిలో ఆడే ఆటగాళ్లకు డబ్బు ఒక్కటే లక్ష్యం కాదు. ప్రపంచ వేదికపై తమ నైపుణ్యాలను నిరూపించుకోవడమే ముఖ్యం. ఈ క్రమంలోనే ప్రభుత్వ నిర్ణయంపై బంగ్లా ఆటగాళ్లు అసంతృప్తిగా ఉన్నారు. రాజకీయ కారణాలతో బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు తీసుకున్న నిర్ణయం .. ఆ దేశ క్రికెట్‌ను చాలా ఏళ్ల పాటు వెనక్కి నెట్టివేస్తుందని క్రికెట్ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.



# బుమ్రా, అక్షర్ పటేల్ ఆడటం లేదు

- టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్



ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న రెండో టీ20లో టీమిండియా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. డ్యూ ప్రభావం నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. ఈ మ్యాచ్ నుంచి బుమ్రాకు విశ్రాంతి కల్పించామని చెప్పిన సూర్య.. గాయంతో అక్షర్ పటేల్ దూరమయ్యాడని పేర్కొన్నాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. ఇక్కడ అప్పుడే మంచు కురుస్తోంది. మేం ఈ మధ్య కాలంలో లక్ష్యాన్ని ఛేజ్ చేయలేదు. అందుకే ఇప్పుడు ఛేజింగ్ చేయాలనుకుంటున్నాం. పిచ్ చూడటానికి బాగుంది. మేం ఆడే ప్రతీ మ్యాచ్‌లోనూ.. అన్ని విభాగాల్లో మెరుగవ్వడానికి ప్రయత్నిస్తున్నాం. ఈ మ్యాచ్‌లో కూడా అన్ని రంగాల్లో అలాగే రాణించడానికి ప్రయత్నిస్తాం. మా తుది జట్టులో రెండు మార్పులు జరిగాయి. అక్షర్ పటేల్‌కు గత మ్యాచ్‌లో గాయమైంది. బుమ్రాకు ఈ మ్యాచ్ నుంచి విశ్రాంతి కల్పిచాం.'అని సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. మరోవైపు టాస్ గెలిస్తే తాము కూడా బౌలింగ్ చేయాలనుకున్నామని న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ సాంట్నర్ అన్నాడు. 'మేం కూడా ముందుగా బౌలింగ్ చేయాలనుకున్నాం. మైదానంలో అప్పుడే మంచు కురుస్తుంది. పరిస్థితి మాకేమి అంత అనుకూలంగా మారుతుందని నేను అనుకోవడం లేదు. స్వదేశీ పరిస్థితుల్లో ఇలాంటి నాణ్యమైన జట్టుతో ఆడుతున్నప్పుడు, ప్రతీసారి ఎంతో కొంత నేర్చుకోవాల్సి ఉంటుంది. మేం కూడా నేర్చుకున్నాం. ముఖ్యంగా భారత బ్యాటర్లు ఇన్నింగ్స్ మొత్తం బ్యాటింగ్‌తో విరుచుకుపడ్డారు. బౌలింగ్‌లో మేం ఏం చేయాలో ఇప్పుడు మాకు అర్థమైంది. మా ప్రణాళికల విషయంలో మేం మరింత స్పష్టంగా ఉండి, వారిని కట్టడి చేయడానికి ప్రయత్నించాలి. మా జట్టులో మూడు మార్పులు జరిగాయి. రాబర్ట్సన్ స్థానంలో సీఫెర్ట్, క్రిస్టియన్ క్లార్క్ స్థానంలో జక్ ఫోల్క్స్, జేమీసన్ స్థానంలో మాట్ హెన్రీ జట్టులోకి వచ్చారు.'అని మిచెల్ సాంట్నర్ చెప్పుకొచ్చాడు.

# రంజీ ట్రోఫీలో సర్ఫరాజ్ ఖాన్ ఐదో డబుల్ సెంచరీ !



ముంబై స్టార్ బ్యాట్స్‌మన్ సర్ఫరాజ్ ఖాన్ మరోసారి భారత దేశీయ క్రికెట్‌లో అద్భుతమైన బ్యాటింగ్‌తో అదరగొట్టాడు. స్థిరమైన బ్యాటింగ్‌తో నమ్ముకున్న జట్టు విశ్వాసాన్ని నిలబెట్టాడు. 2025-26 రంజీ ట్రోఫీ ఆరో రౌండ్‌లో హైదరాబాద్‌పై జరిగిన మ్యాచ్‌లో డబుల్ సెంబచరీతో దుమ్మురేపాడు. తన ఆట తీరుతో ముంబైని పటిష్ట స్థితిలో ఉంచాడు. రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో ముంబై జట్టు పేలవమైన ఆరంభాన్ని పొందింది. జట్టు 82 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది, ఒత్తిడి స్పష్టంగా ఉంది. ఆ సమయంలో, సర్ఫరాజ్ ఖాన్ బ్యాటింగ్‌కు వచ్చాడు. అతను మొదట తనను తాను సంయమనంతో ఉంచుకున్నాడు, తరువాత తన సహజ దూకుడు ఆటతో పరుగులు సాధించడం ప్రారంభించాడు.మొదటి రోజు ఆట ముగిసే సమయానికి సర్ఫరాజ్ 142 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. రెండో రోజు కూడా అతని బ్యాటింగ్ అదే ఆత్మవిశ్వాసాన్ని ప్రదర్శించింది. అతను కేవలం 206 బంతుల్లోనే తన డబుల్ సెంచరీని చేరుకున్నాడు. చివరికి అవుట్ అయ్యే ముందు, సర్ఫరాజ్ 219 బంతుల్లో 19 ఫోర్లు, 9 సిక్సర్లతో సహా 227 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు.సర్ఫరాజ్ ఔటైన తర్వాతే హైదరాబాద్ బౌలర్లకు కొంత ఊరట లభించింది. ఈ ఇన్నింగ్స్‌తో ముంబై జట్టు 560 పరుగులు చేసింది. హైదరాబాద్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన భారత ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్‌కు ఈ మ్యాచ్ అంతగా మంచిది కాదు. ఈ మ్యాచ్‌లో అతను కేవలం ఒక వికెట్ మాత్రమే తీసుకున్నాడు.దీనితో, సర్ఫరాజ్ ఖాన్ ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో ఐదు డబుల్ సెంచరీలు సాధించాడు. ఈ గణాంకాలు దేశీయ క్రికెట్‌లో అతని స్టామినాను ప్రతిబింబిస్తాయి. ప్రస్తుత రంజీ సీజన్‌లో కూడా అతను అద్భుతంగా రాణించాడు.

# బుమ్రా గాయంపై ఊహాగానాలు!

భారత్, న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న టీ20 సిరీస్‌లోని రెండో మ్యాచ్ రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతోంది. ఈ మ్యాచ్ కోసం భారత ప్లేయింగ్ ఎలెవన్‌లో జస్ప్రీత్ బుమ్రాను తొలగించారు. అతని స్థానంలో హర్షిత్ రాణాకు అవకాశం ఇచ్చారు. బుమ్రాను తప్పించడంతో, 2026 టీ20 ప్రపంచ కప్‌కు ముందు భారత దిగ్గజ ఫాస్ట్ బౌలర్ గాయపడ్డాడా అని అభిమానులు ఆందోళన చెందుతున్నారు. గత బుధవారం నాగ్‌పూర్‌లో జరిగిన సిరీస్‌లోని మొదటి టీ20 లో బుమ్రా భారత ప్లేయింగ్ చీఎలో భాగమవడం గమనించదగ్గ విషయం. అయితే, ఆ మ్యాచ్‌లో అతనికి వికెట్ దక్కలేదు. అతను తన పూర్తి నాలుగు ఓవర్లు కూడా బౌలింగ్ చేయలేదు. అతను మూడు ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేశాడు, ఇది అతని గాయం గురించి ప్రశ్నలను లేవనెత్తింది. రాయ్‌పూర్‌లో టాస్ తర్వాత, భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బుమ్రాకు విశ్రాంతి ఇచ్చామని, ప్లేయింగ్ 11లో లేదని ప్రకటించాడు. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను పరిగణనలోకి తీసుకుంటే, బుమ్రాకు విశ్రాంతి ఇచ్చారు. అతను టీ20 ప్రపంచ కప్‌లో భారతదేశానికి కీలక ఆటగాడిగా ఉంటాడు. హర్షిత్ రాణాతోపాటు, స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ కూడా ప్లేయింగ్ ఎలెవన్ లోకి తిరిగి వచ్చాడు.

మొదటి టీ20లో గాయ పడి మైదానం నుంచి నిష్క్రమించిన అక్షర్ పటేల్ స్థానంలో కుల్దీప్ వచ్చాడు.

ఈ సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో టీం ఇండి యా 48 పరుగుల తేడాతో ఘన విజయం సాధించడం గమనిం చదగ్గ విషయం. మొదట బ్యాటింగ్ చేసిన టీం ఇండి యా 20 ఓవర్లలో 7 వికెట్లకు 238 పరుగులు చేసింది.

ఇది టీ20ల్లో న్యూజిలాండ్‌పై భారత్ సాధించిన అత్యధిక స్కోరు. దీనికి ప్రతిస్పందనగా, కివీస్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 190 పరుగులు మాత్రమే చేయగలిగింది.

తద్వారా, మెన్ ఇన్ బ్లూ జట్టు తొలి టీ20ని గెలుచుకుని సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచింది.

# ఏకంగా 9 గంటల పాటు డబ్బింగ్ చెప్పిన కీర్తి సురేశ్

జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ నటి కీర్తి సురేశ్ తన డెడికేషన్‌తో మరోసారి అభిమానులను ఆకట్టుకుంది. తాజాగా ఒక సినిమా కోసం ఏకంగా 9 గంటల పాటు డబ్బింగ్ చెప్పినట్లు సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. డబ్బింగ్ స్టూడియోలో కాస్త అలసిపోయినట్లుగా ఉన్న ఫొటోను తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పంచుకుంటూ.. "9 గంటల డబ్బింగ్ తర్వాత నా పరిస్థితి ఇది" అని పేర్కొంది. ఈ పోస్ట్ ఆమె పని పట్ల చూపే నిబద్ధతను తెలియజేస్తోంది.తన పాత్రలకు తానే సొంతంగా డబ్బింగ్ చెప్పుకోవడం కీర్తి సురేశ్ ప్రత్యేకత. 'మహానటి' చిత్రంలో సావిత్రి పాత్రకు తమిళం, తెలుగు భాషల్లో ఆమె చెప్పిన డబ్బింగ్ సినిమాకు ప్రాణం పోసి, జాతీయ అవార్డును సాధించిపెట్టింది. ఇటీవల వచ్చిన 'కల్కి 2898 ఏడీ'లో 'బుజ్జి' అనే ఏఐ క్యారెక్టర్‌కు ఏకంగా 5 భాషల్లో వాయిస్ అందించి తన విలక్షణతను చాటుకుంది. ఆమె వాయిస్ మాడ్యులేషన్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది.ప్రస్తుతం కీర్తి సురేశ్ చేతిలో పలు భాషల్లో భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. తెలుగులో విజయ్ దేవరకొండ సరసన 'రౌడీ జనార్ధన' చిత్రంలో నటిస్తోంది. తమిళంలో ఓ సినిమాలో లాయర్ పాత్ర పోషిస్తుండగా, హిందీలో 'అక్కా' అనే రివెంజ్ థ్రిల్లర్ సిరీస్‌లో కనిపించనుంది.ఇక మలయాళంలో నటిస్తున్న 'తొట్టం' సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇది యాక్షన్ అడ్వెంచర్‌గా తెరకెక్కుతుండగా, ఇందులో కీర్తి మునుపెన్నడూ చూడని యాక్షన్ అవతార్‌లో కనిపించనుందని సమాచారం. 'ది రైడ్' వంటి అంతర్జాతీయ యాక్షన్ చిత్రాలకు పనిచేసిన వీ యాక్షన్ డిజైన్ టీమ్ ఈ చిత్రానికి స్టంట్స్ అందిస్తుండటం విశేషం. 'యానిమల్' ఫేమ్ హర్షవర్ధన్ రామేశ్వర్ దీనికి సంగీతం సమకూరుస్తున్నారు.





# లోకేశ్ కు ఎన్టీఆర్ విషెస్

టీడీపీ జనరల్ సెక్రటరీ, మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా ఆయనకు సినీ, రాజకీయ ప్రముఖుల నుంచి పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. లోకేశ్ బావ, సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ కూడా బర్త్ డే విషెస్ తెలిపారు. ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. "పుట్టిన రోజు శుభాకాంక్షలు నారా లోకేశ్. ఈ ఏడాది మీకు మరో అద్భుతమైన సంవత్సరం కావాలని ఆకాంక్షిస్తున్నా" అని ట్వీట్ చేశారు.



# మెగా ఫ్యాన్స్‌కు ట్రీట్.. 'శశిరేఖ' వీడియో సాంగ్


మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా నటించిన బ్లాక్‌బస్టర్ చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు' నుంచి ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న 'శశిరేఖ' ఫుల్ వీడియో సాంగ్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. సంక్రాంతికి వచ్చి బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించిన ఈ సినిమా నుంచి విడుదలైన ఈ మెలోడీ సాంగ్ ప్రస్తుతం ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.ఈ పాటలో మెగాస్టార్ చిరంజీవి, లేడీ సూపర్ స్టార్ నయనతార మధ్య కెమిస్ట్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భీమ్స్ సిసిరోలియో అందించిన సంగీతం, అనంత శ్రీరామ్ రాసిన సాహిత్యం పాటకు ప్రాణం పోశాయి. భీమ్స్, మధుప్రియ ఆలపించిన ఈ గీతానికి భాను మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా ప్రదర్శితమవుతున్న నేపథ్యంలో ఈ ఫుల్ వీడియో సాంగ్ విడుదల మెగా అభిమానులకు మంచి ట్రీట్ అని చెప్పాలి.

# పెద్దిలో మృణాల్ స్పెషల్ సాంగ్

'సీతా రామం' సినిమాతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్న నటి మృణాల్ ఠాకూర్, ఇప్పుడు ఓ భారీ చిత్రంలో ప్రత్యేక గీతంలో అలరించనున్నారనే వార్తలు ఫిల్మ్‌నగర్‌లో చక్కర్లు కొడుతున్నాయి. మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'పెద్ది'లో ఆమె ఓ ఐటెం సాంగ్‌లో నటించనున్నట్లు తెలుస్తోంది.

ఈ పాట కోసం చిత్ర నిర్మాతలు ఇప్పటికే మృణాల్‌ను సంప్రదించారని, ఇది ప్రతిష్ఠాత్మక పాన్ ఇండియా ప్రాజెక్ట్ కావడంతో ఆమె వెంటనే అంగీకరించినట్లు సమాచారం. ఈ ప్రత్యేక గీతాన్ని భారీ హంగులతో, అద్భుతమైన సెట్‌లో చిత్రీకరించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ పాట కోసం సంగీత దర్శకుడు ఏ.ఆర్. రెహమాన్ ఇప్పటికే ఓ హుషారైన ట్యూన్‌ను సిద్ధం చేశారని ఇండస్ట్రీ వర్గాలు చెప్పుకుంటున్నాయి.ఇటీవలి కాలంలో అగ్ర కథానాయికలు ప్రత్యేక గీతాల్లో నటించడం ఒక ట్రెండ్‌గా మారింది. తక్కువ రోజుల కాల్షీట్లకు భారీ పారితోషికం లభించడంతో పాటు, యువతలో ఇలాంటి పాటలకు ఉన్న క్రేజ్ దృష్ట్యా స్టార్ హీరోయిన్లు ఐటెం సాంగ్స్‌కు ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుతం మృణాల్ హిందీ, తెలుగు భాషల్లో పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. అల్లు అర్జున్-అట్లీ కాంబినేషన్‌లో రానున్న పాన్ వరల్డ్ చిత్రంలో కూడా ఆమె ఓ కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే.



# ఎట్టకేలకు విడుదలవుతున్న అనుపమ పరమేశ్వరన్ 'లాక్ డౌన్'

యువ కథానాయిక అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో నటించిన ఎమోషనల్ డ్రామా 'లాక్‌డౌన్' విడుదలకు ఎట్టకేలకు మోక్షం లభించింది. ఏఆర్ జీవా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం జనవరి 30న థియేటర్లలో విడుదల కానుందని నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు "ప్రతి విరామానికి ఒక అర్థం ఉంటుంది.. జనవరి 30న లాక్‌డౌన్ చిత్రం థియేటర్లలోకి వస్తోంది" అంటూ చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది.వాస్తవానికి ఈ సినిమా గత ఏడాది డిసెంబర్ 5నే విడుదల కావాల్సి ఉండగా, చెన్నైతో పాటు తమిళనాడులోని పలు ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలు, 'దిత్వా' తుపాను ప్రభావం కారణంగా వాయిదా పడింది. ఆ తర్వాత డిసెంబర్ 12న విడుదల చేయాలని భావించినప్పటికీ, అనివార్య కారణాల వల్ల అది కూడా సాధ్యపడలేదు. ప్రేక్షకుల భద్రత తమకు ముఖ్యమని పేర్కొంటూ అప్పట్లో లైకా సంస్థ సినిమాను వాయిదా వేసింది. ప్రస్తుతం పరిస్థితులు అనుకూలించడంతో ఈ నెలాఖరున సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రంలో అనుపమ 'అనిత' అనే పాత్రలో కనిపిస్తుంది. కరోనా లాక్‌డౌన్ సమయంలో ఇంట్లో ఇబ్బందులు పడుతూ, బయట అప్పుల కోసం ప్రయత్నించే ఓ యువతి కథగా ట్రైలర్ ఆసక్తిని రేకెత్తిస్తోంది. చార్లీ, నిరోషా, లివింగ్‌స్టన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఎన్ఆర్ రఘునందన్, సిద్ధార్థ్ విపిన్ సంగీతం అందించగా, ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు ఇప్పటికే 'యూ/ఏ' సర్టిఫికెట్ జారీ చేసింది. లేడీ ఓరియెంటెడ్ కథాంశంతో వస్తున్న ఈ చిత్రంపై మంచి అంచనాలు నెలకొన్నాయి.

# మార్చి తొలి వారం నుంచి రెగ్యులర్ షూటింగ్ ?



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాష్ట్ర పాలనా వ్యవహారాల్లో బిజీగా ఉంటూనే... తన సినీ ప్రయాణాన్ని కూడా కొనసాగిస్తున్నారు. 'ఓజీ' సినిమాతో బ్లాక్‌బస్టర్ అందుకున్న పవర్ స్టార్ ప్రస్తుతం హరీశ్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంలో బిజీగా ఉన్నారు. ఈ సినిమాను సమ్మర్ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.ఈ సినిమా తర్వాత పవన్ కల్యాణ్ దర్శకుడు సురేందర్ రెడ్డి కాంబినేషన్‌లో మరో భారీ ప్రాజెక్ట్ లైనప్‌లో ఉంది. ఈ చిత్రాన్ని 'జైత్ర రామ మూవీస్' బ్యానర్‌పై రామ్ తాళ్లూరి నిర్మిస్తుండగా, వక్కంతం వంశీ కథను అందిస్తున్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌పై పవన్ ఫ్యాన్స్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఓ ఆసక్తికరమైన అప్డేట్ సినీ వర్గాల్లో జోరుగా ప్రచారం అవుతోంది. మార్చి తొలి వారం నుంచే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ను ప్రారంభించేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నారనే టాక్ వినిపిస్తోంది. అయితే, దీనిపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.